SRI KRISHNA LEELASUKA.

చింతామణి

గ్రంథకర్త

...రశాస్త్రి.

కె. యల్. యస్. సోమయాజులు

ప్రొప్రయిటరు, గోదావరీబుక్కుడిపో,

రాజమండ్రి.

1928.

వెల. 1—0—0.

జాతకమర్మబోధిని.

బ్రహ్మశ్రీ కాలనాథభట్ట వేంకటరమణశాస్త్రి పరిశోధితము, జ్యోతిషము నభ్యసింపగోరువారు నీగ్రంథమును పఠించిన జ్యోతిషశాస్త్ర విషయములు కరతలామలకముగా తేట తెల్లమగుననుటయందు సంశయము లేదు. అనేక గ్రంథములనుండి విషయాంశములు విపులముగా తేట తెల్లముగా సుదాహరణములతో వ్రాయబడినవి. ఇతర గ్రంథములు చదువనవసరము లేకుండునట్లుండును. వెల రూ. 1-4-0

అగ్గిరాముడు.

——:)o(:——

నా మ త్రి యం

జిల్లానంతయు గగ్గోలుపెట్టి దండనాధికారుల కెన్నో కష్టనష్టములు పరిత్యజించుచు మౌనవృత్తి నునర తెంపుభుజబలముచేత దొంగ రాముడు బతేరాయుడు అనువారలతో నీగబడి దొంగతనములొనర్చిన సాహసములు వర్ణింపనలవి కానివి. అగ్గిరాముని పేరువిననివారు నాతని సాహసకృత్యములును వినని వారుండరు. సుమారు కొన్ని సంవత్సరములకు పూర్వము జిల్లాలో అగ్గిరాముడు ఒనర్చిన చర్యల నాబాల గోపాలము నాటినుండి చెప్పుకొనెడి వారైనను కానియిత డెచ్చటనో నెవ్వరు ఎంతమాత్రము నెరిగించలేదు. ఆతని కృత్యములను సాహసమును అగ్గిరాముని మేధాశక్తి శరీరబలములను కన్నులకు కట్టినట్లు వ్రాసినాము. ఆంగ్లేయభాషలో వ్రాయబడిన పరిశోధక గాధల ననుసరించి వ్రాయబడినది.

వెల. రూ. 0-10-0

ప్రొప్రయిటరు, గోదావరీ బుక్కుడిపో, రాజమండ్రి.

శ్రీరామ

శ్రీకృష్ణలీలాశతకము,

చింతామణి

గ్రంథకర్త

పొంతి గంగాధర సోమశాస్త్రి

ప్రకాశకులు

కె. యల్. యస్. సోమయాజులు

(ప్రొప్రయిటరు, సోనాసాబుక్కుడిపో.

మొదటి కూర్పు 1000 ప్రతులు.

రాజమండ్రి.

యస్. గున్నేశ్వరరావు బ్రదర్సువారి

శ్రీ చింతామణి ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడినది.

1923.

వెల 1—0—0.

ఈనాటకమునవచ్చు పాత్రములు.

———— :O: ————

పురుషులు.

సుందరుడు—బిల్వమంగళుని మొదటి పేరు.

బిల్వమంగళుడు—కథానాయకుడు.

దామోదరపండితుడు—బిల్వమంగళునికుపుత్ర.

గోపాలశర్మ
సుబ్బిశెట్టి
వామనమూర్తి. } మిత్రులు.

సోమగిరియోగి—సన్యాసి.

రామకృష్ణుడు—గోపాలశర్మకొడుకు.

శాంతిపతి.

హరిమూర్తి.

సుబ్బిగాడు,
వెంకడు,
మాధవుడు. } నౌకరులు.

కేశవుడు, నారాయణశర్మ—బిల్వమంగళునిశిష్యులు.

స్త్రీలు.

చింతామణి—కథానాయిక వెంపుడు.

ఘనరాజు—చింతామణి పెంపుడుతల్లి.

సర్వమంగళ—బిల్వమంగళునిభార్య.

కమల—చింతామణికన్నతల్లి.

శాంతి—వెంకనిభార్య.

అప్సరస్సు.

శ్రీరామచంద్ర!

శ్రీకృష్ణలీలాశుకము

ప్రథమాంకము.

రంగము—ప్రూఁదోఁట.

(ఇరువురు పురుషు లొక పెట్టెతోఁ బ్రవేశింతురు)

మొద—అబ్బా! ఇంక నెంతదూర మున్నది?

రెండ—బాగుగ నున్నది. పొలిమేర నైన దాఁటకుండఁగనే దూరప్రమాణమును లెక్కించుచుంటివేమి? మన మిప్పుడే వామన మూర్తిగారి యారామవాటికం బ్రవేశించితిమి. ఇక్కడకు సరిగ మూఁడుక్రోశము లుండును.

మొద—అయ్యో! నే నంత దవ్వు నడువఁగల్గుదునా? ఇంచు కసే పెందైన గూరుచుండి తరువాత బోవుదము.

రెండ—ఇందుకొఱకే నిన్ను రావలదని చెప్పితిని. నా మాట విన వైతివిక దా!

మొద—నీవు శ్రమ మొందుచుండ నే నింట సుఖింపఁగల్గు దునా? నాకు మాత్ర మేమి తోఁచును? కష్టసుఖము లిరువురమును సమానముగ ననుభవింపవలసినదే.

రెండ—కానిమ్ము! జరగినదాని కాలోచింప నేమిలాభము? యశమో, మృత్యువో సంభవింపక తప్పదు. ఈ సమీపమున నొక విహారవేదిక యున్నది. దానిపై నించుక విశ్రాంతిఁ దీర్చికొని పోవు దము నడువుము. (అరుఁగును సమీపింతురు.)

రెండ——(పెట్టె యరఁగునఁ బెట్టును.)

మొద——(అరఁగునఁ గూరుచుండి) అబ్బా! ఈస్వల్పదూరము నడచుటకే యింత కష్టముగ నున్నదికదా, మూఁడుక్రోశముల నున్న నాగావళి నెట్లు చేరఁగల్గుదును?

రెండ——(నవ్వుచు)

సీ. సిగపూలు తొలఁగించి వగ పాగ ధరియించి
కోరమీసము దీర్చి కులుకఁగలవె?
మొలనూలు సడలించి మొలధట్టి బిగియించి
తరవారి చేఁ దాల్చి మురియఁగలవె?
కంఠహారము ద్రోసి కాలసూచిని వైచి
నిల్వునామము దిద్దనేర్వఁగలవె?
పాదభూషల నుల్చి పాపోసులం దాల్చి
కన్నద్దములఁ బెట్టి క్రాలఁగలవె?
పురుషునింబోలి వేషంబుఁ బూనవచ్చు
చెలఁగి యుద్యోగ మేదైనఁ జేయవచ్చు
నలుగులం దాల్చి శత్రుల నదమవచ్చుఁ
గాని, పౌరుష మెట్టులఁ గాంతు వతివ!

మొద——చాలు! నీ యెకసక్కెముల కేమిలే! రాత్రినుండియు నన్నుఁ జూచినపుడెల్ల నీకు పరిహాసించుటయే పనియైయున్నది. దైవవశంబున నెవ్వరెవ్వరైన మనజాడ గుర్తింతురేమో యనుసంశయమున నీవే నన్నీ వేషమునఁ దాల్పఁజేసి తుదకిట్లుపహసింతువా? ఇంతకును నా కర్మ మటు లుండ నిన్ననవలసిన దేమున్నది?

(మొగము ముడుచును.)

రెండ—ప్రియసఖీ! ఎంతలో నవ్వులు పువ్వులను జేసితివి? పరిహాసవాక్యముల కిట్లు కోపింపఁ దగునా?

శా. నీ సింగారము, నీ యొయారము, వగల్, నీయోరచూపుల్, నన్నుం
గాసింబెట్టి సుమాయుధాగ్నిశిఖలం గన్నారఁగాఁ ద్రోసెడున్
దోసంబెంచ కనుగ్రహించి సతి! నాతో నుల్లసం బాడుమా!
దాసుం డెట్టి మహాపరాధుఁ డయినన్ దండింపఁడే ఱేఁ డిలన్.

అట్లే నీవును నా యపరాధమున కై శిక్షింపవలసినదే. నీహస్త పల్లవములు కనలిపోకుండ నా చెంపపైఁ గొట్టుము. నీ పదకంజము వాడకుండ నా శిరమున దన్నుము. సంశయింపకుము. నీ వధికారిణివి; నేను సేవకుఁడను. లేక, నన్ను గరుణింపఁదలఁతువేని, నీ స్మేరానన రాకాసుధాకరబింబమును సాక్షాత్కరింపఁజేసి నా నేత్రచకోరముల కమృతదానం బిచ్చి రక్షింపుము.

మొద—అబ్బా! మిత్రమా! వలదన్న కొలఁదియును బరిహాసింతువు గదా! ఇ వేటిమాటలు! నే నధికారిణిని, నీవు సేవకుఁడవునా? పరిహాసమునకు సమయాసమయము లాలోచింపవుగదా! అకటా! నా హృదయ మాందోళనము జెందుచున్న దేమి చేయుదును?

రెండ—కావుననే, యిట్లు పరిహాసభాషణముల మఱపించుచుంటిని.

మొద—అన్నియు నసత్యములే. నా మనోవైకల్యము నీ వెట్లు గ్రహింపఁగల్గితివి చెప్పుము?

రెండ—ఓసి వెఱ్ఱిదానా! ఎట్టి నిరర్థకప్రశ్నమును వైచితివి? నా హృదయేశ్వరి మనోవిచారము నాక కాక యన్యులకెట్లు బోధపడుఁగును?

మొద—(ముందు జూచి) అయ్యయ్యో! దూరమున నెవ్వరో యిటు వచ్చుచున్నటులఁ గానఁబడుచున్నది. మన కిప్పు డేమిగతి! అదిగో! సమీపించుచున్నారు; పోవుదము రమ్ము. (అరఁగు దిగును.)

రెండ—(నవ్వి) ఓవిభీతహరిణేక్షణా! నీ దృష్టిభ్రమణమే గాని, యిం దీ ప్రభాతముననే వచ్చువా రెవ్వ రుండురు? అయిన న దేమం దువేని,

ఉ. మాసినచేలము ల్విడచి మల్లెలఁబోలు మడుంగుదోవతుల్
వాసి ధరించి తుల్కుచు దువారమునం దమ కోడకానికై
గాసెడు పొత్తుటాంబ్రడవలె గంపెడుపూవులు మేనదాల్చి యా
భానురమూర్తికై యెదిరి భాసిలు సుందరవల్లికాతతుల్.

మొద — (నవ్వుచు) వగకాఁడా! నీవు వచించిన యుపమాన మనుపమానముగ నున్నది. దీనివలన నీకు వెలయాండ్ర యనుభవముం గూడ నున్నటుల స్పష్ట మగుచున్నదే! అటులనా? ఇంతకాలమునుం డియు నేల చెప్పవైతివి? సరియే! నిన్ను నమ్మినందుకుఁ దగినప్రాయశ్చిత్తము జేసితివి? చాలుఁజాలు నిఁక నన్నంటక దూరముగఁ బొమ్ము!

(దూరమున నిలుచును.)

రెండ—(సమీపించి గడ్డము బట్టి) మాటిమాటికి నిట్లు కోపించిన నాకు బ్రదుకు తెరు వెయ్యది?

సీ. నీ మూలమున గదా నిఖిలసుక్షేత్రముల్
తృణసమమ్ముగ నెంచి త్రెంచినాఁడ
నీ మోహమున గదా నీతిగాదని పిన్న
నాఁటియొట్టును నిల్పి నడచినాఁడ
నీ ప్రేమమునగదా నెయ్యుల నెడఁబాసి
వనభూమి నీ వెంట వచ్చినాఁడ

నీ ప్రాపుననుగదా నెలంత నోల్లక రోసి
నీ యిష్ట సఖుడనై నిలిచినాడ
భుక్తి ముక్తియు, భోగానురక్తి నీవె
కష్టసుఖముల భాగ్యభోగ్యంబు లీవె
యిహపరంబుల కర్మంబు లెంచ నీవె
యింతలేటికి? నీవె నే నేనె నీవు.

మొద — మిత్రమా! నీకు నా యెడ నెట్టియనురాగమున్న దియో తెలిసికొనలేకపోయితిననియా, యింతగ నొక్కి వక్కాణించితివి! సరియే! నాకు నీ యెడ నెట్టి భక్తివిశ్వాసము లున్నవో, ఎట్టి మమకార మున్నదో నీవు మాత్రము గ్రహింపఁగల్గితివా? కాని, నీ వలె వర్ణించుటకు నేను గవితాసామర్థ్య మున్నదానఁ గాను.

రెండ — నీవు వేఱుగ వర్ణింపనక్కఱలేదు. నా మనస్సాక్షియే నాకుఁ బ్రమాణము.

గీ. మొలకనవ్వులు నీమోము దళుకులీనఁ
బ్రేమడోలిక నూగాడు నా మనంబు
అట్లె గ్రక్కునఁ బెడమోము బెట్టితేని
నాడు లన్నియు నవశమై బ్రమోదు నగుదు.

మొద — ఔరా! వేశ్యానుభవ మున్నదనినందుల కెంత యుపన్యాస మిచ్చితివి? కాని, మిత్రుఁడా! బాలకాండ మరణ్యకాండములోనికి మరలించి తుదకు సుందరకాండముగ మార్చితివే!

రెండ — ఇది లోకాభిరామాయణము గాని, వాల్మీకిరామాయణము గాదు. దీనికి నిర్యాణకాండముతోఁ గథాసమాప్తికిఁ బర మావధి యైయున్నది.

మొద—(గద్గదస్వరమున) హా! నీ కడసారిమాట విన్నతోడనే నా హృదయమున బిడుగువడిన ట్లయినది. కనులు చీఁకటులు గ్రమ్ముచున్నవి. కాలసర్ప మానఖశిఖపర్యంతము గఱచివైచుచున్నది. స్మృతి తప్పిపోవుచున్నది. అకటా! నేఁటితో మూఁడేండ్లును బెంచిన ప్రేమ ముక్కలైపోవుచున్నదికదా! కడుపుశోకమునకుఁ గాలప్రమాణము లేదు. అనుభవింపక తప్పదు. ఇదియంతయు నీయందలిమోహము-నా ప్రారబ్ధము—అయ్యో! ఇంకేమిగతి! నీ వెంత మఱపించి నను మనసు స్వస్థతఁ జెందకున్నది. హా! దైవమా! నాబ్రతుకు కరయోన్మయమైపోయినది.

[తెరలో]

ఉ. ఎవ్వఁడ వోరి నీవు మది నింతయు భీతి జనింపకుండ యీ
పువ్వులతోఁట సొచ్చి తెటు పోయెదు ప్రాణము జిక్కఁబట్టి నా
చివ్వ చవిం గనుంగొనఁగఁ జిత్తముపుట్టెనె! కాచికొమ్ము నీ
క్రొవ్వడఁగింతు నీక్షణమ గొల్లున నీ తలిదండ్రు లేడ్వఁగన్.

మొద—(భయము నటించి) అయ్యో! ఎవ్వరో యిటే వచ్చుచున్నా రింకేమిదారి! నే నెంత చెప్పినను నామాట యరణ్యరోదనమైపోయినదిగాని, వినవైతివిగదా!

రెండ—మన కిప్పుడు పేటికతోఁ బరుగిడ సాధ్యము గాదు. కర్మతంత్ర మెట్లున్న నట్లగును. సర్వమునకు దైవమే కలఁడు. రమ్ము పోవుదము. (నిష్క్రమింపుచున్నారు)

మొద—అయ్యో! నన్ను విడచి పోవుచున్నాఁ డేమిచేయుదును! ఎందు బోవుదును!

(పరుగిడఁబోయి క్రిందఁబడి మరల లేచి నిష్క్రమించును.)

[వామనమూర్తి ప్రవేశించును.]

వామ—(కోపమున) ఓరోరి పారుఁబోతా! ఎందుఁ బోయెదవురా ? ఓరీ ! మాధవా ! వేగముగ రమ్ము; దొంగలు పాఱిపోవుచున్నారు.

మాధ—(కన్నులు నులిమికొనుచుఁ బ్రవేశించి) ఏటి బాబూ! సుక్కొడిసినా కిప్పుడు దొంగలేటిబాబూ! నాను తెలిగేసే తొంగుడున్నాను. కత్తిగిత్త, యెల్లపెయ్య, కమ్ములాడుతుండాయేమో!

వామ—ఛీ! యభాగ్యుఁడా ! పోయిచూడక యిక్కడనే యాకాశపంచాంగము జెప్పెదవేమిరా?

మాధ—సిత్తంబాబయ్యా! సూసొత్తానుండి. (నలువైపులఁ బరికించి) అయ్యగోరండీ! దొంగోళ్లే! దొంగోళ్లే! ఎక్కడో పెట్టెత్తుగొచ్చి మీరు గూకుడుండే యరఁగుమీఁదెట్టినారు; బేగిరండి.

వామ—(ఆత్రముతో) ఆఁ! ఎక్కడెక్కడ ? నడువుము చూతము. [ఇరువురు నరఁగును సమీపింతురు.]

వామ—(తనలో) ఆహా! ఏమియీవింత! నిజముగ నిక్షేపమే-నాపాలిటికామ్యార్థములిచ్చు చింతామణియే-చోరులు దీనిం బ్రద్దలుకొట్టుట కనువగుప్రదేశ మొందును గానక యిటకుఁ దెచ్చియుందురు. పాప మీ ధనముం గోల్పోయిన మందభాగ్యుఁడెవ్వఁడో కదా!

చ. సిరియొకయంటఁ గాఁపురముసేయఁగనొల్లదు; పెక్కుకాలముం
దిరుగుచుఁ గొంపకొంపకును దివ్యుల పేదలఁ జేయుఁ బేదలన్
సిరిగలవారిఁ జేయు నతిచిత్రమి దేటి ముదంబొ యీ మెఱుఁగ్
సరియగుఁగాదె పూర్వభవసంచిత మెవ్వఁడుఁ ద్రోసిపుచ్చెడున్.

ఆహా! ఈధన మెంతకాలమునుండి కూడఁబెట్టుచువచ్చెనోగాని, నేఁటికి ఱెక్కలువచ్చి యెగిరిపోవుచున్నది. ఇంతకును, సదృష్టవంతుని

జెఱచువాఁడును, దురదృష్టవంతుని బాగుచేయువాఁడును గలఁడా? నేఁటికి నాయదృష్టవశమున నీభాగ్యదేవత నన్నుద్ధరింపవచ్చియుండె నేమో ?

మాధ — బాబూ! ఆలోసిత్తారేంటి. ఇంటి కొట్టుకొని పోదారి లెగుండి.

వామ—(ఆలోచననటించి, తనలో)

చ. ఎటుఁగొనిపోదు దీని, నిపు డేమికతంబున భాగ్యమబ్బె, నీ
భటునితలంపు వక్రిమయి పాల్గొనఁజూచిన నేమిసేతు, వా
కిటనుమెలంగు తల్లి నెటు కేలను దోఁయు దభాగ్యశాలినై
కటకట! వచ్చునుం బెరుఁగు కల్పినయట్టులనుండె నెమ్మదిన్.

(తల పంకించి) బాగు! ఇదే యుపాయము. (ప్రకాశముగ) మాధవా! ఇందు సొమ్మే యున్నదో, దుమ్మే యున్నదో! బట్టలే యున్నవో, పాతలే యున్నవో! మనకేమియును దెలియదు. ఒకవేళ, నిజముగ ధనమే యున్నచో నీకుఁ దగినబహుమానమొసంగెద నీరహస్య మెవ్వరికిని దెలియనీయక మెల్లగ నీ పెట్టె నింటికిఁ దీసికొని పొమ్ము.

మాధ—సిత్తంబాబూ! సిన్నప్పటికాడనుండి, మీకూడుదిని, మీ బట్ట కట్టినాను. కొట్టినా మీరే-పెట్టినామీరే. (ముందుజూచి) అయ్యాగోరండీ! సానెమ్మ నెగిసొత్తున్నాది.

వామ—(తనలో)అయ్యో!కొంపమునిఁగినదిగదా! ఎన్నికష్టములైనను దాఁటవచ్చుఁగాని, యీ మృత్యుదేవత బారినుండి తప్పించుకొనుట దుస్సాధ్యము. ఇప్పుడేమిచేయుదును! కానిమ్ము; ఏదేనొక మాయోపాయమున వెనుకకు మరలించుకొని పోవలయును. లేకున్న, నాయాలోచనమంతయు బూడిదలోఁబోసిన పన్నీరువలె నిరర్థకమగును.

[ధనరాజు ప్రవేశించును.]

వామ—(ఎదురేగి) ప్రియురాలా! అట నుండక యింతలో నీ వెందులకు వచ్చితివి?

ధన—చాలు మీ సహవాసము! నన్నొక్కతెను విడిచి వచ్చెదరా? నాగుండె లెట్లు కొట్టుకొనుచున్నవో చూడుఁడు. దీనికిఁ దోడు, మీరు మాధవునితో చోరుల సమాచారము గూడ ప్రశంసించినట్లు వినవచ్చిన దేమది?

వామ—(తనలో) ఇప్పుడు నేను నిజముగ మాటలలో దొంగనే కావలసివచ్చినది. లేకున్న గత్యంతరము లేదు. (ప్రకా) ఇంతమాత్రమున భీతిల్లవలయునా? అయినను, తెల్లవారు సమయమున దొంగ లెందుండి వత్తురని యైన నాలోచింపవలదా?

ధన—అబ్బా! ఇంత భయమైనచో నా ముప్పేటల గడనును చెపుమా!

వామ—ఎంత బేలవే! నే నున్నంతవఱకెట్టిభయమైన నీకుఁ గలుగనిత్తునా? నీప్రాణమునకు నా ప్రాణ మడ్డువెట్టుదు ననుకొనుము.

ధన—ఆ! ఇప్పటి మాటలే. మగవారికి నేఁటి వలపులు రేపుండునా? వేయిగుళ్ల పూజరులు. పైకిఁ జెప్పున దొకటియును, మనసులోని తలంపు వేఱొకటియును. నే నెఱుఁగని సింగారములు గావు.

వామ—(తనలో) అరెరే! దీని వాక్యలయం దర్థాంతరము ధ్వనించుచున్నదే! కాదుకాదు. నా యనుమానమే నన్ను బాధించుచున్నది. (ప్ర) మనోహారిణీ! మాటలో, మూటలో నిడిషిపై నీకే తెలియఁగలదు. ఇఁక గృహమున కేగుదము నడువుము.

ధన—ఇంటి కేగుట కంత తొందరేల? మరల జాము రాత్రికిఁ గాని మీ ముఖదర్శనమే లభింపదు కదా! చక్రవాక మిథునమువలె నెంతకాల మిట్లు గడపవలయునో తెలియకున్నది.

వామ — చెలీ! కట్టిమాత్రమే యందుండునుగాని, సర్వదా నా నయనభృంగములు నీ వదనపంకజము నాశ్రయించియే యుండును సుమా!

ధన — క్రియాశూన్యమైన యీ శుష్కప్రియము లేమి యుపయోగము! ఇంతకును, మన కా దైవ మీ యపూర్వసంఘటనము మేలునకే చేసెనో, కీడునకే చేసెనో! కానున్నది కాకమానదు. ఒక్కింతసేపు వసంతవిలాసవేదికపై విశ్రమించి యీ ప్రభాతశీతవాతముల ననుభవింతము రండు.

వామ — (తనలో) అయ్యో! ఎంత రహస్యగోపనము జేసి మరలించుకొని పోవుదమన్నను వ్రేలితోఁ జూపిన ట్లక్కడకే పోవ సంకల్పించినదికదా!

ధన — యోజించుచుంటి వేమి? ఇంటికేగుట కాలస్యమగుచున్నదనియా?

వామ — (తనలో) ఎట్లయినను వెల్లడి గాక మానదు. చేసిన తప్పును దిద్దికొనుటయే మంచిది. (ప్ర) వగలాఁడీ!

ఉ. మాటలలో, మూటలలో యవిక్రమంబున నీవెగ్రహింతువన్న నా
మాటలఁ బూటకంబులుగ మార్చి తలంచితివే మి; నీకె యీ
మూటనొసంగి నీ ప్రణయముగ్ధుఁడనై సుఖియింపనుండ నో
బోఁటిరో! నీవె గెల్చుకొనిపోతివి మాటయు, మానికంబునున్.

ధన — నాకు మీయర్థము బోధపడుటలేదు.

వామ — ఇప్పుడే తెలియఁగలదు నడువుము.

[అరఁగును సమీపింతురు.]

మాధ — (తనలో) అయ్యగోరు సానెమ్మబుట్టలో పడిపోనారు. దీనియదుట్టం బాగుండాది. దైభం నన్ను సానెమ్మనై నా సేసినాఁడు కాఁడు.

ధన—(పెట్టెచూచియాశ్చర్యమున) ప్రియా! ఇదేమి? ఈ పేటిక యిందుల కెట్లు వచ్చినది?

వామ—(నవ్వి) మాటయు, మాణిక్యముంగూడ నీవేదక్కించు కొంటివనిన దిందుకొఱకే. దీనిని నిజముగ దొంగ లెత్తికొనివచ్చిరి.

ధన—ఆఁ! ఎంతవింతగనున్నది!

వామ—వింత కేమున్నది? ఎవనికొంపదోచిరో! దీనిం బద్దలు కొట్టుట కిమ్మగు ప్రదేశ మెందును గానక యిందులకుఁ దెచ్చియుండ వచ్చును.

ధన—(తనలో) ఓహో! ఈతఁడు నక్కకు జిత్తు లుపదేశించు చుండెనే! అబ్బా! నన్నెట్లో మభ్యపఱచి దీనిం దక్కించుకొనిపోవలెనని యిన్నిపెడదారులు ద్రొక్కినాఁడు. కానీ! ముందింకను నేమిచెప్పునో వినియెదఁగాక! (ప్రకా) ఇంటికిఁ గొనిపోకుండ నెందు కీ యాలస్యము! ఉదయమైనచోఁ బ్రమాదము సంభవించునేమో!

వామ—నీవు చూచునిమిత్తమే యింతవఱ కాపియుంటిని. (మాధవునితో) మాధవా! ఇంక జాగ్రత్తగఁ దీసికొనిపొమ్ము.

మాధ—సిత్తం బాబూ! (పెట్టెతో నిష్క్రమించును.)

ధన—ఎక్కడకుఁ గొంపోవును?

వామ—మఱెక్కడకు—నీ గృహమునకే.

ధన—(తనలో) ఈమాట సత్యమై యుండునా? కాదుకాదు. నమ్మవీలులేదు. కుక్కకాటునకుఁ జెప్పుదెబ్బయే మందు. కావున, కార్యము చెడిపోకుండ ముందుగ మాధవుని గలసికొని నావెంటఁదీసి కొనిపోవలయును. (ప్రకా) మనోహరా! సూర్యోదయము కావచ్చు చున్నది. కొంతదూరము కలసియే పోవచ్చును. రండు.

(ఇరువురు నిష్క్రమింతురు.)

రెండవరంగము.

[సుందరుఁడు, గోపాలశర్మ ప్రవేశింతురు.]

సుంద—మిత్రమా! గోపాలశర్మా! నాల్గువత్సరము లైనను గాళిదాసత్రయమే ముగియలేదు కదా, యింకేనాఁడు నాతోఁ గలసి యలంకారగ్రంథములు చదువుదువోయి? దారపుత్రాదులను విడిచి యిల్లెంతకాల ముండఁగలవు?

గోపా—(తనలో) నీ విద్యాబుద్ధులు బ్రతికి బట్టగట్టినప్పుడు గదా మెప్పువడయుట! (ప్రకా) నేనును నీతోఁగూడ సిద్ధాంతకౌముది ప్రారంభించినచో మనమిరువురమును గలసి చదువుకొనవచ్చును.

సుంద—తక్కిన రెండు కావ్యములును బూర్తి కాకుండఁగనే ప్రారంభింతువా?

గోపా—అయిన నేమి?

సుంద—సాహిత్యబల ముండిన నేగాని, శాస్త్రము బోధపడదు. కావున, నీవు సత్వరముగ భారవియును, మాఘమును బూర్తిచేసినచో నే నింతలోఁ గొన్ని యలంకారగ్రంథములు పఠించెదను. అటుపై వ్యాకరణశాస్త్రమున నిరువురమును సహాధ్యాయులము గావచ్చును.

గోపా—ఉపాధ్యాయునితో నీవట్లు చెప్పవలయును.

సుంద—అటుల నేకాని, మిత్రమా! మన గురుపాదులు సకలైశ్వర్యసంపన్నులైనను, ననపత్యకారణమున మిగుల విచారగ్రస్తులై యుండిరి సుమా!

గోపా—ఓయి వెఱ్ఱివాఁడా! ఎంత దురభిప్రాయపడితివి? ఆయన కట్టి విచారమే యున్నయెడల భార్య మరణింపఁగనే పునర్వివాహమే చేసికొనియుందురు. ఆర్జించువాఁ డెన్నఁడు ననుభవింపఁబోఁడు. అందుల కెవ్వఁ డధికారి యై పుట్టియుండెనో!

సుంద—ఇదియా నీ తలంపు? ఇది కేవలము పొరబాటభిప్రాయము. ఏమన, మున్నొకనాఁ డొకమహనీయునితో దామోదర పండితులు పునర్వివాహప్రత్యవాయముం గూర్చి యిట్లు చెప్పియున్నారు వినుము.

"చ. సతి మరణింపఁ బూరుషులు సంసృతిఁ బొంది, కృపావిహీనులై
బ్రతుకరె హైన్య, మందుపయి భార్య మఱొక్కతెఁ జేసికొన్న దు
ర్గతి యిఁకఁ జెప్పఁగాఁ దరమె? గంతలుగట్టినగాన్గు టెద్దులై
మతి చెడి యన్యముం గనక మగ్గుననుగాని సుఖింపనేర్తురే?"

(తెరలో) సుందిగా!

సుంద—మామ్మగారు వచ్చుచున్నారు. మన మిఁక పాఠశాలకుఁ బోవుదము.

[కామాక్షి చీపురుతో ప్రవేశించును.]

కామా—(గొంతెత్తి) దిక్కుమాలినచచ్చినాఁడా! ఎదిరి ఒమ్ముమీఁదికుంపటివలె నీ వెందుకు నాకు దాఁపురించితివిరా? కంచములోఁ బిండాకుడు వెట్టికొని కూరుచుండే యింకా లొట్టభట్టీయము వేద్చుచున్నావా, నీ బ్రతుకు మండ. [సుందరుని కొట్టును.]

సుం—(కనుల నీరు గ్రుక్కుకొని తనలో) హా! హా! విధీ! అమ్మా యని నోరార నేడ్చుటకైనను బెట్టిపుట్టనైతిఁగదా! గొంతెత్తియేడ్చిన మఱింత కొట్టి బాధించును. ఏ ఘట మెంత చేసికొనియెనో, యంతయు ననుభవింపక తప్పదు. (ప్రకా) మామ్మా! నే నేమి యపరాధము జేసితిని?

కా—ఇంకను నపరాధ మేమని యడుగుచుంటివా? చలిది యన్నము దిని పొలమునకుఁ బొమ్మంటి నట్లు చేసితివా?

సుం—నేఁ డుదయముననే మా గురువులు వ్యాకరణముం బ్రారంభింప సుముహూర్త మేర్పఱచి యున్నారు. అందుచే—

కా—(కొట్టి) ఆ మాటయే యనవద్దు. నేఁ జెప్పినపనియే నాకుఁ గావలయుఁ గాని, నీవు చదిన నాకేమి, చచ్చిన నాకేమి?

సుం—(దోసి లొగ్గి) మామ్మా! నమస్కరించెద నీకుఁ గొట్టక నా మనవి వినుఁడు. పూజ్యులు తమ వత్సుల పురోభివృద్ధిని గోరి విద్యాబుద్ధులఁ గఱపింపఁ జూతురు గాని, యీగమ్మగాకివలెఁ బొలములవెంటఁ ద్రిప్పి పాడుచేసికొందురా? సకలముం దెలిసిన మీకు నేఁ జెప్పునంతటివాఁడనా?

కామా—అబ్బో! ఎంతవాఁడ వైతివి? నా కెదురు సెప్పుటయే గాక, శ్రీరంగనీతులఁ గూడ దిద్దుచుంటివిగా? అది నీతప్పుకాదు. ముందువచ్చు మొసళ్లపండుగెఱుఁగక, యీదిక్కుమాలినచచ్చినది నిన్ను నెత్తినెక్కించుకొనుచున్నది. నాకేమి? దానికర్మ మదేయనుభవించును.

[భవాని ప్రవేశించును.]

భవా—అమ్మా! అదేమే! నీ కేమి పోఁగాలము వచ్చినదే యీలాగున గొట్టితివి? రా! నా తండ్రీ! (సుందరుని దగ్గర దీసి) నే నెంత ప్రాకులాడిన నేమి? యెంత ప్రేమ జూపిన నేమి? పిల్లవాని బాగుఁ గోరి యెన్నఁడైన నేదే నొక మాట గట్టిగ ననునప్పటి కిరుగు పొరు గమ్మలక్కలు మూతులు త్రిప్పికొని, ముక్కులు విఱిచికొని "సవతితల్లి పిల్లవానిని నానాబాధలఁ బెట్టుచున్న" దని యువ్వెత్తుగఁ జెప్పికొందురు. కాని, నిజము గ్రహింపరు గదా! పైని గంపంత కన్ను వెట్టికొని పరమాత్ముఁడు చూచుచునే యున్నాఁడు. లోకు లేమను కొన్న నేమి? ఇంతకును, నెవరి కర్మమున కెవరు కర్తలు? ఇంకను ముందేమి యుత్పతలు నా నెత్తిని బడనున్నవో?

సుంద—అమ్మా! పిల్లల లోపములను మందలించుట పెద్దలకు విధాయకకృత్యమే కదా! లోప మున్నచోఁ గన్నతల్లిమాత్రము కన కాభిషేకము సేయునా?

ఉ. మంచియుఁ జెడ్డయుం గలిపి మక్కువఁ బెంచెడు తల్లిదండ్రు లో
కించుక యైనఁ బుత్రకుని కెగ్గు దలంతురె? యెన్నఁడైనఁ దాఁ
బెంచినభూరుహంబు నొకపెట్టున గూల్చెదు క్రూరు లుందురే
కంచెయె చేను మేయ నికఁ గాఁపొనరించున దేమి యమ్మరో!

గోపా—(తనలో) ఆహా! ఏమి యీ చిత్రనాటకము!

కామా—అమ్మాయీ! లోకమునకు భయపడినయెడల మనకు నిలువ నీడ యైన నుండునా? అట్లే యైనచో నీవలెకే నీ మగఁడు లోకులమాటలు విని మనకుఁ జిప్ప చేతి కిచ్చియుండును. ఆతఁ డట్టి వాఁడు కాఁడు గనుక- ఆతని యాట లేమియు సాగనీకుంటిమి గనుక- ఇంత కలియో, గంజియో త్రాగి మర్యాదగ నొకమూల పడియుంటిమి. లేకున్న మన పాటు లడుగవలయునా? (సుందరునితో) ఓరీ! సుందిగా! ఇవ్వేళ నేఁ జెప్పినట్లు పొలమునకుఁ బోయి వెంకని నింటి కంపకున్న నీ రక్తము బొట్టుపెట్టుకొని, పేగులు దీయించి మెడను వేసికొనకున్న నా పేరు కామాక్షి కాదు; జ్ఞప్తి నుంచికొనుము.

భవా—అబ్బా! పీడ వదలినదిరా నాయనా! గోపాలశర్మా! ఆ రండ వీని నెందులకుఁ గొట్టినదయ్యా?

గోపా—కేదారములకుఁ బోలేదని.

భవా—(స్వ) నా కిందలికారణ మీవలెకే తెలియును. కాని, వీనికి న్యాయం పెట్టి యనుమానమును లేకుండునట్లు పై కేమియు నెఱుఁగనిదానివలెఁ గృత్రిమప్రేమము నటియించి పొలమునకుఁ బోవ నొప్పింపవలయును. (ప్ర) నాయనా! పొలమునకుఁ బోయినఁ జదువు కొను టెట్లు?

సుంద—చదు వక్కఱ లేదనియే యామె యభిప్రాయము కాఁబోలు!

భవా—అయ్యో! దాని కేమి వినాశకాలము వచ్చినదిరా? చదు వక్కఱ లేదనియే చెప్పినదా?

సుం—అటుల గాదు. "నేఁ జెప్పిన పనియే నాకుఁ గావలయుఁ గాని నీవు చదివిన నా కెందుకు, చచ్చిన నా కెందు"కని తీవ్రముగఁ బల్కినది.

భవా—(స్వ) చదు వక్కఱ లేదు గాని, చచ్చుట గావలసినదే. (ప్ర) ఇప్పు డేమి చెప్పఁబోయినను రక్కసివలె మీఁదఁ బడును. నాయనా! ఆ ముదుసలిముండతో మనకుఁ గయ్యమెందులకు? నా మాట విని నాల్గుదినము లుపాధ్యాయునికడ సెలవుదీసికొని పొలమునకుఁ బోయి వచ్చుచుండుము. ఇంతట దాని తిక్కతిరిగినయెడల మరలఁ జదువుకొనవచ్చును.

సుంద—(తనలో) అమ్మగారు మాత్రము నాపై నెన్నఁడును జేయి చేసికొనరు. కాని, యప్పుడప్పుడు గొన్ని చిత్రకల్పనములఁ జేసి తండ్రిగారిచేఁ గొట్టించుచుండును. ఏమైన నేమి?

గీ. అమ్మ లేనిలోప మావంతయును లేకఁ
ప్రేమఁ జూచి నన్ను బెనుచుచుండె;
కన్నతండ్రికంటెఁ గరుణార్ద్రచిత్తయై
కన్నబిడ్డ పోల్కిఁ గాంచుచుండె.

(ప్ర) అమ్మా! నీ యాజ్ఞాప్రకార మట్లే చేసెదను. కాని, నాయనగారు—

భవా—నా తండ్రీ! ఆ భయము నీకు వలదు. నీతండ్రిగారి నేదో యొకవిధముగ సమాధానపఱచెదను. నా మాట వినవోయి!

ఆ దిక్కుమాలినముండ నిన్ను గొట్టుచుండఁగఁ జూడఁజాలకుంటి నిరా బిడ్డా! ఎందుకు రవ్వఁబడెదవు? నే నెందుకుఁ జెప్పితినో నా మాట వినుము తండ్రీ!

గోపా—మిత్రుఁడా! ఆమె యంత దూరము వచించునప్పుడు నీ వామె యాజ్ఞ నతిక్రమించుట భావ్యము గాదు.

సుంద—అమ్మా! నీ యుపదేశానుసారముగ నవనతశిరస్కుఁడనై యొనరించెద. మిత్రమా! గోపాలశర్మా! మన యుపాధ్యాయులతో నాకు మారుగ సెలవును నివేదింపవలయును.

గోపా—ఓ! అందులకు సందేహ మేమి? నీ వా మాట చెప్పవలయునా?

సుంద—అమ్మా! పోయి వచ్చెదను.

భవా—మంచిది నాయనా! పొమ్ము.

సుంద—(నిష్క్రమించును.)

భవా—పోవుటయే గాని, వచ్చుట యెక్కడ?

గోపా—(నవ్వుచు) ఔరా! ఎంత విచిత్రనాటకమును గల్పించితివి?

భవా—(గోపాలుని గౌఁగిలించి) ఇది యింతయు నీ యందలి మోహకారణమే. కాని, మిత్రమా! మనకు దైవ మీయపూర్వసంఘటనమే జేయకున్న నాఁబదు కేమి కాపలసినదో కదా!

(తెరలో) అమ్మాయీ! వెంకఁడు వచ్చినాఁడు.

భవా—(ఆత్రముతో) వెంకఁడు వచ్చినాఁడఁట! ఎట్లు చేసెదవో మన ప్రాణముమీఁదికి రాకుండఁ జేయవలయును. రమ్ము పోవుదము.

[ఇద్దఱు నిష్క్రమింతురు.]

శ్రీకృష్ణలీలాతుకము.

ద్వితీయాంకము.

మొదటి రంగము.

[వెంకఁడు పాడుచు ప్రవేశించును.]

సోకూ, నా సోకూ, నా దేమి సోకురా, అహా॥ సో॥
సోకంటె సోకు గాదు, కైపంటె కైపు గాదు
సుక్కలో నున్నాది సుక మెల్ల హాయ్ హాయ్! సో॥
సారాయి తాగినోడ్కి సమసార మెందుకంట
కఱ్ఱకుట్టుముక్క నంజు కమ్మకమ్మ గుంటేని॥ సో॥
పాయికల్లు తాగినోడు పరువు తీసికొంటాడు
రమ్ముబుడ్డి పీల్చినోడు రాజులాగుంటాడు॥ సో॥

ఓ రీడితచ్చిగ్గొయ్యాను! ఏం వుసారగున్నా దీయేల! చీ! యెదవ డబ్బు పోతే పోనాది గాని, నా సాఁయిరంగా! గద్దెక్కిన ట్టున్నాది. బగమంతుఁడు కడుపుకూటికి కరువెట్టినా, కల్లుముంతకి నోటు సెయ్యేఁడు. దీని మయి మాడు మా బాగా తెల్సుగున్నాఁడు. కడు పేసుత్తున్నా, కల్లుపేరు సెప్తే డబ్బు కడవల్తో కురిసేత్తాది. (తెలివి దెచ్చికొని) ఆఁ! నా యవార మేంటి; నా సోకేంటి; మర్సేపోనాను. చుబ్బిగోణ్ణి రాయిసెట్టుకాడ కాసుగ్గూసుడోమన్నాను. కూకుసున్నాఁడో, కైపెక్కి తొంగుడున్నాఁడో! (తూలుచు గొంతెత్తి) ఓరి చుబ్బిగోయ్! ఉసారు గుండోయ్! ఇడేటాః, నావాల్లే నాకుఁ దెల్టంలే

దీయేల! (ముందు జూచి నవ్వుచు) అగ్గో! అగ్గో! నా యాలి గువ్వపిట్ట నాగ నవ్వ తొత్తన్నాది.

ఓలేయ్! నా మేనత్తకూతురోయ్!
రాయే పిల్లా! నా రాంసిల్కపిట్టాన॥రా॥

[మాలతి ప్రవేశించును.]

రతనాలమేడ గట్టి రంగురంగుల సీరెట్టి
సెంపమీద ముద్దెట్టి సిన్నమాట సెప్తాను॥ రా॥
బంగారుతీగెడ్త పట్టిమంచ మేయింత
సోకుమీద సోకు సేసి సొర్గలోక మెల్దారి॥ రా॥
యెంకడంటె పల్కబోను యెదవంటె నూరుకోను
బెమ్మదేము డైతేటి దుమ్ము లిగ్గ మొడ్తాను॥ రా॥
కులమోళ్ళు మనకాడ గుంపల్లె కూకుడుంటె
యెంఖన్నదొరగోరు యేం సోకు సేత్తారో॥ రా॥

మాలతి—సేలో కెల్లా మానేసి యీ కత్తేంటి, యీ కతేంటాని?

వెంక—ఓసి నీ యబ్బడిసిగ్గొయ్యాను. అత్తమాన్ను సేనో, సేనో నేడక నీ కేం గావాలో సెప్పవే; తచ్చనం యిచ్చేత్తాను.

మాలతి—ఈ యవార మేంటి, యీ యాస మేంటి? ఎన్ని మాట్లు కల్లు తాగొద్దన్నా నా మాట యినవంటాని! ఈతూరి తాగి నావంటే నీ కింటికాడ కూడు త్తిదే.

వెంక—(తనలో) దీనిగ్గూడా తాగు డలవాటు సేత్తేగాని నా యాట సాగేటట్టనపట్టంలేదు. (పై) ఉత్తినొచ్చిందాని కేఁయేఁ! ఆ బ్యామ్మఁడు దర్మారవాంట గొప్పోరుతాగే బుడ్డిసారా యేసినానే.

[తూలెను.]

మాలతి—ఏ బ్యామ్మఁడా నీ కిప్పించినోడు ? అబద్దా లాడ్తా

వేఁయిరా?

వెంక—అమ్మతోడు; నిన్ను సంపుకొని తిన్నట్టే. నాకు, చుబ్బిగోడికి కూడా యేయించినాఁడే.

మాలి—ఓట్రా సచ్చినోడు! ఆడి కేం యినాళకాల మొచ్చిందిరా?

వెంక—నేను డబ్బు పాడుసేయనేదుగందా, నీ కెందుకొచ్చిన బాదే?

మాలి—ఉత్తినొచ్చిందికామట్టి తాగినావా? చరే! ఈ కత్తేంటంట?

వెంక—అయ్యో తొత్తుకూఁతురా! ఏం గావాలో యాడక యీగొడబంతా నీ కెందుకే? మేడమీఁదఁ గూకుడుంతావా? నేకపోతే సందలు, తీగి సేయించుమంతావా? మతేటో సెప్పు.

మాలి—కూటికే నేదుగందా, గుల్ల లెల్లా గొత్తాయిరా?

వెంక—నిజం సెప్పమన్నావంటే? మరేను. ఇయ్యాలయ్యగోరింటికి గొడ్డని దోలాడ్డాని కెల్లేచరికి కామాచ్చమ్మగోరు, బవానమ్మగోరు, బ్యామ్మడు గూకుడున్నారే.

మాలి—ఏ బ్యామ్మడు?

వెంక—ఏహె! బవానమ్మునుంచుగున్న బ్యామ్మడే!

మాలి—అల్లాగనగూడదు. తప్పు కాదంట్రా!

వెంక—గొప్పోరికి తప్పేంటే?

మాలి—అప్పుడా ళ్లేటి సేసినారు?

వెంక—కామాచ్చమ్మగోరు నన్ను బిల్చి "యెంకఁడు మంచోడు—ఏనం సెప్పినపని సేత్తాడు—బగునూనంగూడా యిమ్మని" బ్యామ్మడితో సెప్పినారు. ఆపాలి బ్యామ్మడు నన్ను కల్లుపాకకాడికి తీచిగల్లి

ఒల్లుదెలియనంతకల్లోయించి అబ్బాయిగోరు సేలోంచొత్తుండగా సంపమని నాసేతి కీకత్తిచ్చి గుప్పెడు రూపాయిలు కూడా యిచ్చినాఁడు.

మాతి — అయ్యో! అయ్యో! ఎంతపాపం సేత్తున్నావురా? ఆ దిక్కుమాలినసచ్చినోడు సంపమంటే సంపుతావా? మన మేం పాపం సేసుకోమట్టో బిడ్డలుట్టకుండపోనారుగందా, అబ్బాయిగోర్ని సంపటానికి నీకు సేతు లెల్లాగొత్తాయిరా! మార్కునుంయెదవ లెంతపనేనా సేత్తారాళ్లమాటింటావా? పాలేరుతనం నేకున్నా చరేగాని, ముందెల్లి అబ్బాయిగోరి పాదా లట్టుకో. నేకపోతే నిన్ను సంపి నేను సత్తాను.

వెంక — ఓలేయ్! నీమాట లిన్నాక నా కేడుపొత్తుందే. చీ! యెదవకల్లుమూలంగా యెంతపాపం సేత్తున్నానే! మరిడిమాలచ్మి సాచ్చిగా యియ్యేలనుండి కల్లు దాగను. ఏం సేసినా గొప్పోరికే సెల్లింది గాని, నాయంటోడికి గూడదు. ఈపాలి తాగితే కూడెట్టకే.

మాతి — నీకు, చుబ్బిగోడికి యిరోదమన్నావుగందా, తాగటానికెల్లా గెల్లినాత్రా?

వెంక — కాలవగట్లకాడ కస్సుమనుకున్నా, కల్లుపాకలో వుసారుగుంటాఁవన్నమాటే. అదే దానిమయిమ. ఏలాటోడూగూడా తోడు లేకుంటే తోలెమైనా తాగలేడు.

మాతి — మఱి, చుబ్బిగో డెక్కడకు పోనాడు?

వెంక — [తెలివి దెచ్చుకొని] ఒలేయ్! మర్సేపోనాను. అబ్బాయిగోరు రాయిసెట్టిదారినొత్తా రేమోనని రాయిసెట్టుకాడాణ్ణి కాసుగ్గూకోమని, నే నిక్కడ కాసుగ్గూకుడున్నానే. ఆడు సంపుతాడేమోగందా. బేగి పదే!

మాతి — ఇప్పటి కొల్లు తెల్చిందా! పద బేగి పద.

[ఇరువురును నిష్క్రమింతురు.]

రెండవరంగము.

[సుబ్బిగాడు కల్లుత్రాగి యొకచెట్టుక్రింద పాడుచుఁ గూరుచుండును.]

సుబ్బి—వరివరీనారాయ ణాదినారాయణా
కరుణించివమ్మేలు కమలలోశనుడా!
ఏంకర్మ మేంకర్మ మొందుకొచ్చినపెళ్ళి
మార్మనుంయెదవలు మాటయింటారా॥
యెట్టిముండామొగుడు యాంవారమేత్తేని
సదువుకున్నోడితో చరచమాడ్తాది॥
చరచమాడిందంటె చానెమ్మగాదురా
వైనింటికులములో అవతరించింది॥
అవతరింతేనేటి యాపిల్లగన్నోరు
ముసిలోడికమ్మేసి ముడిబెట్టినారు॥

వహ్వావహ్వా! నేను పదం కూరిసేత్తున్నాను కామోలు! ఇంకేఁ! బ్యాపనయ్యలాగ పురాంధాలు రాసేత్తానన్నమాటే. ఓరిబాబోరిబాబు! ఇన్నాలనుండి నాకీగొడబేతెల్లేదు. పదాలుకూర్సటం పాయిమయిమే కామోలు! ఓరీడిచిగ్గొయ్యాను; ఇప్పుడెంకడుంటే నాతమాసా సూసునుగందా! చీ! ఆడక్కడుండి, నన్నిక్కడుండుమని కల్లుదాగినసుకం కనబడకుండాసేసినాడు. ఆకుత్తెద వింకా రాలేదు. ఒత్తాదో, సత్తాదో తెల్లంలేదు. ఒకేల, యెంకడున్నదారినే యెల్లేడేమో! (ముందుచూచి) అడుగో! అడుగో! పల్లామాన్నిడితోపుదాటి, ఆడ్తా, పాడ్తా మెల్లి గొత్తన్నాడు. ఆడే కామోలు! ఆడి గ్గసబడకుండా ముసుగెట్టి కదలకుండా మెదలకుండా తొంగుడుండి దగ్గిరికి రాగానే కసిక్కునేసేత్తాను.

[ముసుగిడి పడుండును.

[రామకృష్ణుఁడు ప్రవేశించును.]

రామ — అబ్బా! ఎండబాధ యెంతదుర్భరముగ నున్నది! అమ్మ వలదనుచున్నను బయలుదేరినందు కీ శిక్ష ననుభవింపుచుంటిని. కానిమ్ము! ఈ చెట్టునీడ నొక్కింత సేపుఁ దీర్చికొని పోయెదను. (కూరుచుండి) నే నింతశ్రమపడి వెళ్ళినతరువాత నాన్నగా రగ్రహారములో నుందురో, శ్రీకాకుళములో నుందురో! అన్నా! తండ్రిగారు ప్రవాసముననుండుటచేఁ దల్లిగారికి ప్రాణసంకటముగనున్నది. అందుపై నాఁడు దాని కాఁడుబిడ్డలచే సూటిపోటుమాటలఁ బడుటకంటె హైన్య మింకొకటి లేదు. అదేమిచిత్రమో! స్త్రీలోకమునకంతకు నీ కష్టమున్నదియే కదా, సమయమున కెట్లు మరతురో తెలియదు. ఇల్లలుకగనే పండుగవచ్చునా? ముందువచ్చునది ముసళ్ళపండుగ. కాని, నాకు తాతగారింటనుండుటగౌరవమని తోఁచుచున్నది. అది తండ్రిగా రాలోచింపవలసిన విషయముగాని, ఎవ రేమి చేయఁగలుగుదురు?

ఉ. పండుగ వచ్చుచుండె, నొక పాఁతయు లేదు ధరింప నాకు, పూ
జ్యుండగు తాతనిమ్మనినఁ జట్టున నొక్క చపేట మిచ్చి, యె
న్నండిటు పల్కఁబోకు మిట నాన్నగడించిన మూటలేదు; చీ!
పొండని నన్ను, నంబ నెడపుచ్చిన జేసెడిదేమి యక్కటా!

ఈకష్ట మీనాఁటిదా! సుమా రేడెనిమిదేండ్లనుండి యనుభవింపుచుంటిమి. నే జన్మించినవెనుక నాన్నగారిని లెక్కకు నాలుగైదు మారులుచూచియుంటిని. కాని, తిరిగి మూడేండ్లనుండివారిదర్శనమే లభియింపకున్నది. శ్రీకాకుళములో శాస్త్రాధ్యయనము సేయుచుండిరనికొందఱు-దేశాంతరమేగెనని మఱికొందఱు-ఇట్లెవరికిఁదోఁచినట్లు వారు, తల్లితోఁ జెప్పుచుండుటచే నామె మఱింత బెంగఁగొని కంటికి నేలకు నొక్కటే ధారగా నేడ్చుచున్నది. అట్లామెదుఃఖించుట నాకును విచార

కారణమై, యేమియుం జేయఁజాలక నాన్నగారిని దోడుకొనివత్తునని చెప్పి యూరడించివచ్చితిని. నాన్నగా రాగ్రహింతురో, అనుగ్రహింతురో! ఏమైననుసరియే! పోయి వేఁడుకొందును—అమ్మగారి ప్రార్థనల నివేదింతును—తుదకు నలుపురిలోఁ దగవు పెట్టెదను. ఆ కనఁబడునదే శిరీకాపుళము కావచ్చును. ముందక్కడకుఁ బోయి యందు లేకున్నచో నగరిహారముపోయెదను. తరువాత —

సుబ్బి—(చటాలున లేచి) అన్నా! ఎంతలో కన్ను మూసుక పోనాది! (పరికించి) ఆఁ! బయాం నేదు. ఇంకా దాటి పోనేదు. రా! సచ్చినోడా! నిన్న మ్మోరికి బలెడతాను.

రామ—(తనలో) అయ్యో! వీఁడెవఁడో ఒడలు తెలియక తప్పద్రాగియున్నాఁడు. ఇప్పుడు నన్నేమిచేసినను జేయఁగలఁడు. దూరమునుండి తప్పించుకొనిపోయెదను. (వెనుకకుమరలును.)

మాధ—ఓరి కుత్తెదవా! ఎంత టక్కరి సేసినావురా? నాసేతి నుండి దాటికెల్తావా? నిన్నేమిసేత్తానో సూస్కో నాతమాసా?

[రామకృష్ణునిపై కత్తి యెత్తును.]

రామ—అమ్మా! చచ్చితిఁ జచ్చితి. [భూమిపై వ్రాలును.]

[మాధవుఁడు పెట్టెతో ప్రవేశించును.]

మాధ—అదేంట్రా! అదేంట్రా! కత్తోణ్ణి సంపినా వేఁయిరా నీ జిమ్మడ!

సుబ్బి—ఎహె! ఊరుకోస్! ఈడిసొమ్ములు మనిద్దరం పంచుగుందారి. ఈ పెట్టేటి?

మాధ—మాయయ్యగారికి రాత్రి తోట్లో దొరికింది, ఇందులో యేటుందో తెల్దు. ఇంటికొట్టుకుపొమ్మని సెప్పినాడు.

సుబ్బి—రేత్రే దొరికిందిగందా, ఇప్పుడట్టుకెల్తున్నా వేఁయిరా?

మాధ—పొద్దొడకుండానే బయల్దేరేను. దారిలో అయ్యగారి సానెమ్మ అడ్డుదగిలి నన్ను దానింటికి నొక్కుపోయి సెప్పినపని సెప్పకుండా పొద్దుటేలనుంచీ సంపేసింది. సెయ్యకుంటే అయ్యగారితో సెప్పుతాది. అయ్యగారబద్దం సెప్పినా దానిమాటే యింటాడుకాని, నా మాటినడు.

సుబ్బి—అయితే, మనం యిప్పుడొక మంతరిం సెయ్యాల; ఈ పెట్టిలోవున్న లొడ్డు లోసుగు మనం సక్కబెట్టుగుని కుఱ్ఱోణ్ణాదు లజ్జేసి యేమెరగనట్టు మీయయ్యగారింటికాడ డెయ్యాల.

మాధ—నువ్వు సెప్పినట్టు సేత్తాగాని, నీ సొమ్ములు గూడా బాగ మెడ్తావా?

సుబ్బి – నీయి, నాయి గూడా కలబోసుగుని పంచుగుందారి.

మాధ—ఈ రాస్యాం మనిద్దఱిలో నుండాలిసుమా! గొంతు గోసినాచరే సెప్పగూడదు. సేతులో సెయ్యేయ్!

సుబ్బి—(చేతిలో చేయివైచి) సంపుతే సెపుతానంటాఁ!

మాధ—(పెట్టెదింపి) నీకాడ దొంగతాళ మున్నాదా?

సుబ్బి—పగలగొట్టాన్!

మాధ—అయ్యగారి కానాంలు తెలుత్తాది.

సుబ్బి—ఆనాలు లేదు, గీనాలు లేదు. నే తీత్తానుండు. (పెట్టెనిటునటు గుంజి తెరచి) ఇదేట్రా! ఇందులో పందికొక్కులవెంటున్నాది?

మాధ—అయ్యో! అయ్యో! ఆ పైడీకూతురు సక్కమెట్టింది కామోలురాబాబూ! నా కేం కర్మంరా? తేలిగ్గుంటే అప్పుడే అనుమానం పడ్డానురా నాయనా!

సుబ్బి—ఏడకురా నాయనా! దొంగోడికి తేలుగుట్టినట్టూ రుకో! ఏదవస్తాము పోతే పోనాది. ఈ కష్టాలోకి సొమ్ములు నాకాడుంచు తాను. ఈ ణ్ణందు లడే సిచ్చేసి రా! మునింటకాడ పంచుగుందారి. బె గెల్లిరా!

మాధ—(రామకృష్ణునిశవము పెట్టెలో పడవేసి తాళంత్రిప్పి) ఆనిక్కి నేదంటూవుసుమా!

సుబ్బి—ఇత్తాను జేగి రారా!

[ఇద్దఱు నిష్క్రమింతురు.]

రంగము—నాగావళీనదీతీరము.

[సుందరుఁడు ప్రవేశించును.]

సుంద—అక్కటా! ఎంత ఘోరము దలంచిరి? పశుమారకుం డై నను నరహత్యం జేయ నిష్టపడఁడే! ఔరా! సవతితల్లిప్రేమ యన నిద్దియే కాఁబోలు! నేఁ డుదయమునఁ దా నెంతో మహాప్రేమ గలదానివలె నటియించి నన్ను గేదారములకుఁ బంపు టిందులకా? ఆహా!

ఉ. అమ్మ వఁటంచు భక్తి నిను నాత్మ భజింపుచు, నీదు మాటఁ జి
త్తమ్మున మాతృవాక్యముగఁ దాల్చి నఁజేసితి నింతదాక, లో
పమ్మొకఁడున్న నాయెడఁ, గృపామతిఁ బ్రోవఁగరాదె, తల్లి! పా
పమ్మొసఁగట్టి నేటి కిటు బాలుని జంపి వివేకహీన వై.

అయ్యో! యథార్థప్రేమకలశ వనుకొంటిని గాని, పయోముఖ విషకుంభ వని యెఱుఁగనైతిని గదా తల్లీ! నా యెడఁ గల యపరాధ మేమి! నిను సాక్షా న్నాత్మదేవతగ భావించి యున్న నా యెడల

నిట్టి యకార్యకరణముం జేయఁ దగునా? ఒకవేళ, నా యం దేమైన లోపమే యున్నచో, గృహత్యాగిని జేసిన జాలునే! ఇంత ఘోర మేల తలంచితివి? బ్రతికియున్నచో, బలుసాకైనను దిని యుందును! సరియే. మారుతల్లి కిది సహజధర్మము కావచ్చును. కన్నతండ్రి కడు పేల గడ్డ కావలయును? కన్నవానిని కనులతో బెదరింపవలయుఁ గాని, కత్తితో బెదరించు టేల! హా! ఏమి నా ప్రారబ్ధకర్మము! జననీ ప్రేమ సౌభాగ్యము లేకున్నను, జనక ప్రేమానంద మైనను ననుభవింపలేదే! ఇది యంతయు నా పురాకృతకర్మము గాని, మఱేమియును గాదు.

గీ. ఎవని కర్మంబునకుఁ గర్త లెవ్వరగుదు
రనుభవించుట తక్క చేయునది కలదె?
నలువకైనను, వేనోళ్ల చిలువకైన
సత్యపాతాళముల డాగి సగ్గియున్నఁ
దరమె? ప్రారబ్ధకర్మంబు దప్ప నొక్కొ!

తల్లిగారు నా పైఁ బ్రయోగించినకత్తివాతనుండి నన్నెవ్వరు తప్పించిరి? నన్ను మారణహోమముం జేయఁదలఁచివచ్చినమాతం గుని హృదయశైలము నంతలో నవనీతకోమలాయత్తచిత్తముగ నెవ్వరు ద్రవింపఁజేసిరి? మాతీమహామాతయే కదా! ఏ జాతి దైన నేమి? చే యెత్తి మ్రొక్కవలసినదే. తల్లీ! మాతీమహామాతా! నీవు నా యెడఁ గావించినమహత్కార్యమునకుఁ బ్రత్యుపకార మేమి చేయఁగలుగుదును! ఎన్ని జన్మము లెత్తినను, నీకు ఋణస్థుఁడ నై యుండవలసినదే. కాని, యీ కుట్రయం దొక బ్రాహ్మణుఁడు కూడ నున్నట్లు వెంకనిమాటలలో ధ్వనించినది. ఎందువలననో, ఆవృత్తాంతము చెప్పఁబోవుచుండ వలదని మాతి సంజ్ఞచేసెను. అతఁ డెవ్వఁడై యుం డును చెపుమా! (ఆలోచననటించును.)

[మాధవుఁడు పెట్టెతో ప్రవేశించును.]

మాధ—(తనలో) ఓరి బాబో! నా పానాని కీ డెవఁడ్రోయ్! ఈడిగ్గనఁబడకుండ సెట్లసాటు నడి పోతాను.

సుంద—ఓయీ! నీ వెందుండి వచ్చుచుంటివి?

మాధ—(స్వ) అన్నా! సూసినాడు గందా! ఇప్పుడేటిసెప్పేది; ఏదో మంత్ర మెట్టాల. (ప్ర) ఆముదాలొలసనుండి బాబయ్యా!

సుంద—ఎక్కడకుఁ బోయెదవు?

మాధ—అగ్గురార మెల్తానండి. ఇంకా యెంతదూరమున్నాది బాబయ్యా!

సుంద—ఈ నాగావళి దాఁటి పోయినచో నద్దరి నున్నదే యగ్రహారము.

మాధ—పల్లాకొంప లనబడే దే యూరు బాబూ?

సుంద—అది శ్రీకాకుళము.

మాధ—సిత్తం. ఎల్లొత్తాను చెల విప్పించండి.

సుం—నీవు వచ్చునప్పుడా ప్రక్క నెవ్వఁడో బొట్టెఁ డేడ్చినట్లు వినఁబడిన దేమది?

మాధ—(తనలో) ఓరి బాబో! గొంతు కట్టుకున్నాఁడు.

సుంద—ఆలోచించుచుంటి వేమోయి!

మాధ—నాను సూపు నేదండి. గొల్లకాడికుఱ్ఱోళ్ళు నోవ్వఁ గొట్టుకున్నారు కామోలు!

సుంద—అంతియేనా? సరే! పొమ్ము.

మాధ—(తనలో) ఈ డేమి సేత్తాడో యని నా పానాలు బితుకు బితుకు మన్నాయి. ఇం కుండఁగూడదు.

[నిష్క్రమించును.]

సుంద—ఇప్పుడు నాకు ముందుగతి యేమి? ఎక్కడకుఁ బోవుదును? ఎవరిప్రాపుఁ జేరుదును?

ఉ. కాలముచాలయయ్యెఁ; దినకాంతుఁడు వ్రాలెను గ్రుంకుకొండకున్
జేలకు మేతకుం జనిన చిల్కలు, గోరలు, కాకిమూక, గ
గ్గోలొనరించుచుం దరుల, గూండ్లను, దొఱ్ఱల వచ్చి చేరెడున్
జాల మిఁకేల మద్గురులసన్నిధి నంతయు దెల్పఁ బోయెదన్.

(నిష్క్రమించును)

రంగము—ధనరాజు గృహము.

[ధనరాజు, అన్నప్ప ప్రవేశింతురు.]

ధన—అన్నప్పా! ఈ పీనుఁగు బ్రదికి యున్నాఁడా, చచ్చి నాఁడా?

అన్న—అదేమోనమ్మా! కాశీయాత్ర వెళ్లెనఁట! వానికాశీ యాత్ర మండిపోను.

ధన—కాశీ కాదు; యాత్రయును గాదు. అది నిజ మనుకొంటివా? వట్టిది వట్టిది. నీ వెన్నఁడా మాయచచ్చినవానిమాటలు నమ్మకుము. చింతామణికి చంద్రహారము జేయించుమంటిని. చేతిలో డబ్బులేదు కాఁబోలు నందుచే నిన్నిపోకడలు పోవుచున్నాఁడు.

అన్న—నిజమేనమ్మా! చచ్చిన పెండ్లముతోఁ దానుగూడఁ జచ్చుటకుఁ గాని, యిప్పుడు కాశీ యొందులకు? ఈ నిర్భాగ్యునకు వైకుంఠ మెదురువచ్చునా యేమి? లేక లేక యొకపిల్లను మహాఫల ముగ దైవము బ్రసాదించెఁగదా, దాని ముద్దుముచ్చటలు తీర్పలేని వాని బ్రదుకెందుకు? కాల్పనా?

ధన—వాఁ డేమి తీర్పఁగలఁడురా, బోడిసన్యాసి! ఎందుల కైనను సుబ్బిసెట్టియే సరసుఁడు గాని, తక్కినదద్దమ్మలా సరసులు!

సీ. తహసీలుదారొక్క తాంబూల మీయంగ
    చిల్లరబేరముల్ జేయుమనియె
కామేశ్వరుఁడు మొన్న కనుసన్న సేయంగ
    కొట్టుసాదరు కొంత కూర్పు మనియె
భాస్కరనాయుండు బండి పంపినయప్పు
    డధికారివెచ్చ మర్థాంగ మనియె
గిరిరాజు వెలలేని కెంపుకమ్మల నంప
    వడ్డియే సిరికి నివాస మనియె

గీ. పద్మనాభుఁడు మున్ను నన్ బ్రాపుసేయ
గుత్త కొనుటయె కోటి విత్త మనియె
పడపుకత్తెకు సరసమే భాగ్య మనియె
నహహా! సరసుఁడు బచ్చుగా కన్యుఁ డగునె?

అన్న—ఓ నమ్మా! వర్తకరహస్యము లాతనికిఁ దెలిసినట్లు మఱెవ్వరికిని దెలియవు. చాల మంచివాఁడు. నాకు మొన్నటిరోజున పైఁటకు పట్టుసెల్లా యిచ్చి పదిలముగ దాఁచుకొనుమని చెప్పినాఁడు. కాని, వామనమూర్తి మాత్రము సరసుఁడు కాడనుకొంటివా? నీ వడుగనేలేదు గాని, పూలతోఁట వ్రాసి యిమ్మన్న నిచ్చును. ఆతని సాహస మింకను నీకుఁ దెలియకున్నది.

ధన—వెఱ్ఱి యన్నప్పా! ఇంతకాలమువఱకును బూలతోఁట వ్రాయించుకొన కూరకుంటిననియే తలంచితివా?

అన్న—అట్లయిన శుద్ధసన్యాస మిప్పించితి వన్నమాటయే.

ధన—ఆతని లెక్కయేమి? ఇఁక ముందు సుబ్బిసెట్టికి జరుగఁబోవుసౌభాగ్యము జూడు మేమి చేసెదనో?

అన్న—అయితే, దివాలా తీయించెదవు కాఁబోలు!

ధన — నేను దీయించున దేమి? మన చింతామణిని గన్యాటికము జేసికొనవలె నని యాతని కభిలాషముగ నున్నది. అప్పు డాతఁడు కాడు గదా, ఆతనిని బుట్టించిన భగవంతుఁడు గూడ తనసర్వస్వమును జింతామణికి సమర్పింపవలసినదే.

అన్న — అదిగో! సుబ్బిసెట్టి వచ్చుచున్నాఁడు. నాతనిపరిశంసఁ గట్టిపెట్టుము.

(సుబ్బిసెట్టి ప్రవేశించును)

సుబ్బి — (కంఠరవము మార్చి) ధనరాజూ! చింతామణి కన్యాటికము మాట యేమి చేసితివి?

ధన — ఇంకను రెం డేండ్లమాట గదా; యిప్పటినుండియు తొందర లెందులకు?

సుబ్బి — నా మాట మాత్రము మఱచిపోకుసుమా!

ధన — అబ్బా! అదియా? నాతో సరస మింత వెలుగఁబెట్టితివి; ఇఁక చింతామణితోఁ గాని వెలుగఁబెట్టఁబోవు. చాలుఁ జాలు. ముండభాగ్యము ముత్యాలహారమే కొనలేకపోతివి.

సుబ్బి — మంచిముత్యాలు దొరకుటలేదు. బిళ్లారిముత్యాలు కొందునా?

ధన — (బుగ్గలు పొడిచి) ఓరి నీ సిగ్గు చిముడ! ఆ ముత్యాలు నా యింటిపనిక త్తైనను గట్టలేదురా. ఇంకను నయమే; జీలుగ పేరులు కొందునన్నావు కావు.

అన్న — (నవ్వును)

సుబ్బి — అదిగో! ఇందుకే నీకు, నాకు, తగవులాట. ఎందుకా నవ్వు? ఆవలకు పో!

అన్న—(నవ్వుచు) శెట్టిగారూ! కోపపడకండీ! ఇక్కడ కొరిత్తవా రెవ్వరునులేరు. మీబుగ్గపోటునరసములు, పాదరక్షలబహుమానములు నే నెఱుఁగనివి కావు

సుబ్బి—ఇదిగో! ధనరాజూ! నీ కొక రహస్యము జెప్పెదను గాని, ముందన్నప్ప నావలకుఁ బంపెదవా లేదా? (జేబు సవరించును)

ధన—(తనలో) ఏమో తెచ్చినటు లున్నాఁడు. ఎక్కడకు దాఁటి పోనిత్తును! సమర్పించి తీరవలె- చచ్చి తీరవలె-లేకున్న మాటలతోఁ బోనిత్తునా? (పరికా) అన్నప్పా! నీ వనేమాటయు నెఱుఁగవు; అనఁ గూడనిమాటయు నెఱుఁగవు. పెద్దమనుష్యులవద్ద నెట్లు మసలవలయునో నీ కింకను దెలియలేదు గదా! అ దేమి దాంపత్యమో, ఆ వామన మూర్తిని జూచుకొని మఱింత కులికిపోవుచున్నావు. చాలుఁ జాలు! వంటపని చూచికొనుము; పొమ్ము.

సుబ్బి—(నవ్వుచు) అది-ఆలాగున గడ్డిపెట్టుము.

అన్న—ఆ పాళమున గాదు. ముందుగ నీవు నమలినతరువాత.

(నిష్క్రమించును)

ధన—వానితో మీ కెందుకు సెట్టిగారూ! ఊరకుందురు.

సుబ్బి—అవును. అట్టివానితో మాటాడుట నాదే తప్పు. (చంద్రహారము దీసి) ఇదిగో! ఇది చింతామణి కొఱకు చేయించితి నెట్లున్నదో చూడుము.

ధన—(పుచ్చుకొని) చాల బాగుగ నున్నదండీ! దాని కన్నె తిలకమునాఁ డిది యలంకరింపవలయును.

సుబ్బి—అదే! అదే! అందుకొఱకే చేయించితిని.

ధన—సెట్టిగారికి బుగ్గపోటులతో నాపైఁగోపము రాలేదుగదా! నే నెందులకుఁ బొడిచితినో సరసులంత మాత్రము గ్రహింపకుందురా?

సుబ్బి - అమ్మతోడు; గల్లావెట్టె తోడు. నా కందుకుఁ గోపములేదు గాని, అన్నప్పగాఁడు నవ్వినందుకు మాత్రము కోపము వచ్చినది. నీ వానాఁటిరాత్రి తన్నినప్పుడు కిమ్మనుమంటినా ? కోపించితినా! నా మీఁద వలపనే యూహించితిని కాదా మఱి.

ధన — అందుకొఱకే నేనును సరసమాడుచుందును. లేకున్న మీ తాహ తేమి? మీ దర్జా యేమి? మీ హోదేమి! ఎవరైన మీ కాలి గోరుకైనఁ బోలెదరా?

సుబ్బి — (నవ్వుచు మీసము ద్రిప్పుచు) వహ్వావహ్వా! ఇది యంతయు నవ్వులాటే కాఁబోలు!

ధన — సెట్టిగారూ! మీ కా రెండవమీసము గూడ పేను గొఱికినయెడల నిజముగ నవమన్మథునివలె నుందురు

సుబ్బి — అబ్బ! ఏమి సుఖము! ఏమి సరసము! ఈ సరస మంతయుఁ జింతామణి కన్నెఱికములోఁ గనఁబడవలయును.

ధన — అన్నట్టు — మన మాటలగొడవలో మీతో ముఖ్యముగఁ జెప్పవలసినవిషయమే మఱచితిని. చింతామణికి మీ పేరు చెప్పేసరి కెక్కడలేనియానందము వచ్చునదేమి యనురాగమో!

సుబ్బి — (నవ్వి) నిజమే? నిజమే? చింతామణికి నా మీఁదఁ గుదిరినదా? ఈ చంద్రహారము దాని మెడలో నిప్పుడే వైచెద నొక్క మారిటు పిలువుము.

ధన — ఆలాగుననే. (తెరవైపు చూచి) అన్నప్పా! అమ్మాయి నొకమారిటు తీసికొని రావయ్యా!

(తెరలో) ఆలాగే.

సుబ్బి — (దుస్తులు సలంకారములు సవరించుకొనును)

అన్న—(ప్రవేశించి) అదేమిపిల్ల తల్లీ! కృష్ణమూర్తిబొమ్మకుఁ బూజసేయుచు, నెన్నివిధముల రమ్మని బలవంతపెట్టినను వచ్చెదను పొమ్మని కసరిగొట్టినది.

సుబ్బి—నేను వచ్చితి నని చెప్పకపోయితివా?

ధన—చాలుచాలు. నిన్ను జూచి భయపడినయెడల రక్షకేకుఁ గూడ దొరకదు. (నిష్క్రమించును)

ధన—అన్నా! ఎన్నివిధముల చెప్పినను వీనికి బుద్ధి రాదు గదా! సెట్టిగారూ! మీకును, అన్నప్పకును బొత్తుగ పడకుండవచ్చిన దేమి కర్మము?

సుబ్బి—ఏమా? నే నొక చిన్న తెలివితక్కువపని చేసితిని. ఆ నడుమ నొకనాఁడు కనుచీఁకటి సమయమున నే నిక్కడకు వచ్చు సరికి వాఁడు పాపిడి దిద్దుకొని, జైట సవరించుకొని వీధిగుమ్మముకడఁ గూరుచుండఁగ నీ వేమో యనుకొని చక్కిలిగింత పెట్టితిని. అప్పుడే పై నున్న పట్టుసెల్లా యిచ్చి యీ రహస్య మెక్కడను వెల్లడిసేయ వద్దని బతిమాలుకొంటిని.

అన్న—(ప్రవేశించి) అన్న సెట్టీ! ఎంతకైనను దగుదువయ్యా! రేఁజీఁకటిమాట మఱుఁగుపెట్టి కనుచీఁకటి యని బొంకుచుంటివా?

ధన—(కోపమున) రేఁజీఁకటియే గాని దివాంధుడు గాఁడు గదా?

సుబ్బి—అది-అది-ఆలాగున బుద్ధి చెప్పుము.

అన్న—ఆ బుద్ధి నీకుఁ జెప్పుట గాని, నాకుఁ గాదు. కోమటి రహస్య మిట్లే యుండును. (నిష్క్రమించును)

సుబ్బి—ధనరాజూ! నేను బయలుదేరినవేళ మంచిది కాదు. ఒక్కమా టింటికి వెళ్లి మరల వచ్చెదను.

ధన—అమ్మాయికి గజ్జెలపూజ చేయింపవలయునని యున్నది. మీ యభిప్రాయ మేమి?

సుబ్బి—(తనలో) మన దర్జా యిప్పుడు చూపింపవలయును. (ప్రకా) అభ్యంతర మేమున్నది? సొమ్ముకావలయు నేమో చెప్పుము. నాల్గువందల లంపిన జాలునా?

ధన—ఓ! అంతకంటెను గావలసిన దేమున్నది? చాలును. మీ సాహసము నే నెఱుంగనిదానను గాను. కాని, నేఁ జెప్పినది కూడ మఱచిపోకండి.

సుబ్బి—ఇదిగో! కొంగు ముడివైచికొనుచున్నాను. ఇంక మఱచిపోయినయెడల నీ గుమ్మము తొక్కనీయకుము.

ధన—సరిసరి! ఎంతమాట సెలవిచ్చితిరి! తిని లేదనఁగూడదు. ఇది యంతయు సెట్టిగారి భాగ్యమే.

సుబ్బి—నీవు మంచిదానవు కావున నట్లంటివి కాని, యా విశ్వాసహీనురాలు సూర్యకాంతము "నీప్రాణమునకు, నాప్రాణము నకు లంకె" యనిచెప్పి, యంతసొమ్ముం దిని తుద కేమిచేసినదో చూచితివా ?

ధన—తాగలేనిపిల్లి బోరగిలఁ దొర్లిసికొన్న దన్నట్లు మీ సొమ్ము దాని కఱుబలము లేదు. ఇంతకును, మీ భాగ్య మనుభవించుదానను నేనై యుండఁగ దాని కేల దక్కును.

సుబ్బి—మంచిమాట చెప్పితివి. దాని కర్మ మంతే. ఇంక నేఁ బోయి వచ్చెదను. (నిష్క్రమించును)

ధన—పాప మీతఁడు వట్టి యమాయకుఁడు. సానివలపు సవ తితల్లిప్రేమయని యెఱుఁగఁడు. కానీ! దీప ముండఁగదే యిల్లు సవరిం చుకొనవలె నన్న ట్లీతనిభాగ్య మీ సమయముననే రాఁబట్టవలయును.

(చింతామణి కృష్ణవిగ్రహముతోఁ బ్రవేశించును)

చింతా—అమ్మా! నన్ను బిలువనంపితి వెందులకు?

ధన—అమ్మాయీ! ఈఁడువచ్చుచున్నదానవుగదా, ఆటలు, పాటలు నేర్వవలయుఁ గాని యీ పూజ లెందులకమ్మా ?

చింతా— ఈ గోపాలకృష్ణునితో నాడుకొనుచుఁ బాడుకొనుచునే యుంటి నమ్మా!

ధన—అయ్యో, వెఱ్ఱితల్లీ! మనకులమున కాటపాటలన నిట్టివి కావే!

సీ. పెండ్లిండ్ల మేళము ల్పెక్కులు గావించి
భరతవిద్యాప్రౌఢిఁ బడయవలయు
సంగీతసభ లందు సరిగమ స్వరములు
నీటుగా వీణియ న్మీటవలయు
రచ్చపట్టులఁ జేయు రామోత్సవము లందు
వర్ణముల్, జావళుల్, బాడవలయు
ఊరేగు తఱి నవ్వు లోరచూపులు, సైఁగ
లొనరించి యొదుపుగ నొదగవలయు.

గీ. నెన్ని విద్దెలు కల వింకఁ జిన్నదాన
వన్నిటం బ్రౌఢవై నాకు పన్నె దెచ్చి
సాటిబోఁటులలో నెల్ల మేటి వగుచు
సిరుల నార్జించి విఖ్యాతిఁ జెందు మమ్మ!

చింతా—అమ్మా! ఆటపాటలలో నిన్ని భేదములు గలవా? అయినచో నన్నియును శ్రీకృష్ణపరమాత్మను గూర్చియేనా?

ధన—కా దమ్మా! నేఁ జెప్పినది మన కులధర్మమును గూర్చి కాని, శ్రీకృష్ణునిగూర్చి కాదే! అయ్యో! పదేండ్లపిల్లవు కదా, యెంత చెప్పినను దెలిసికొననేర వింత యవివేక మేమే.

చింతా — నా మాటయం దవివేక మేమున్నది? యదార్థమే యగును. కాని, నీవు మా గురువులవలె బోధించుశక్తి చాలమిం జేసి నీ యర్థమును నేను విస్పష్టముగఁ దెలిసికొనఁజాలకుంటి నేమో!

ధన — (కనులెఱ్ఱఁజేసి) ఓహో! వరప్రసాదినివలె నొక్కగానొక్కపిల్లవు కదా యని యూరకున్నకొలఁదియును పిల్ల వచ్చి తల్లినే వెక్కిరింపుచున్నదే! నా మాట నీకు బోధ యగుట లేదేమి? సరియే! నీగురువుచేతనే చెప్పించెద నుండుము.

చింతా — అమ్మా! ఇంతమాత్రమున కోపమేమిటికే? నా వలనం గలిగినయపరాధ మేమున్నది?

చ. చిఱునగుమోముతోడఁ దులసీవనసీమను గోపకన్యకా
పరివృతరత్నపీఠిఁ గరపంకజము ల్మురళీమృణాళి పైఁ
బరపుచు గానము ల్చెవులపండువు సేయుచు నాడుచున్న యా
కరివరదు న్భజింపుచును గానము సేయుచు నాట్య మాడితిన్.

ధన — (తనలో) ఔరా! దీనిమూలమున నా తనువు తెల్లవారు ననుకొనుచుండఁగ నెట్టి ప్రారబ్ధము సంభవించినది! ఏనాఁడైనను కులవృత్తిని గూలఁద్రోసిన కులటను గని విని యెఱుఁగుదునా? సర్వసంగపరిత్యాగి యగునాతఁడే మోక్షమార్గమును ముడుపుగట్టి సానికి సాష్టాంగపడుచుండ పడుపుఁగత్తెకు భక్తి యేల, పూజ లేల?

చింతా — అమ్మా! నేఁ డింకను గురువుగారు రాకుండుటకుఁ గారణ మేమి?

ధన — (స్వ) ఏమి చెప్పఁబోయినను నిట్లే యంతలో మఱపించును. (ప్ర) వచ్చెదరు కాని, అమ్మాయీ! సుబ్బిసెట్టిగారు నీకుఁ జంద్రహారము జేయించి తీసికొనివచ్చి రదిగో చూడుము. (ఇచ్చును)

చింతా—(తీసికొని)సుబ్బిసెట్టినాన్న గారే చేయించినారా? మా గోపాలమూర్తి కలంకరించుటకుఁ జాల బాగుగ నున్నదే! (కృష్ణవిగ్రహమునకు వైచును)

ధన—(తనలో) సరిసరి! దీనివ్యవహారమంత కంతకు శ్రుతిమించి రాగమునఁ బడుచున్నది. ఈవావివరుసలమూలమునఁ గన్నెటికమున్ జేసికొనఁదలచిన సెట్టిని గాలఁదన్నును గాఁబోలు!

(తెరలో) చింతామణీ! గురువుగారు వచ్చినారు.

చింతా—(అదటిపడి) అమ్మా! గురువుగారు వచ్చిరఁట! చదువుకొనఁ బోయెదను. (నిష్క్రమించును)

ధన—అన్నా! దీనిమూలమున బలవంతముగ నురి వెట్టుకొని చావవలసివచ్చునట్లున్నది. పూజలా! పురశ్చరణలా! ఆహా! ఇంటి నొంటలేని యిట్టియాచారము సానికులమున నెన్నఁడైన, నేయుగమందైన గలదా? ఈనాఁటి కిది భోగవృత్తిని బాగ్గులుసేయ బడబాగ్నివలెఁ బుట్టినది. ఏమనుటకును నోరు రాకున్న దేమి చేయుదును! తైలము న్నంతవఱకే గృహమునకు దీపకాంతి—దీపకాంతి యున్నంతవఱకే శలభమునకు ఫలభ్రాంతి—అట్లే, వారకాంతకును యౌవన మున్నంతవఱకే గౌరవము గాని, యౌవెనుక నెవ్వఁడైన గన్నెత్తి చూచునా? కానిమ్ము ఇంకను మంచిమాటలచే మందలించి చూచెదను.

(నిష్క్రమించును)

శ్రీకృష్ణలీలాశుకము.

తృతీయాంకము.

మొదటి రంగము.

హరిమూర్తి, కాశీపతి, ప్రవేశింతురు.

హరి—ఏమండోయ్! కాశీపతిగారూ! చాల తొందరతో వెళ్లుచున్నారెక్కడకు?

కాశీ—(తనలో) మంచి శకునమే యైనది. వీని కిప్పు డేమి చెప్పుదును! (ఆలోచించి) ఇట్లు చెప్పి చూచెదను. (ప్ర) ఇవ్వేళ నగ్రహారములో దామోదరపండితులింట సదస్యమఁట! అక్కడకుఁ బోవుచున్నాను.

హరి—మీ కెవరు చెప్పిరోగాని, పొరబాటు చెప్పియున్నారు. క్రిందటిసంవత్సరమున వివాహమును, నీ సంవత్సరమున బునస్సంధానమును గూడ జరిగినవి

కాశీ—ఆమాట నేను నమ్మను. దామోదరపండితు లేమి, నాకెఱుక లేకుండ శుభకార్యము సేయుటేమి? నీ తంత్రపుమాటలు, నీప్రతిష్ఠ—నాకడఁ జెప్పకుము.

హరి – (తనలో) అన్నా! వీనికి నా గుట్టు తెలిసెను గాఁబోలు నిఁక నూరకుండరాదు. (ప్ర) నీ ప్రతిష్ఠ యేమంత వెలుఁగుచున్నది? అర్ధరాత్రిమున నాలియుంపుడుగానిచే నసికోతఁ బడినమహానుభావుఁడవే కాఁదా!

కాశీ—ఔను. నేనే బడాయికి గంగానదిని గంతమువఱకును దిగి కొంగజపము సేయుచు, కడుపునబుట్టినముండ దొమ్మరవానితో గడ నెక్కి డోలు గొట్టుచుండఁగ జూచి యేమియుఁ జేయలేకపోయితిని. ఇంకను సిగ్గులేక నన్నధిక్షేపింపవచ్చితివా?

హరి—బావగారూ! ఏకాంతము లోకాంత మైనది కావున, యథార్థము జెప్పెదను వినుఁడు. అధీనము తప్పినకుఱ్ఱదొక్కటె యెక్కడకుఁ బోయినదో పండ్రెండేండ్లనుండి కనఁబడుటలేదు. ఇప్పుడు దాని మూలమున సంసారముగడచు సాధనము లేకున్నది. అది యున్నప్పుడు దానిమనోవృత్తితోఁ గొంతకాల మిబ్బందిలేకుండ నుండెడిది. ఈ పండ్రెండువత్సరములనుండియు పిల్లలతోఁ గటకటలాడి పోవుచున్నాను. మీ కేమైన దానిజాడ తెలిసినదా!

కాశీ—సరే! బాగుగనున్నది డోలు వచ్చి మద్దెలతో మొఱ్ఱ వెట్టినట్లున్నది. నాకును నట్టి కష్టమే సంభవించినది. కుఱ్ఱవానిని చదువు నిమిత్త మీ గ్రామములోఁ బ్రవేశ పెట్టితిని. వాఁడును మీపిల్లవలెఁ బండ్రెండేండ్లనుండియే కనఁబడుటలేదు. ఈ నిర్భాగ్యుఁడు చదువు, చట్టుబండలు లేదు సరిగదా, ఉన్నాఁడో, ఊడినాఁడో కూడ తెలియదు.

హరి—అయితే, బావగారూ! మనమాటలసందర్భము బట్టి చూడ నాకొక్కయనుమానము గలుగుచున్నది ఒకవేళ మనము వియ్యమంద లేదుగదా!

కాశీ—ఔను-నిజమే-సందేహ ముండదు. వా ళ్లొండొరులు పెండ్లిచేసికొన నిష్టపడినను మనము శుల్కమునకుఁ బట్టు పట్టి వారి పరస్పరప్రేమానుబంధ మెడఁబాపితిమి. తత్ఫలిత మిదియే. ఈ కన్యావరశుల్కము లున్నంత కాలము-తిరిగిస్వయంవరవివాహములుబయలు వెడలనియంత కాలము-దేశ మిట్లధోగతి పాలుగావలసినదే.

హరి — చచ్చినట్లు నోరుమూసికొని యూరకుండవలసినదే కాని, పైకిఁ జెప్పుకొనుటకు వీలు లేదు. చాలిఁక నడువుము.

కాశీ — నోరు మూయుదుము గాని, లోకము మూయుదుమా? రండాగర్భము రాజాంతఃపురమున నడఁకను దెలియును.

(ఇరువురు నిష్క్రమింతురు)

---

2 వ రంగము — శయనగృహము.

:o:

సర్వమంగళ ప్రవేశించును.

సర్వ — ఆహా! నాభాగ్య మేమని కొనియాడుదును!

చ. చక్కనివాఁడు, రూపగుణసంపదలందు మనోహరుండు, పే
రెక్కినకీర్తిశాలి, పరమేశ్వరభక్తుఁడు, శాంతమూర్తి, నె
మ్మక్కువఁ జూచువాఁడు, జనమాన్యుఁడు. నాహృదయేశుఁ డౌట, లే
దొక్కటి లోప మెయ్యెడ నహో! తొలినోము ఫలించెఁ బూర్ణమై.

ఇట్టి సకలసద్గుణశాలి యగు నామనోవల్లభునకు ద్విభార్యాయోగము పట్టెనని యాజ్యోస్యుఁడు చెప్పినప్పటినుండియు నాహృదయ మాందోళనము జెందుచున్నది. అదియే పునర్వివాహయోగ మైనచో నింత పరితపింపకుందును గదా! అకటా! ఒకవేళ నా జ్యోతిష్కుఁ డిట్లు చెప్పుటకు సంశయించి ద్విభార్యాయోగ మని మార్చి చెప్పలేదు గదా! ఏమైనను జేయఁగలిగిన దేమున్నది?

[బిల్వమంగళుఁడు ప్రవేశించును.]

సర్వ — (పీఠమునుండి లేచును.)

బిల్వ — దేవీ! నేఁడు తండ్రిగారు విద్యార్థులను బరీక్షించు చుండుటచే నింత తడ వైనది. కాని, నీ వదనపంకజ మట్లు వాఁడి యున్న దేమి కారణము?

సర్వ — మీ రాలసించి వచ్చుటయే.

బిల్వ — కాదు కాదు వేఱు కారణ ముండియుండును. అట్లే కానిమ్ము,

గీ. నీటితరంగలముక్కకు నీటు దక్కి
గాలితాకుకుఁ జంచరీకంబు లెడలి
మందువేసఁగిఘాకకు మలిన మయ్యె
సౌరభంబును జెడునొక్కొ! నీరజంబు.

సర్వ — (తనలో) ఆహా! నాథుఁడు నా మనోవైకల్య మెంతలో గ్రహియించెను!

బిల్వ — దేవీ! నీ వేమో దీర్ఘాలోచనము చేయుచుంటివి. నీ విచారకారణముం దెలిసికొనిన గాని నాహృదయము స్వస్థతఁ జెందదు.

సర్వ — నా మనస్సంకటమును మీ కడ నివేదింపక దాఁపఁ గల్గుదునా? కాని, యీఁడునా రింగితజ్ఞానశూన్య లనియధిక్షేపింతు రేమో యనిభయమగుచున్నది.

బిల్వ — ఎంతమాటాడితివి? నా యొద్దఁ జనవుగ నుండవలసిన దే కాని, భయమేటికి? సందేహింపక చెప్పుము.

సర్వ — ఈ నడుమ వచ్చిన జ్యోతిష్కుని మీరు చూచి యుండిరా?

బిల్వ — నేను జూడలేదు గాని, తండ్రిగారివలన వినియుంటిని. వారు మహాపండితులనియు, నాజాతకపత్రిముంగూడ చూచిరనియుఁ జెప్పిరి. ఏ మడుగుచుంటివి?

సర్వ—ము జేమియును లేదు. వారు చెప్పినఫల మేమో మీ వలన వినవలయునని.

బిల్వ— నా కేమియును దెలియదు. కాని, తెలిసికొనవలసి నంతయవసర మిప్పు డేమి వచ్చినది?

సర్వ—మన పరస్పరానురాగఫల మెట్లుండె నని చెప్పెనో విన వలయునని యడిగితిని.

బిల్వ—ఆతఁడు చెప్పున దేమి? నీకు మాత్రము దెలియకుండెనా?

చ. నిను నెడఁబాసి యొక్కెడను నిల్వఁగనోపదు నాదుమానసం
బనిశము సర్వమంగళ నిజాకృతి కన్నులఁ దాండవింప, నె
ప్పనికిని బోయిన న్మనసు పంతము వట్టి గతి న్మరల్చు, భా
మిని! యిఁక పెక్కు లేటికి? నిమేషము బాసి మనంగ నేర్తునే?

సర్వ—ఇప్పటివఱ కట్లే యున్నది. జీవితాంతమువఱకు నిట్లు నిరంతరాయముగ నుండునా, లేదా యనియే సంశయము గలుగుచున్నది.

బిల్వ—ఈ జనుఁడు నీ యధీనుఁడై యుండ నట్లేల జరుగకుండును? నీ యాజ్ఞచొప్పున మెలంగుట కంటె నాకుఁ బరమానందము కలదా?

సర్వ—నాథా! మీ సేవకురాలి నెంత మాటాడితిరి?

బిల్వ—హృదయేశ్వరీ! నీ వాజ్ఞాపించుటయును దప్పు గాదు; నే నట్లు మెలంగుటయును దప్పుగాదు. ఇటు వినుము.

చ. ఇరువురిభావ మొక్కటిగ నేర్పడి, యెల్ల గృహస్థధర్మముల్
గొరవడకుండఁ జల్పుచు, నకుంఠితకీర్తినికాయులై భువిన్

బరఁగెమనట్టిదంపతు లపారశుభస్థితు లొందునంచు సం
గరతలమందుఁ జెప్పె మును గవ్వడికిన్ హరి తత్త్వగీతముల్.

సర్వ—మీరు సెలవిచ్చిన దాంపత్యధర్మములు నీతిదాయకంబులే యగును. కాని, యిద్దరుభార్య లున్నపురుషుం డట్టిధర్మమార్గాను వర్తుఁడు కాఁగలఁడా?

బిల్వ—ఏకపత్నీవ్రతస్థుఁ డగునాతఁడే ధర్మస్వరూపుఁ డనియు, కర్మబద్ధుఁ డనియు, ప్రేమైకనిదానుఁ డనియు, పురుషుఁ డనియుఁ జెప్పనగును. తద్భిన్నుఁడు మృగప్రాయుఁడనియే నా యభిప్రాయము. దేవీ! ఈ యప్రస్తుతప్రసంగ మేమిటికో నాకు బోధపడుట లేదు.

సర్వ—అప్రస్తుతము గాదు. ప్రస్తుతమునే యుపక్రమించుచుంటి నిటు వినుఁడు. నేను గతదివసమున దేవతామందిరములో గౌరీపూజం జేయఁబోవుసమయమున జ్యోతిష్కుఁడు మీ జాతకపత్త్రికం జూచి ద్విభార్యాయోగ మున్నదని మామగారితోఁ జెప్పియుండెను. ఇదియే నా విచారకారణము.

బిల్వ—ఓసి వెఱ్ఱిదానా!

గీ. జోసి సెప్పినఫలములు బోసియాట
కత్తె చూపెడు మర్యాద కలియుగమున
పొట్టకూటికి గతిలేని పుంత గాని
వాసి తెచ్చునె? యీ మేడిపండువృత్తి.

అట్లనుట జ్యోతిష్కులలో పండితుఁడును, వెలయాండ్రిలో గుణవంతురాలును లేకుందు రనికాదు. నూటికి, కోటికి, నుండిన నుండవచ్చునేమో! శాస్త్రజ్ఞానము లేనివానిచే జాతకఫలములఁ జెప్పించుకొనుటకంటె సోదె జెప్పించుకొనుట సమంజసము.

సర్వ—పంచాంగము లబద్ధము లైనను, నక్షత్రము లబద్ధము లగునా ?

బిల్వ చక్కగ వక్కాణించితివి. పంచాంగము లబద్ధములే యైనచో, పాండిత్యములు నబద్ధములే. నక్షత్రము లబద్ధములే కానిచో, శాస్త్రములు నబద్ధములు కావు.

సర్వ—మీరు వచించిన ట్లా జ్యోతిష్కుడు సోదెగాడు కాడనియు, మహావిద్వాంసు డనియు మామగారివలన వినియుంటిని.

బిల్వ—అయినఁ గావచ్చును. నేను నట్లే వినియుంటిని.

సర్వ—ఈతఁడు చెప్పినఫలమే యథార్థ మైనచో నప్పుడు మీరు నాపైఁ బ్రేమ నిలుచునా?

బిల్వ—అబ్బా! దీని కొఱ కెంత ద్రవిడప్రాణాయామము జేసితివి! ఇదియే జాతకములం జూపించికొనుటవలన సంభవించు నష్టము. ముం దెన్నఁడో రాజయోగము వచ్చునని విఱ్ఱవీఁగుటయును, దరిద్రయోగము వచ్చునని విచారించుటయునా? ఆ శాస్త్ర మిందు నిమిత్తమే పుట్టఁబడినదా? కాదు కాదు. మానవజీవితముయొక్క నాల్గవస్థలలో మూఁడువంతులు సంసారమున గడపి తక్కినదశాశేషము పరోక్షజ్ఞానసంపాదనమున కుపయోగింపవలయునని శాస్త్రకారుల యభిప్రాయము. కావున, నాయుఃప్రమాణముం దెలిసికొనుటకే శాస్త్రము పుట్టఁబడినది. ఐహికసుఖదుఃఖాదులు ప్రారబ్ధానుసరణముగ ననుభవింపవలసినదే గాని, త్రోసిపుచ్చుటకు సాధ్యము గాదు. చక్రవర్తి యైనను కర్మసూత్రమునకు బద్ధుఁడై యుండవలసినదే.

సర్వ—ప్రాణప్రియా! సర్వజ్ఞు లగు మీ కడ మాటాడఁ గల్గుదునా?

బిల్వ — దేవీ! నే నిప్పటి కొకవేళ సర్వజ్ఞుఁడనే కావచ్చును. కాలకర్మనశమున ముం దెట్టి వింతమార్పులు నాకుఁ గలుగనున్నవో నేను మాత్ర మేమి చెప్పఁగల్గుదును? ఎచట పుట్టితిని—ఎచట పెరుఁగుచుంటిని—

(తెరలో) నాయనా! బిల్వమంగళా!

బిల్వ — (తుళ్ళిపడి) దేవీ! నాయనగారు వచ్చుచున్నారు. నీవు లేనిపోనిసంశయములు మనసున బెట్టుకొని కలత నొందక గృహకృత్యములనిర్వర్తింప లోని కరుగుము.

సర్వ — మహాభాగ్యము. (బిల్వమంగళునకు నమస్కరించి నిష్క్రమించును.)

[దామోదరపండితుఁడు ప్రవేశించును.]

బిల్వ — నాయనగారూ! కుమారుఁడు నమస్కరింపుచున్నాఁడు.

[నమస్కరించును.]

దామో — చిరాయు రస్తు. (కూరుచుండి) నాయనా! ఇటు నా దగ్గరగఁ గూరుచుండుము.

బిల్వ — (కూర్చుండి) నాయనగారూ! ఇట్లసమయమున దయ చేసి రేమి?

దామో — (నవ్వుచు) అబ్బాయీ! భార్యాభర్త లున్నతావునకు సమయముం దెలిసికొనకుండవచ్చుట తప్పిదమే. కాని, నాహృదయోత్సాహము బట్టఁజాలకయును, నీతోఁ గొన్నివిషయములు ముచ్చటింపవలసియును రావలసివచ్చినది.

బిల్వ — (దోసి లొగ్గి) మహాప్రసాదము.

దామో —

చ. కలరు సమస్తశాస్త్రము లఖండముగాఁ దుదముట్ట నేర్చి, రా
జులకడ నెత్తుబత్తెముల జుట్టెడువారు, మహాసభాస్థలిన్

బిలువని పేరఁటంబుగాఁ బరికారము కాశియందే మరణించి సలిపెడివారు, పుత్ర! నిను బలె నీ విప్పు డట్టి యడ్డంకులను

బిల్వ — తండ్రీ! ఇది యంతయును దమాశీష మందే గడ వమును, నాశీర్వచనసామర్థ్యముం గాక వే ఱేమున్నది? దీనికెదురు. యసాక్షము లగుతా మిట్లు నన్ను స్తుతిపాత్రుని జేయ శ్రేయోదిం సంభవింపదా?

దామో — వత్సా! యుక్తియుక్తముగఁ జెప్పితివి. నా యానం దము హృదయమునఁ బట్టఁజాలక వెల్లివిరిసి నన్నిట్లు ప్రేరేపించినది.

సీ. పున్నామనరకాబ్ధి మున్గి యుక్కుచునున్న
తండ్రినిఁ దరిఁజేర్పుతరణి, కొడుకు
భవబంధములఁ జిక్కి పలవించి కృశియించు
పితను ముక్తునిజేయు ప్రెగడ, కొడుకు
అతిథిపూజానర్హుఁ డై వెత దిగులొందు
జనకుఁ గర్హుంజేయుచరువు, కొడుకు
అనపత్యదుఃఖాంధుఁ డై పరగతిఁ బాయు
తాతను గడతేర్చునూత, కొడుకు
అట్టి యాత్మజుఁ గనులార నరయుకంటె
తనయుపల్కులు చెవులార వినుటకంటె
పుత్రునాశ్లేషసౌఖ్యంబు బొందుకంటె
ఘనతరానంద మింక వేఱు కలదె భువిని?

బిల్వ — తండ్రీ! మీరు సెలవిచ్చిన దంతయు స్వభావసిద్ధమే గాని, యిం దతిశయోక్తిగఁ జెప్పుట కేమున్నది? పుత్రుల నెత్తి పెంచి పెద్దవారలఁ జేసి విద్యాబుద్ధులఁ గరపి సిరిసంపదలఁ గూర్చిన తల్లిదండ్రులయెడఁ జూపవలసినకృతజ్ఞత యదియే కదా!

బిల్వ — దేవీ! నే నిప్పటి కొకవేళ [illegible] కంటెఁ బెంచికొనినవా కాలకర్మవశమున ముం దెట్టి విం[illegible] సహజము. కావున, నా యానం నేను మాత్ర మేమి [illegible]ంది. అదియునుంగాక, దత్తపుత్రు లత్తకుం గుచుంటిని—[illegible]మాన్యమై యున్నను దైవము నాకు మాత్రి మట్టివ
[illegible]త్రిశోకము దరి రానీయక సుగుణరాసి వగునిన్ను బ్రిసాదించె నని యువ్విళ్లూరుచుంటిని. అట్లే చిరంజీవివై యుందువు గాక!

బిల్వ—మహాప్రిసాదము. నా కాజ్ఞాపించున దేమో కలదని సెలవిచ్చియుండి రద్దాని న్వినఁగోరుచుంటిని.

దామో—నాయనా! నే జెప్పఁబోవునవి నా కడసారి వాక్కులే. వినుము.

చ. వయసు గతించి వార్ధకము వచ్చుచునుండెఁ గ్రమక్రిమంబుగ౯
బయనము దప్పదయ్యె భవబంధములం దొలఁగించి, యెల్ల నీ
పయి వహియించి నన్ను నిరపాయతఁ గాశికిఁ జేర్పుమింక, ని
ర్భయముగ నింత కాల మెద పైఁ జెయి చేర్చుక నిద్రవోయితి౯.

బిల్వ—నాయనగారూ! మీ యాజ్ఞాప్రికారము సంసారభార మింతటినుండి నాపైఁ బెట్టికొందును. కాని, నేను సంసారము జక్కదిద్దుకొనుటయు, మీరు పై నుండి చూచుచుండుటయు నుభయులకు నానందదాయకము గదా, యింతలో కాశి కేగుట కంత తొందరేల! దీనికై మీ రాడిన యమంగళవాక్యము నాహృదయమును మిగుల బాధించుచున్నది.

దామో—పుట్టినవాఁ డెన్నఁటికిని గిట్టకుండునా? పుత్రిలు పితృకర్మను బెండ్లివలె భావింపవలసినదే; విచారింపకుము. నాకైనను నైహికేచ్ఛ లన్నియు నశియించినవి. ఇంక పరోక్షజ్ఞానముం బడసి మోక్షమార్గముం జూచుకొనుటయే వివేకము. మఱియును "కాశ్యాం

తేమరణాన్ముక్తిః" అను నార్యోక్తి ప్రకారము కాశియందే మరణించి ముక్తింబొందుట పరమార్థము. కావున, నీ విప్పు డెట్టి యడ్డంకులను జెప్పక సంతోషపూర్వకముగ న న్ననిపినచో జీవితశేష మందో గడ పుచు నవసానదివస మగుపౌషశుద్ధసప్తమీ దివసమున నీకై యెదురు చూచుచుందును. నాఁటి కక్కడకు వచ్చి యుత్తరక్రియల నిర్వర్తింపుము. మఱొకమాట—ఎవ రేయేశాస్త్ర మభ్యసింపవచ్చినను, జాతి లింగభేదములు పాటింపక, వారి కా యా శాస్త్రము లుపదేశింపుచు నీ పాండిత్యమునకు వన్నె దెచ్చికొని, కీర్తిం బొందుదువు గాక! అదియే శాశ్వత మైనది.

బిల్వ—(కన్నీరువిడచును.)

దామో—విచారింపకుము. ఇంతవఱ కెట్టి యమంగళము లును నా చెవిని బడకుండ గడచిపోయినది. ఇఁక ముం దెట్టి యవాక్యములు, నపకీర్తులు వినవలసి వచ్చునో యెవ్వరు చెప్పఁగలరు? కాల మొక్కతీరున నుండునా? కావున, నా యావదాస్తికిని సర్వస్వాధికారవతి వై యొసంగెదను రమ్ము.

బిల్వ—చిత్తము. మీయాజ్ఞ శిరసా వహించితిని.

[ఇరువురు నిష్క్రమింతురు.]

రంగము—ధనరాజుగృహము.

ధనరాజు ప్రవేశించును.

ధన—అమ్మాయీ! చింతామణీ! ఏమి చేయుచున్నావే? అన్నా! నా మాట కొంచె మైనను జెవిని బెట్టవేమి కర్మమే? జపములు, తపములు, వ్రతములు—ఆహాహా! ఇ దేమో నా కయోమయ

ముగ నున్నదిగాని, దారి తెన్ను కనఁబడుటలేదు. నేననుచున్న కొలఁదియును, దానిచేష్ట లది మానక నానాఁటికి పేట్రేఁగిపోవుచున్నది. ఏమనుటకును నోరు రాకున్నది. ఏ మనఁగల్గుదును? నాపైఁ బ్రేమ లేకుండెనా? కన్నతల్లినికంటె నెక్కుడుగఁ బ్రేమించుచున్నది. అజ్ఞానురాలా? కాదు-విద్యావతి. అయ్యో! సానికొంపకు సాలగ్రామము దాఁపురించినదికదా! ఈ గుణలక్షణములఁ బట్టి యోఁజింపఁగ సత్కులసంభవ యని సంశయము గలుగుచున్నది. పోనిమ్మెప్పటికైనను బెంచిన విశ్వాస మైనఁ జూపకుండునా?

[చింతామణి ప్రవేశించును.]

చింతా — అమ్మా! ఈ గురువునొద్ద నే నింకఁ జదువుకొనను.

ధన — ఏమమ్మా! ఎందుచేత? ఆతఁడు మహాభాగ్యవంతుఁ డట్లనఁగూడదు.

చింతా — భాగ్యవంతుఁ డైనఁ గావచ్చును గాని, విద్యావంతుఁడు మాత్రము కాఁడు.

ధన — సరిసరి! గురువునకే పంగనామము పెట్టుచుంటివా? సర్వజ్ఞుఁ డగుగోపాలశర్మ నీ కింత తేలికగఁ గనఁబడుచున్నాఁడా?

చింతా — సర్వజ్ఞుఁ డైనచో, సార్వభౌమాస్థానపీఠము నే యలంకరించును గాని, సానివాడలో గురుత్వ మెందులకుఁ జేయును?

ధన — ఆతనికడ నున్నయజ్ఞాన మేమి? నీకు బోధ యగునట్లు చెప్పలేకుండెనా; లేక, చెప్పుట కిష్టములేక కృత్రిమబోధనము సేయుచుండెనా?

చింతా — తాను నేర్చినంతవఱకుఁ జెప్పినాఁడు. పైని జెప్పుటకు శక్తిచాలక గుట్టునకుఁ గట్టువడి పిష్టపేషణన్యాయముగ పాడినదే పాడుచు, చెప్పినదే చెప్పుచుఁ గాలక్షేపము సేయనారంభించెను. అది

యనుటంగాక, విద్వల్లక్షణ మాతనియం దొక్కటియును జూపట్టదు. అన్నియు నవలక్షణములే.

[తెరలో మంగళవాద్యములు.]

చింతా——అమ్మా! మనవీధి వెంట నుత్సవము వెడలుచున్నది చూచివచ్చెద నుండవే! [నిష్క్రమించును.]

ధన——అయ్యయ్యో! వచ్చినసరసుల నందఱ నిట్లే చెదరఁ గొట్టినచో కులవృత్తి కూలిపోవునుగదా! గోపాలశర్మ కోటీశ్వరుఁడు గాకున్నను, విటులఁ దెచ్చుటలో వివేకశాలి-చదువు సంధ్యలు చట్టు బండలైనను, తార్పుడువృత్తికిఁ దగినబంటు-ఇట్టివానిని జేతులార విడుచు టెట్లు? పాపము! బిక్కమొగము వైచికొని వచ్చుచున్నాఁడు.

[గోపాలశర్మ ప్రవేశించును.]

గోపా——(తనలో) ఆహా! నా కెంత యాశాభంగ మైపోయినది!

సీ. చింతామణికి విద్య చెప్పునంతటిభాగ్య
మబ్బెనంచును మది నుబ్బుచుంటి
పాఠములో్బోధించు పట్టున డగ్గఱఁ
గూర్చుండునని యెంతొ కులుకుచుంటి
గురుగౌరవంబున గుసుమకోమలి యిచ్చు
పీడెంబు గొని విఱ్ఱవీగుచుంటి
అలయిక గానున్న యప్పుడప్పుడు దాని
పఱవుపైఁ బన్నుండి మురియుచుంటి
అన్నియాశలు నేటితో నంత మొందె
చల్లఁబడెఁ గాళ్ళు, దేహంబు సడలఁజొచ్చె
దిక్కు లేదింక; కేల్మోడ్చి, దేవులాడి,
కోర్కె లీఁడేర బల్మిమిని గురుఁడ నౌదు.

అకటా! నా జీవిత మిప్పటికి రెండుదశలు గడచి మూడవది జరుగుచున్నది. మొదట, కమలాస్నేహఫలమును గాలసర్పము మ్రింగి వైచినది. తరువాత, భవానీమోహపాశము మాతంగకృపాణముచే ముక్కలై పోయినది. ఇఁక మూడవదగు చింతామణీమనశ్చంచరీక మేకుసుమమున వ్రాలనున్నదో! ఇఁక లాభము లేదు. మరణమే శరణ్యము. హా! దైవసంకల్పము!

ధన—వగకాఁడా! క్రొత్త పెండ్లికొడుకువలె నడుగులు లెక్క పెట్టుచు వచ్చుచుంటివేమి?

గోపా—నేఁడు చింతామణి "చదువక్కఱలే" దని నాపై నట్లు రొనరొన లాడుచుండుటకుఁ గారణమేమో నీకుఁ దెలియునా?

ధన—ఇదియా కారణము! చెప్పెదను వినుము. సుబ్బిసెట్టి చంద్రహారము, కట్టుకాసుల పేరును దెచ్చి యిచ్చెననియు, మీ రేమియుఁ జేయించుటలేదనియు నాతో నప్పుడప్పుడు చెప్పుచువచ్చినది. అది మనసున రగులుచుండెఁ గాఁబోలు! కుట్టితన మగుటచే నెవరిసాహస మెట్టిదో దాని కింకను దెలియకున్నది.

గోపా—(తనలో) అవును. దానికి డబ్బిచ్చువాఁడే సరసుఁడు గాని, విటుఁడు పండితుఁడైన నేమి, మహారాజైన నేమి? (ప్రకా) ప్రియురాలా!

ఉ. సెట్టిని మాటిమాటికి విశేషముగా నుతియించుచుందు, వె
ప్పట్టున నాకు నీఁ డతఁడు? పాఠము సెప్పెనె, పేరు దెచ్చెనే!
కొట్టున నుప్పు మిర్చియును గొల్చుచుఁ దప్పుడు లెక్కవెట్టువాఁ
డెట్టుల నీకు నచ్చె నిటు లెన్నఁడు బల్కకు మింక మీఁదటన్.

ధన—

చ. సరిసరి; యెంతమాట! బహు చక్కఁగఁ బల్కితి రాటకత్తెకున్
గురుఁ డన నొక్కగౌరవము, గోమటి యన్న నగౌరవంబునున్
ధరఁ గలదయ్యె! జాతి మత ధర్మము లెంచిన వృత్తి సాగునే?
సిరు లెవఁ డిచ్చునో, యతఁడె శీర్షముదన్న మగండు వేశ్యకున్.

గోపా—(తనలో) ఓహో! రంగము చెడునట్లున్నది. (ప్రకా) ప్రియా! నేఁ జెప్పిన దొక్కటియును, నీ వర్థము జేసికొనినదిమఱొక్కటి యును. చింతామణి కలంకారములుసేయింప నాతఁ డొక్కఁడే సమర్థుఁడా? లోకమున బెక్కురుధనవంతు లుండవచ్చునని నాయభి ప్రాయము.

[చింతామణి వేగముగఁ బ్రవేశించి]

చింతా—అమ్మా! ఎవ్వరో బిల్వమంగళమూర్తియఁట! తండ్రి గారిని కాశీయాత్రకుఁ బంపునిమిత్తము మనవీథి నుత్సవముతో నూరే గుచుఁ బొలిమేరవఱకును సాగనంపఁ బోయెనమ్మా! ఆ దివ్యమంగళ మూర్తి యెంతసుందరుఁడే! అందులకుఁదోడు మహాపండితుఁ డని కూడ వినియుంటిని. ఆతనికడ విద్య నభ్యసించిన బాగుండును.

ధన—అబ్బో! వారు పండితులేగాక, ధనవంతులు కూడ నఁట! అందువలన నెన్నఁడును, నెన్ని యుత్సవములు జరుగుచున్నను గృహాము వీడి యీవలకు రారఁట! అట్టిమహనీయులకడఁ జదువుకొన నీ కెట్లు లభ్య మగును? వారు మనయిండ్లకు రాసంశయింతురు.

చిం—పోనిమ్ము; నేనే యక్కడకుఁ బోవుదును.

ధన—వారికాఁపుర మగ్రహారము. దినదిన మంతదూర మె ట్లేగిరాఁగలవు? ఇంత కర్మ మేమి వచ్చినది? జీతభత్యములు లేనిగురు వీతఁ డుండ, మఱొక్క గురు నాశ్రయింప నేల? ఇంతకును నోరు దెఱచి యడిగిన వా రేమనునో!

గోపా—(తనలో) దీనికి నాయందు సంపూర్ణాభిమానము కలదు. బాగుగ నుపక్రమించినది.

చింతా—నీ వెన్ని చెప్పినను నా కీతనియొద్దఁ జదువుకొన నిష్టము లేదు.

గోపా—(తనలో) ఇఁక దీని తిక్క తిరుగునట్లు లేదు. మఱొక దారి త్రొక్కి చూచెదను. (ప్రకా) చింతామణీ! నీకు బిల్వమంగళ మూర్తియొద్ద విద్య నభ్యసింపఁ గుతూహలము సంపూర్ణముగఁ గలదా ?

చింతా—(ఊరకుండును.)

ధన—అ దేమి మూకతనమే ? ఏమో యడుగుచున్నారు; సమాధానము చెప్పవేమి ?

చింతా—నీవే చెప్పవచ్చును.

ధన—చదువుకొనుదానవు నీవు గాని, నేను గాను. (గోపాల శర్మతో) చూచితిరా యీ పట్టు! నేఁ జెప్పినదే కారణము.

గోపా—(తనలో) అకటా! నే నున్నయవస్థలో దీని కే మర్పింపఁగలను ? ఇంత కాలమునుండియు గురుదక్షిణాపూర్వకముగ నా యభీష్ట మీడేర్చుకొనఁ దలఁచితిని. కాని, నేఁటితో నట్టి యాశ భగ్న మైపోయినది. ఈ సుందరాంగికి బిల్వమంగళమూర్తికడ విద్య నభ్యసింపఁ గుతూలం బొడముటచే నా యాశాబీజము తిరిగి మొలకెత్తుచున్నది. (ప్రకా) చింతామణీ! బిల్వమంగళమూర్తి నా కాబాల్య మిత్రుఁడు; ఆతఁడును, నేనును, నొక్కయొజ్జకడనే విద్య నేర్చితిమి. నీ కిష్టమున్న నే నాతని నొప్పింపఁగలను.

చింతా—మీ యనుగ్రహమున్న జదువుకొందును.

గోపా—నీ వే మాజ్ఞాపించినను జేయుటకు సర్వసిద్ధముగ నుండగ, సంశయ మెందులకు? నే నాతనికడ కిదె పోయి వచ్చెదను. (నడచుచు తనలో) దామోదరపండితులు పెంచికొనిరనియే వింటినిగాని యెన్నఁ డాతనిని జూచియుండలేదు. నేనును, సుందరుఁడును జదువుకొను దినములలోఁ దా నేపుత్త్రవానిని బెంచికొనునో, ఇంటి పే రేమో, తండ్రి పే రేమో, వాసస్థల మేమో, మా కొక్కనాఁడు నుపాధ్యాయులు చెప్పియుండలేదు. ఇప్పుడాతని నేమిషమున సందర్శింతును? దాని కేమి; ఎట్లో చూడవచ్చును. ఇంత సన్నాహమును జేసికొని వెళ్ళిన పిదప గణికకు విద్యగఱపుట కంగీకరించునో లేదో తెలియకున్నది. కానిమ్ము; దైవముపై భారముంచి ప్రయత్నించి చూచెదను.

[నిష్క్రమించును.]

(తెరలో) ధనరాజా!

ధన—(తనలో) అదిగో! సెట్టి వచ్చుచున్నాఁడు. దీని నెదుటఁ బెట్టుకొని యాతనితో మాటాడరాదు. (ప్ర) అమ్మాయీ! నీవు లోనికేగి యన్నప్ప నిటు రమ్మని చెప్పుము.

చింతా—అట్లేనమ్మా! (నిష్క్రమించును.)

ధన—సెట్టిగారూ! దయచేయుండి! సంకోచించుచున్నా రేమి?

సుబ్బి—(ప్రవేశించి) క్రొత్తసరసు లెవ్వరో వచ్చిరని సంశయించుచున్నాను.

ధన—మీ కంటె నా కధికు లెవ్వ రున్నారు?

సుబ్బి—కాపుననే, యొక సరకుఁ జూపి, యింకొక సర కిచ్చితివి.

ధన—అది యంతయు సెట్టిగారి సహవాసదోషమే గాని, మఱొకటి కాదు. దుకాణముమీఁదితళుకుసరకును మచ్చు జూపి, కొట్టులోని తీసివేతసరకు నిచ్చుట మీరు నేర్పినదే.

సుబ్బి—అడవిలో పెద్దపు లెంతలోకువ్రో, ఊళ్లో కోమటి యంత లోకువ. నీ వ్యవహారము మా వ్యవహారమును మించిపోయినది. చెప్పికొన్న చో సిగ్గు. కిలవాణి యింట్లో కన్నెఱిక మేర్పాటుచేసితి నని చెప్పి, యన్నప్ప కాఁడువేషము వేసి పంపెదవా? నా కాకొజ్జా తోడనా సరసము!

ధన—(నవ్వును.)

సుబ్బి—నీవు నవ్వుచుంటివిగాని, నాకు మాత్రి మేడ్పు వచ్చుచున్నదినుమా! అప లాడంగితొత్తుకొడుకు. దానికిఁబోడు మా కిద్దఱికును జుక్క యెదురు.

[అన్నప్ప ప్రవేశించును.]

అన్న—ఇదిగో! నా సరసుఁడు వచ్చినాఁడే?

సుబ్బి—నీ సరసము మండినట్టే యున్నది. కఱచెదవా?

అన్న—గిల్లినప్పుడు కఱవకుందునా? అంతవఱకు సంతోషింపవలసినదే. ఇంకను నీ యదృష్టము బాగున్నది. లేకున్న, గొంతుముడి తెగఁగొఱికియుందును.

ధన—(నవ్వును.)

సుబ్బి—నీ బ్రతు కంతే.

అన్న—ఓహో! సానివాడలో నిట్టిసరసుఁ డున్నప్పుడు నా బ్రతుకున కేమి లోపము!

సుబ్బి—ధనరాజూ! నవ్వుటయేనా, వీనినోరు మూయించెదవా?

ధన—అన్నప్పా! నీ వావలకు వెళ్ళెదవా, లేదా! ఊరకున్న కొలఁదియును బేటెత్తుచున్నావే! చాలుఁజాలు! ఆ వామనమూర్తి గాఁడికి నీకే సరిపోయినది.

సుబ్బి—(చంకలు కొట్టుకొనును.)

అన్న—నీ పొగరణఁచెద నుండుము. నిన్నల్లరి చేయకున్న నా పేరున బిలువకుము. (నిష్క్రమించును.)

ధన—సెట్టిగారూ! అమ్మాయి మిమ్ములను బరిహాసము జేయవలయు నని యట్లు చేసినది. కోప ముంచికొనకుఁడు.

సుబ్బి—(కన్నులు చిగిలించి నవ్వుచు) అబ్బో! అబ్బో! వేళాకోళమే! మన సంగతి తెలిసినదన్నమాటే!

ధన—అమ్మాయి కొక్క కోర్కె యున్నదఁట! అది తీరునో, లేదో యని సంశయించుచున్నది.

సుబ్బి—(తనలో) ఇదేమి దేవుఁడా! మరల నేమైనఁ జేయించుమనునుగాఁబోలు! ఇప్పటికిఁ గొంప దోఁచుటయేగాని, కొంగైనఁ దగిలింప లేదు. అట్లయినను గొంతభ్రమ తీరియుండును.

ధన—సెట్టిగారి కాలోచనలోఁ బడినట్టున్నది.

సుబ్బి—అబ్బే! నవ్వొక్కవగుటచే దెక్కు పట్టినది. నీవు చెప్పవలసిన దేమో చెప్పుము; వినుచున్నాను.

ధన—సెట్టిగారు మాటిమాటికి నింటికి వెళ్ళకుండ సర్వదా, యిల్లరికపుటల్లునివలె నిక్కడనున్న బాగుండునని దాని కభిలాషముగ నున్నది.

సుబ్బి—(చంకలు కొట్టుకొని) ఇంతేనా? ఇంతకంటెనా? నేఁడే చింతామణిపేర నా యావదాస్తియునుకూడ వ్రాసియిచ్చెదను రమ్ము.

ధన—(తనలో) ఈతని కింతతో భరతవాక్యము చెప్పవచ్చును. [నిష్క్రమింతురు.]

శ్రీకృష్ణలీలాషకము.

చతుర్థాంకము.

మొదటిరంగము.

[మాధవుఁడు, సుబ్బిగాఁడు ప్రవేశము.]

సుబ్బి—మెల్లిగా కబుర్లు సెపుతూ, యీ కోట్లోకి లాక్కొచ్చినా వందు కేంటారి! కొడ్తా వేంటి?

మాధ—కొడ్తానా, దుమ్ము లేరగమొడుత్తానా?

సుబ్బి—ఎందు కేంటి! నీ యబ్బ సొమ్మెట్టినా పంగ్రొ?

మాధ—ఇంక గడుద్దనం సెయ్యాక, నా మా టినుకుండి, నా బాగ మెట్టు.

సుబ్బి—ఓ రబ్బో! ఇదంటారోయ్! తెల్సింది. వెట్టుతో వెట్టేడు సొమ్మెట్టుకుపోయి, నీ కింకా బాగం గావాలా? ఈపా లడిగినావంటే, ఆ కుట్రోడికినాగ బాగ మెడ్తానన్నమాటే.

మాధ—నీ బెదిరింపులకు సావటానికి బ్యాపనబొట్టెడు కాఁడు. ఈడు మాదవుడుగోడని తెల్సుకో. మాదవుడుగోడి తమాసా యెఱుఁగుదువా? మరిడిజాడ్డమంత మనిసి. ముడిసీబుగారితో సెప్పి ములుకు లిరగ్గొట్టింతానన్నమాట! ఎందుకొచ్చినబాద! నా మాటిని, బాగ మెట్టు.

సుబ్బి—అత్తమాన్ను బాగం బాగ మంటా వేఁటో! సచ్చినోడు నీ బాగం; సరుకులన్ని నా బాగం—ఇంకా బాగ మేంటి.

మాధ—నీ కెంతూకుందిరా! ఈ దారి నొత్తన్నావా? ఇంకే; సాలుసాలు. సచ్చినోణ్ణి నన్నసన్నంగా, అయ్యగోరింటికా డడె య్యమని యిప్పుడు నా బాగ మంటావా?

సుబ్బి—నీ కిట్టమై ఒట్టుకుపోనావా నేదా; ఆ మాట సెప్పు మఱి.

మాధ—ఈ యవారం పదిమందిలోకెత్తే పరువు పోద్దిసుమా? నా మాటిని గడుద్దనంమాటలు సెప్పకి పంచుగుందారి పద.

సుబ్బి—అయితే నీ వట్టుకుపోయినసచ్చినోణ్ణి నీవు తీసుకురా; నే నట్టుకుపోయిన సొమ్ములు నే నొట్టుకొత్తాను. అప్పుడు చమంగా పంచుగుందారి.

మాధ—ఇప్పుడా సచ్చినోడెల్లా గొత్తాడు? అయ్యగోరి కదు లెత్తినాదికామో లిల్లిడిసే పోనాడు.

సుబ్బి—అయితే నీకు బాగం నేదన్నమాటే.

మాధ—ఎందుకు నేదు? ఈ తగు వెంకడితో సెపుదారి పద; యేం సెపుతాడో!

సుబ్బి—ఆడిదగ్గిరికి రానానికి నా కవసరం నేదు. నీ దిక్కున్నసోట సెప్పుకో.

మాధ—నా దిక్కున్నసోటే సెప్తాను; రా! [చేయి పట్టి లాగికొనిపోవును.]

ఇద్దఱు నిష్క్రమింతురు.

రెండవరంగము.

ఉద్యానగృహము.

(బిల్వమంగళుఁడు, సర్వమంగళ ప్రవేశింతురు)

బిల్వ — దేవీ! సంసారభార మింత కాలమునుండియుఁ దండ్రిగారి పై నుండుటచేఁ గష్టవిస్తరము లేమియుఁ దెలియలేదుగాని యిప్పుడు నన్ను మిక్కిలి యలయించుచున్నవి సుమా!

చ. జనకులు దస్తు, శిస్తు పరితిసాలునఁ జక్కఁగ నిర్వహింపుచున్
దనుపుచు నర్థికోటి వరదానములన్, మొగసాల నున్నభూ
జనుల వివాదము ల్గని నుసంగుచు నెల్ల భరంబుఁ దామె గై
కొని, నను రాజపుత్రు గతిఁ గోమలలీలలఁ బెంచెఁ బ్రేమతోన్.

సర్వ — నాథా! మీరే మాగర్భశ్రీమంతులు. కొంతకాలమై నను దండ్రిగారినీడను సుఖించితిరి. నాకు మాత్రము మత్తగారి యొద్ద నుండు నానందభాగ్యము కలుగలేదు గదా!

బిల్వ — అతివా! నే నాగర్భశ్రీమంతుఁడననియా నీ తలంపు! కాదు కాదు. నా పడినపాట్లు భగవంతున కెఱుక. నా యట్టికష్టజన్ముఁడు మానవసృష్టి నెందును గలుగఁబోఁడు. నా జీవితచరిత్రము విన్న నీ వచ్చెరువొందక మానవు. సంగ్రహముగఁ జెప్పెద వినుము.

ఉ. పుట్టితి వాసుదేవునకుఁ బుత్రుఁడనై తొలుదొల్త, నాదటన్
గిట్టె మదంబ యొక్క కలికిం గని, నాకుఁ బదేండ్లురాకమున్
గట్టికొనె న్మఱొక్కతను గాలము మీఱిన నాదుతండ్రి, పై
నెట్టులఁ దెల్పువాఁడ, నతిహేయము, పాపము, ఘోరకృత్యమున్

సర్వ — (ఆతురముతో) నాథా! ఘోర మేమి? మారుతల్లి విషప్రయోగముం జేసెనా యేమి?

బిల్వ — అట్లే యైనచో నా జన్మమునకుఁ గష్టము లనునవియే లేకుండును. కష్టానుభవము వేఱురీతి నుండ నట్లేల జరుగును? సాంతముగఁ జెప్పెద వినుము.

ఆ. తండ్రి యూరలేని తఱి నిరీక్షించి, స
వ్రతికమూలచేత నొంపఁదలఁచి
మారుతల్లి ప్రేమ మాన్యమ్మునకుఁ బంప
మాయఁ దెలియలేక మసలినాఁడ.

సర్వ — ఆహా! మీ రాగర్భశ్రీమంతు లనియే యనకొనుచుంటిని గాని, యింత చిత్రచరిత్రము కలదని యెఱుఁగను గదా! నాథా! నా కింతకాలమునుండియు నేల చెప్పక దాఁచితిరి? తరువాత తరువాత?

బిల్వ — ఆ స్థితిగతులు తలంచుకొన్న నాకుఁ బట్టరానిదుఃఖము పొంగి పరలోకవాసిని యైనమాతృదేవత జ్ఞప్తికి వచ్చును. అబ్బా! తిరిగి నే నిప్పుడచ్చోట నా కష్టదశ నున్నట్లు బాధ నొందుచుంటిని. అకటా! దైవచిత్రము!

సర్వ — అయ్యో! ఎంత యవివేకురాలను! మీ కిప్పుడు లేనిపోనిమనస్సంక్షోభముం దెచ్చిపెట్టితిని గదా!

బిల్వ — దేవీ! ఇఁక ముందు చెప్పఁబోవువృత్తాంత మానందదాయకమై, యీమనోవ్యథం బోనణచు నిటు వినుము.

చ. పొలమున కేఁగి వచ్చుతఱి పోటరిమాలఁడు పత్నిఁ గూడి, వి
హ్వలగతి తోఁప నడ్డువడి వందన మంచు, దయాంతరంగుఁడై
కల తెఱఁగెల్లఁ జెప్పి, నను గాచెను మృత్యుముఖంబునుండి యో
చెలి! యిది యెల్ల మాతి దగు చిత్తవిశుద్ధియుఁగద్దు చల్వయుఁ

సర్వ — ఆహా! మాతి పంచమకులసంజాతయైనను, నెంతపూజ్యురాలు! ఆమహామాతనామాక్షరములు సువర్ణాంకితములై యాచంద్రతారార్కములుగ వెలయుఁగాక! నాథా! తరువాత నేమి జరగినది?

బిల్వ—పిదప నా కెందు బోవుటకుం గతి దోఁపక మద్విద్యాగురువు లగునీదామోదరపండితులకు నా దుర్దశం దెలుప వచ్చితిని. అందుపై వీ రనపత్యులగుకతంబున నా కభయమ్మొసంగి దత్తపుత్రునిగ స్వీకరించిరి. ఇదియే నా పూర్వచరిత్రము!

సర్వ—ఛీ! ఛీ! ఈ పునర్వివాహదురాచారమూలమున దేశ మధోగతి పాలై ప్రేమప్రవాహము గట్టువడిపోయినది కదా!

బిల్వ—(నవ్వి) ఓహో! సతీ! ప్రకృతిలోకతత్త్వవిమర్శనము లోనికి దిగుచుంటివే! పూజ్యులను నిందింపరాదు. ఇంక నావృత్తాంతమును మఱచిపొమ్ము. నేఁడు విద్యార్థుల కనధ్యయనదివసము గదా యని విశ్రాంతిగఁ గూరుచుండ మంచి కాలక్షేపముం జేసితివి.

[కేశవుఁడు ప్రవేశించును.]

కేశ—దేవా! ఎవరో వచ్చి మీ రాకకు నిరీక్షించి మన పాఠశాలలోఁ గూరుచుండిరి.

బిల్వ—వచ్చుచుంటి నని చెప్పుము. కాదు-వారినే యిటకు దయచేయుమని చెప్పుము.

కేశ—చిత్తము. [నిష్క్రమించును.]

బిల్వ—దేవీ! నీ వంతర్గృహమున కేగుము. నేనును నించుక సేపటిలో వచ్చెదను.

సర్వ—దేవరయాజ్ఞ. [నిష్క్రమించును.]

[గోపాలశర్మ ప్రవేశించును.]

గోపా—(బిల్వమంగళుని జూచి తనలో) ఔరా! ఏమి యీ వింత! ఈతఁడు నాకుఁ గృతపరిచయునివలెఁ గన్పట్టుచున్నాఁ డెవ్వఁడై యుండును చెపుమా! ముఖలక్షణములు సుందరునిఁ బోలియున్నవి. ఒకవేళ నాతఁడే యగునా? ఆ! ఏమి నా దుర్భ్రమ! వధింపఁబడిన

వాఁడు మరల బ్రతుకునా! కాదుకాదు మానవవ్యక్తులలో మేనమామపోలిక లుండుట సహజము. అయిన నీకు ముం దన్నియుఁ దెలియఁగలవు. నే నింతలో——

బిల్వ——మిత్రమా! గోపాలశర్మా! ఏమి సంశయించుచుంటివి? ర మ్మిటుఁ గూరుచుండుము. ఎన్నిదినములకుఁ గనఁబడితివోయి!

గోపా——(ఆశ్చర్యమునటించి తనలో) ఆఁ! నిజముగ సుందరుఁడే; సందియము లేదు. కంఠస్వరమే చెప్పుచున్నది. కాని, యెట్లు బ్రతికివచ్చెను చెపుమా? (కూరుచుండును.) మిత్రమా! నిన్ను గుర్తుపట్టలేకపోయితినోయి! మన గురువుగారు నిన్ను దత్తస్వీకారము జేసికొనినపిదప తిరిగి నే నిక్కడకు వచ్చుటయు, నిన్ను జూచుటయు లేకపోవుటచే నీ వగునా కాదా యని సంశయముకలిగినది.

బిల్వ——నాయం దప్పటికి నిప్పటికి నేమైన మార్పు లగపడుచున్నవా?

గోపా——లేకేమి? సవతితల్లి ప్రేమకును, పెంచికొనినవారి ప్రేమకును గల వ్యత్యాస మవయవసౌష్ఠవము నందు జూపట్టకుండునా?

ఆ. సవతితల్లి యొసఁగు సరసాన్నములకంటె
ధాత్రి ప్రేమనిచ్చు మాత్రి యధిక
మంతకంటె రుచ్య మమ్మ పోసిన గంజి
దానికంటెఁ దీపి దారపల్కు.

బిల్వ——మిత్రమా! మిగులఁ జక్కఁగఁ జెప్పితివోయీ! కాని, యింత కాలమునుండియు నీ వేమిచేయుచుంటివి?

గోపా——మా తండ్రిగారు స్వర్గస్థు లైనందున సంసారభారము మీఁదఁబడి యూపిరాడకుండఁ జేయుచున్నది.

బిల్వ—ఆ విషయమై నాకుఁ జెప్పనక్కఱలేదు. తండ్రిగారు కాశీకేగుటచే సంసారానుభవము నాకును దెలియవచ్చినది.

గోపా—అవును. నే నిదివఱకే యెఱుఁగుదును. నీవు తండ్రి గారిని సాగనంపుటకై శ్రీకాకుళపువీధి నూరేగుచు వచ్చుచుండఁ జూచితిని.

బిల్వ—నీ వప్పు డెందుంటివి?

గోపా—నిజము చెప్పిన నవ్వుదువేమో?

బిల్వ—ఏల నవ్వుదును? అంతటి నగుబాటుపని నీవు మాత్రమేమి చేయుదువు?

గోపా—అట్లయినఁ జెప్పెద వినుము. మా గ్రామమున చింతామణియను వారయువతికిఁ బుష్పబాణవిలాసమును బాఠము సెప్పుచుంటిని.

బిల్వ—(నవ్వి) అబ్బా! ఎంత తప్పు చేయుచుంటివి! నే నిందున కేనా పరిహసించుట! బాగు! నేర్చికొనిన విద్య పరుల కుపదేశించుటకుఁ గాని, హృదయమున జీర్ణింపఁ జేసికొనుటకా?

గోపా—నా సంశయ మది కాదు. ఆఁడుదానికి-అందుపై, వారకాంతకు- శాస్త్రవిరుద్ధముగ సంస్కృత విద్యం గఱపుచున్నందున కధిక్షేపింతువని.

బిల్వ—ఎంత వెఱ్ఱివాఁడవోయి! విద్య లొకరి సొమ్మా? ఎవరి కిష్టమున్న విద్య వా రభ్యసించియే తీరవలయును. నేను గూడ నీవలె నిట్టి వెఱ్ఱితలంపున బడుదునని. మా తండ్రిగారు జాతి లింగ భేదములు పాటింపక, యెవ్వరే శాస్త్ర మభ్యసింపవచ్చినను, నిరభ్యంతరముగ నుపదేశించుమని యంత్యోపదేశము చేసి యుండిరి.

గోపా——(తనలో) ఆఁ! ఇఁక త్రోవకు వచ్చినాఁడు. మనప్రయత్నము నిరంతరాయముగఁ గొనసాగుటకు సందియము లేదు. (ప్రకా) అటులయిన నా సందేహము దీరినది. నే నిప్పుడు వచ్చిన పని వినుము. చింతామణికి నేఁ జదివినంతవఱకుఁ గాళిదాసత్రయమును బూర్తిగఁ జెప్పితిని. ఇంకను పై గ్రంథములం జదువ దానికిఁ గుతూహలము కలిగి నా బాల్యమిత్రుఁడవగుటచే నిన్నందుల కొప్పింప నన్ను బ్రార్థించినది. కావున, నా మాట త్రోసివేయక దాని యభిలాష మీడేర్పుము.

బిల్వ——దానికి నా వృత్తాంత మెట్లు తెలిసినది?

గోపా——నీ పాండిత్యప్రకర్ష లోకమే వేనోళ్ల చాటుచున్నది. అదియుంగాక, నాఁ డూరేగుతఱి నిన్ను జూపి మన బాల్యస్నేహమును, విద్యాభ్యాసమును, గూర్చి నేను గూడ తెలిపితిని.

బిల్వ——మిత్రమా! దీని కింత యుపన్యాస మెందులకోయి! నీవు చెప్పుమన్న చెప్పకుందునా?

గోపా——నీవు యోగ్యుఁడవు కావున, నట్లంటివి కాని, యందఱు నీవలె నుందురా? నీ కింకను లోకమెట్టిదో తెలియకున్నది. ఇటు వినుము.

సీ. కవిసింహులఁ దొక్కఁ దుద్గ్రంథంబు రచియింప
దోషము ల్నెమకెడు దుష్టుఁ డొకఁడు
ఆస్థానపండితుం డర్హపీఠి వసింప
రేనితోఁ గొండెము ల్చెప్పునొకఁడు
ఆశుధారాప్రౌఢు లవధానములు సేయ
కన్నీరు బొటబొటఁ గార్చు నొకఁడు
భాషాప్రచారకు ల్ప్రకృతిలీలలు వ్రాయ
నిష్ఫలా యని లోన నేడ్చునొకఁడు

ఇట్టి దుష్టు లసూయతాహీనమతులు
కుటిలకర్ములు భారతికుక్షిఁ జెలుపఁ
బుట్టియుండిరి భారతభూమియందు
కలరె? నినువంటిపండితుల్ జెలిమికాఁడ!

బిల్వ—నీవు నా యందు గలస్నేహాభిమానమున నట్లు ప్రశంసింపుచుంటివిగాని, విద్యావంతునకుఁ దా నభ్యసించినవిద్య శిష్యుల కుపదేశించి తనయంతవారిని జేసి కీర్తినిబడయుటకంటె నానంద మేమున్నది?

గీ. సకలవిద్యాప్రపూర్ణుఁడై సాధువృత్తి
నెల్లజీవులఁ దనపోల్కి నెంచి, లోక
మాన్యుఁడై, నిష్కలంకప్రభావుఁడైన
పండితుం డేలు సత్కీర్తి, పరమపదము.

గోపా—మిత్రమా! చాల ప్రొద్దయినది. చింతామణి నా కొఱ కెదురుచూచుచుండును. ఇఁక నేఁ బోయివచ్చెదను; దయయుంచుము.

బిల్వ—నాఁటికి నేఁడుకదా కనఁబడితివి! ఊరక తొందరపడెద వేటికి?

గోపా—చింతామణి యీ కబురు విన్నఁగాని భోజనము సేయనని చెప్పినది. అందుచే వేగముగఁ బోవలయును, నేఁటితో నైనదా? ఇఁక ముం దనేకమారులు సమావేశము కావచ్చును.

బిల్వ—సరియే! వెడలిరమ్ము.

ఇరువురు నిష్క్రమించిరి.

చింతామణి గృహము.

[చింతామణికంబళమున గూరుచుండును.]

చింతా—

చ. ఎవని మదీయభాగ్యమని యెంచి తిరంబుగ నమ్మియుంటి, నా
ప్రవిమలమూర్తి నా హృదయభావ మొకింత గ్రహింపలేక, న
న్నవిరళదుఃఖసాగరమునందు మునుంగఁగ వైచె, నక్కటా!
కవిగనలేనిచోటు రవిగాంచునె యందు రిదేటిమాటయో!

ఆహా! దైవమా! నా కెట్టి యిడుమలం దెచ్చిపెట్టితివి! సకలశాస్త్రరహస్యవేది యగు బిల్వమంగళమూర్తి నాపూర్వజన్మసుకృతఫలమున గురువై, విద్యలగుట్టెల్ల: దెలుపుచుండ నీ వేటికి విఘ్న మాపాదింపఁదలఁచితివి! అయ్యయ్యో ఓరీ! మదనా! నీ బ్రదుకు బుగ్గిగాను. శంకరుని నేత్రాగ్నిజ్వాలం బడి బస్మీభూతుఁడవై యనంగుడవైనను, నీ దొంగపోటులు మానవైతివి గదరా? చీ! క్రూరకర్మా! నీ యధికారమద మాఁడుదాన నగునాకడఁ జూపిన నేమి లాభము! నీకు సాటి యగుమేటి-పరాక్రమశాలి-మహాపండితుఁడు—పవిత్రచరిత్రుఁడు—బిల్వమంగళమూర్తి-ఆతనికడకుఁ బొమ్ము; పౌరుషము కలదేని యెదిరిపోరుము- నీ బాణముల త్రుప్పువదలించుకొనుము-బాహువుల తీట బాపికొనుము-హా! బిల్వమంగళా! నీవే నాప్రాణరక్షకుఁడవు. నే నబలను—అజ్ఞానను—అనాథను—దాసిని—రక్షింపుము-దయ జూడుము. సుమాయుధున కాహారనై పోవుచుంటిని.

[తటాలున బిల్వమంగళుఁడు ప్రవేశించును.]

చింతా—(ఉలికిపడి లేచి) అహా! గురుసార్వభౌములు దయచేసియున్నా రేమి నా భాగ్యము? ఆర్యా! మీ శిష్యురాలు మ్రొక్కుచున్నది. ఈ పీఠమ్ము నలంకరింపుఁడు.

బిల్వ—చింతామణీ! ఈ ప్రత్యుత్థానము లేమిటికి? వలదు వలదు. నన్ను నాతివానిగ భావింపవలదు.

చింతా—మీ యపూర్వాగమనవిశేషమున నేఁడు మహాపర్వదినమువలె నున్నది. (తనలో) హృదయమా! అందని ఫలమునకడి యాసపడెదవేల? ఒక్కింతసేపు చలింపక నీ మర్యాదఁ గాపాడికొనుము.

బిల్వ—(తనలో) ఓహో! ఈ సుందరాంగి స్తోత్రపాఠములు నామనోరథమున కంతరాయసూచకములుగఁ గన్పట్టుచున్నవి కదా! కానిమ్ము. (ప్ర) చింతామణీ! నన్నింత ప్రస్తుతింప నేటికి? ఎన్నఁడైన వింతలేని యావులింత కలుగునా?

చ. చదువఁగ నాగృహంబునకు సంతతముం జనుదెంచుదాన, వే
మది,యిటు నేఁడు భూమిఁ బొరలాడుచు, నూర్చుచు, సోలియుంటివి; ప్రే
మదవతీ! నాకుఁ దెల్పు మనుమానము బొందకు మూర్ఛ గల్గెనో
పదయుగళంబు నొచ్చెనొకొ? పాపములే మదిఁ బట్టుకుండెనో.

చింతా—ఆర్యా! నేఁడు దేహ మస్వస్థముగ నుండుటచేఁ దమయంకమునకు రాఁజాలనైతి. క్షమింపుఁడు.

బిల్వ—నాకునట్టి సంశయమే మనసున గలిగి యొక్కపరి చూచిపోవలయునని నీ యంకమునకుఁ జేరవచ్చితిని.

చింతా—అయ్యో! ఎన్నఁడును వీధిగుమ్మ మెట్టిదో యెఱుఁగని యనంగసుకుమారులు నానిమిత్త మెంతశ్రమపడి వచ్చియుండిరి!

బిల్వ—బాగుబాగు! నా శ్రమ కేమి? నీవు సేమముగ నుండుటయే నాకుఁ బరమసంతోషము. కాని, నీవు ప్రతిదిన మంతదూరమెంత శ్రమపడి వచ్చుచుంటివో, నా కిప్పు డనుభవమునఁ దెలియవచ్చినది. జరిగినదాని కిప్పు డేమి చెప్పిన నేమి లాభము?

చింతా—అయ్యా! ఎంతమాట సెలవిచ్చిరి?

గీ. సకలవిద్యారహస్యబోధకులు నాకు
గురువులౌటను జిత్తంబు బరిఢవిల్లి
పారలౌకికవిజ్ఞానపథము దెలిసె;
కష్టములు లేక ఫలములు గలుగు టెట్లు?

బిల్వ—కాంతాశిరోమణీ! నీయట్టిబుద్ధిమతి శిష్యురాలగుట నా భాగ్యముగాని, నీ భాగ్యము గాదు. ఏమందువా?

గీ. నన్ను మించినగురువు లున్నారు నీకు;
నిన్నుఁబోలినశిష్య లేదెన్న భువిని;
పడఁతి! నినుఁబట్టి నా పేరు కడలుముట్ట
విస్తృతంబయి, తిరమయి, వినుతిగాంచె.

కావున,

గీ. దినదినంబును నే నేగుదెంచి యిటకు
నేర్పుచుండెదఁ బాఠము ల్ప్రియమతితోడ
నించుకంతయు సందియ మెంచఁబోక
మదిని హత్తించు నా మాట సుదతి! నిజము.

చింతా—అయ్యా! ఇవేటిమాటలు! నన్ను బరీక్షించుటయా, పరిహాసించుటయా?

బిల్వ—కాదు కాదు-యథార్థమే పల్కుచుంటినిటు వినుము.

సీ. పాలిసాదమున దివ్యవాసన ల్వెదఁజల్లు
పూసెజ్జఁ బవళించు భోగవతివి!
సెలయేటినీట నెచ్చెలులతో గుమిగూడి
జలకేళి సవరించు సరసమతివి!
అస్తాద్రిశిఖరిపై నంశుమంతుఁడు జేర
పురుషోత్తముని గొల్చు పుణ్యవతివి!

అఖిలపురాణేతిహాసము ల్దిలకించి
పరమార్థనిధిఁ గొన్న భాగ్యవతివి,
దాసదాసీజనాకీర్ణ భాసమాన
రమ్యశుద్ధాంతమున వెల్గు రాణి పగిది
మెలఁగుదానవు మిడియెండ నలసి, సొలసి
యీదృశావస్థఁ బడనేల? హేమగాత్రి!

చింతా—అయ్యా! కవుల కతిశయోక్తుల కేమిలోపము? పూర్వకాలమునుండియు నీ యతిశయోక్తులే జాతీయగౌరవములకును, దేశభాషలకును ముప్పుగలిగించుచున్నయవి. మీ శిష్యురా లట్టిస్తోత్రపాత్రురాలు గాదు. గురుజనవిధేయ- అదియునుంగాక, సకలవిద్యాకళాచక్రవర్తు లగు మీరేమి? నా యింటి కరుదెంచు టేమి? ఎందులకు నన్ను జిన్నబుచ్చెదరు? నేను ఘోరపాతకములం జేసికొని యీ గణికాకులంబునఁ బడి యిహపరలోకవిదూర నై, నిర్గంధకుసుమము వలె జీవించుచుంటిని. (కన్నీరు విడచుచు) అయ్యా! గురూత్తమా! న న్నెందులకు బాధించెదరు? క్షమింపుఁడు. మాటాడుటకు శక్తి చాలకున్నది. పెనుభూత మావహించినపగిది మేను వణఁకుచున్నది. మనసున నెన్నియో తలంపు లుదయించుచున్నవి. ఎన్నియో భావము లంకురించుచున్నవి. ఎన్నియో కోర్కె లున్నవి. ఏమి లాభము! ఏమి యుపయోగము! అన్నియుఁ దనువుతో దగ్ధము కావలసినవియే కాని, యనుభవమునన దీ ప్రాణికి లేదు. అయ్యో! ప్రేమసాగరమా! పూర్ణచంద్రుని జూచి పొంగుచుంటివా? వలదు—వలదు— దుఃఖసాగరమున బడిపొమ్ము. హా! హా! (శయ్యపై నొరఁగును.)

బిల్వ—ఔరా! మోహనాంగీ! చూడఁజూడ నాకు గంగవెఱ్ఱు లెత్తుచున్నవేమి? నే నెందుంటిని? కలయా? కల్లయా? బిల్వమంగ

ఘుడ నగుదునా, కానా? ఇది చింతామణియేనా? నా వాంఛితార్థము లొసంగుచింతామణియేనా? (శయ్యదగ్గరకుఁ బోయి) చింతామణీ! ఏమికితంబున నిట్లు సోలియుంటివి? అక్రమము—అవాచ్యము—దుర్భరము—హా! కులగౌరవములారా! ఆర్యమతధర్మములారా! విద్యావివేకమా! పరమేశ్వరప్రాజాఫలనూ! పొండు-తొలఁగి పొండు-ఈబిల్వమంగళునకుఁ జింతామణి లభించినది. ఇఁక మీ ప్రసక్తి లేదు-నన్ను విడచి పొండు. చింతామణీ! నాకు దేవేరివి గమ్ము; కనులు విచ్చి చూడుము. పెన్నిధిం గాలదన్నినపేదను నన్ను గటాక్షింపుము. ఏమి యీ యుదాసీనము! లెమ్ము.

(తెరలో)అమ్మాయీ!

బిల్వ—ఆహా! ఈ వచ్చునది చింతామణి తల్లి కాఁబోలును! అకటా! దైవసంకల్పము!

గీ. పీటిబాటను బడియున్న కోటిధనము
నోటిచెంతకువచ్చిన మేటిఫలము
కోటలనుదాటఁ బల్కెడు మాటయీవి
యనుభవించెడునందాఁక మనవి గావు.

ధనరాజు—(ప్రవేశించి) ఓహో! పంతులుగారువలె నున్నారె. అయ్యా! నమస్కారము. ఎన్నఁడును లేని దిట్లు దారితప్పి వచ్చినారేమి? ఇంతకాలమునకు మాయందు దయ గలిగినది కాఁబోలు! అమ్మాయి నిద్ర బోవుచున్నదా? అయ్యో! అమ్మాయీ! నేఁ డెవరో మనయింటికి క్రొత్తవారు వచ్చినారు; లేచి చూడవే! అయ్యా! ఇటు దయచేయుఁడు.

బిల్వ—చింతామణికి శిరోభారముగ నున్నదని చెప్పినది. కావున నిద్రాభంగము గలుగఁజేయకుము.

చింతా—అమ్మాయి మిమ్ములను జూచినదా?

బిల్వ—చూచినది. కాని, యొక్కింతసేపు నిద్రించి లేచిన గాని మాటాడఁజాల ననిచెప్పినది. జ్వరము వచ్చిన దేమో చూడుము.

ధన—జ్వరమే బాబూ! ఒక సంవత్సరమునుండి వేల్చుకొని తినుచున్నది. పాలిజ్వరమో-భూతజ్వరమో! తాపజ్వరమో-మదనజ్వరమో! ముక్కు మూలము తెలియుట లేదు. రాత్రులు సరిగ నిద్రింపదు గదా! నిద్రించిన బలవింతలు గదా! పలవించిన మీ నామస్మరణమే గదా; ఎందఱో సరసులు పడిగాపులు పడియున్నారు; ఎందఱో ధనవంతులు గులాములై యున్నారు. ఏమిలాభము! దాని చదువేమో, దాని పూజలేమో, దాని గురువులేమో, అంతియే కాని, యొక మేళము లేదు; తాళము లేదు; ఈలాగైనఁ గులవృత్తి సాగు టెట్లు బాబూ!

బిల్వ—అబ్బ! మాటలు తొణఁకు బెణఁకు లేకుండఁ జిత్తజల్లులవలెఁ జల్లినావె చిత్రివి కదా! ఎందుకీయుపన్యాసము?

ధన—ఏమున్నది బాబూ! మేము భోగకాంతలము-మాకుఁ బసుపువృత్తియే జీవనాధారము-మీ శిష్యురాలి నించుక మందలింపుఁ డని మిమ్ము ప్రార్థించుచుంటిని. మీ మాట త్రోసివేయఁజాలదు దానిబ్రతుకు మీ చేతిలో నున్నది.

బిల్వ—(తనలో) ఆహా! ఎంత గూఢముగ సంభాషించు చున్నది! కథకుఁ గాళ్లులేనట్లు మానవప్రకృతి కొక మార్గము లేదు. సర్వమంగళాస్నేహమే శాశ్వత సాయుజ్యపదము నొసంగుచుండఁగ, నింతలో నీ చింతామణీరాగవల్లరి నన్నేల బంధింపవలయును! ఔరా! దైవచిత్రము! (ప్రకాశము) రూపాజీవా! నీ పే రెవరు?

ధన—ఇప్పుడు నా యూరుపేరు లేమున్నవి బాబూ! చిట్టిపాప పేరు చెప్పునరికి చెంగావిమఠతలఛాండసుఁడైనను జెఱకువిల్కానికి జోహారు చేసి చిట్టిపాపకు దాసుఁడు కావలసినదే.

బిల్వ—(నవ్వి) నీవు చిట్టిపాపవా? బాగు బాగు! వయోవృద్ధుఁడను బాలకవిబిరుదమువలె, నీకు వయసు షష్టిపూర్తియైనను జిట్టిపేరే నిలిచియున్నదా?

ధన—నాకు షష్టిపూర్తి చేయించువా రెవ్వరు బాబూ! మహారాజాశ్రయములా? మాణిక్యహారములా? అందఱు నరసులే. తన కేమి లేకపోయినను ధనరాజని పెద్దపేరుమాత్రమే మిగిలినది. ఏమియుపయోగము! కూడును గుడ్డయు నిచ్చి పోషించునా?

చింతా—ఆహా! బిల్వమంగళా! ఎంత నిర్దయుఁడవు! (వలవించి లేచును.)

ధన—ఓహో! దీనికి మెలకువ వచ్చినది. ఇఁక నే నిందున్న దిట్టిపోయును. మెల్లగ నావలకు జారుటయే మంచిది.

[నిష్క్రమించును.]

చింతా—[బిల్వమంగళుని జూచి సిగ్గు నటించును.]

బిల్వ—(తనలో) ఇదే నా మనోరథముం బ్రకటించుసమయము. (ప్రకా) చింతామణీ! అట్లు భయభ్రాంతవైతివేమి?

చ. వదనము జెన్నుగిల్లెఁ; గచబంధము జిందరవందరయ్యెదుర్గ
గవలెడు నోష్ఠము; ల్గనుల కాటుక జెక్కులలంటఁజాఱె, బీ
తోదవినమాడ్కి శయ్యడిగి యూర్చుచు, నిగ్గునఁ జూటుమాటు డా
గెద వది యేమిహేతు? వెఱిఁగింపుము సర్వము నాకు నిర్మ్యోదర్గ.

చింతా—అయ్యో! మీ రార్తురా తీర్తురా? ఎందుకీ కంఠశోషణము! నా పురాకృతమున కెవ రేమి చేయుదురు?

బిల్వ—సాధ్యాసాధ్యములు తరువాత నాలోచింపఁదగినవిషయములు. కావున, వినిపించినఁ దప్పేమున్నది? నష్టమేమున్నది?

చింతా—నష్టము లేకున్నను గష్టములలో మహత్కష్టము సంభవించు ననుభీతి జనించుచున్నది. మీ రభయహస్త మిచ్చిన యెడల నిర్భయముగ మనవి సేతును.

బిల్వ—అభయ మిచ్చితిని చెప్పుము.

చింతా—అబ్బా! ఏమి గడుసువారండీ? మీ రెంత సర్వజ్ఞులైనను, నే నెంత యూఁడుదాననైనను మీ యొద్దఁజదువుకొనుచున్న నేను మీ యుక్తి నే గ్రహింపలేకుందునా? మి మ్మభయహస్తమిమ్మంటిని గాని యభయవాక్కు గాదు

బిల్వ—(తనలో) ఆహా!

చ. పొలఁతికరంబుబట్టి మది పొంగుచు నుత్సుకులూఁగునంతఁ
బ్రాఁబలుకులయర్థ మన్యకులపాలిక నంటకఁటంచు వేవిధం
బులఁ జెవి నిల్లు గట్టుకొని పోరుచునుండె; నిఁకేమి సేతు నీ
కలికి విలాసము ల్గనినఁ గంతుఁడు నైన మదిన్ భ్రమింపఁడే?

చింతా—ఆర్యపుత్రా!

గీ. పళ్లెరంబున బెట్టిన పనసపండు
ననుభవింపక దిక్కుల నరయుటేల?
కోరి, తనయంతఁ దా వచ్చు కోమలాంగిఁ
గాలఁ దన్నునె? మిమువంటి ఘనులు భువిని.

ఆలసింపకుఁడు. స్త్రీహత్యాపాతకమున కొడిఁ గట్టకుఁడు. ఆర్తనై వేఁడుచుంటిని. నిలువఁజాల—భరింపఁజాల—మోహామా! ఎందేని పోయి బ్రతుకుము. ఇహసౌఖ్యములారా! పొండ; నన్ను విడిచి బిల్వమంగళమూర్తికడకుఁ బొండు—దేహమా! హవ్యవాహనున కాహుతి యగుము. సకలానందసౌఖ్యస్వరూపా! నమస్కారము—ఈయబలను దలంచికొనుచుండుము— (వెళ్ళఁబోవును.)

బిల్వ—(చింతామణి చేయి పట్టుకొని) సుందరీ! ఏమిటికీసాహసము! వలదువలదు. సాహసింపవలదు. ఈ బిల్వమంగళుని కంఠమున ప్రాణమున్నంతవఱకు నీ కెట్టిభయమును గలుగ నేరదని నమ్ముము. ఇదె! నాయభయహస్తము గ్రహింపుము.

చింతా—ఆహా! దయామయా!

ఉ. కరము గ్రహించి యైహికసుఖంబులఁ గూర్చుము దీయభర్తవై
పరఁగితి రింకమీఁద నను బాలను ముంచిన నీట ముంచినన్
భర మది మీ పయిం గలదు, పండితసత్తమ! పెక్కులేల? మీ
చరణముల న్భజించి పరిచర్య లొనర్తును ధర్మపత్నినై.

బిల్వ—హృదయేశ్వరీ! రోగియుఁ బాలు గోరె; వైద్యుఁడును బాలిమ్మనియె. కావున, నేటికి మన మనోరథంబులు ఫలియించినవి. ఇదే శుభసమయము గావున, నా తొలిముద్దు నిమ్ము.

[ముద్దిడును.]

చింతా—మనోహరా! నా కిప్పు డింకొకవర మనుగ్రహింపవలయును.

గీ. అగ్నిసాక్షిగఁ బెండ్లాడినట్టిసతిని
దైవసాక్షిగఁ జేకొన్న తరుణి నన్ను
నొక్కపోలికఁ బ్రేమించి యుక్తరీతి
నేలికొనఁదగు శ్రీకృష్ణలీలఁ బూని.

బిల్వ—ఓహో! బుద్ధిరుతికా! నీ దృష్టి మిగుల దూరమారయుచున్నది. కాని, కర్మతంత్రి మెట్లు నడిపించునో నే నిప్పు డేమి చెప్పఁగలుగుదును. ఇందులకు నిదర్శనము మనపరస్పరసంయోగమే!

ఇట్లు జరుగునని యిదివఱ కెన్నఁడైన మన మెఱుఁగుదుమా? సర్వమునకును జగన్నాటకసూత్రధారుం డగుభగవంతుఁడే కలఁడు. నా త్రికరణశుద్ధిగ నీ యిచ్చచొప్పుననే ప్రవర్తింప వలయునని యున్నది. దైవసంకల్ప మెట్లున్నదో!

చింతా—ఇఁకరండు; పూఁదోఁటకు విహరింపఁబోవుదము.

[ఒకరిభుజముపై నొకరు చేతులు వైచుకొని వెడలును.]

శ్రీరామ

శ్రీకృష్ణలీలాశుకము

చతుర్థాంకము.

మొదటిరంగము.

(కేశవుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

కేశ—ఔరా! కాలమహిమ! మహాకవి యెంతలో మాయావిమోహితుం డయ్యెను! పండువంటిసంసారము భగ్నము జేసికొని చింతామణియింటనే కాలము గడపుచుండెఁగదా! ఎంతటివిద్యావంతుఁడైననేమి? ఎంతటిగుణవంతుఁ డైననేమి? ఎంతటి యైశ్వర్యవంతుఁడైననేమి? తుద కొక తొత్తు మాయలలోఁ జిక్కి సర్వమును మఱచినాఁడు! ఎవ రేమి చెప్పఁగలరు ? ఏమి మాటాడఁగలరు? ఎట్టిపండితుఁడునుగూడ నాతనియొద్దఁ జేతులు జోడింపవలసినదే గాని, యెదిరి మాటాడఁగల్గువాఁ డొక్కఁడును లేఁడు. వాక్యార్థమునకుఁ దలపడినచో నెదుటివానినో రెత్తనీయకుండఁ జేయఁగలసమర్థుఁడు. ఇట్టిమహానీయుఁ డెంత యవివేకి యయ్యెను! ఆహా! దత్తపుత్రులలో నుత్తమగుణుఁడును, దాయాదులలో న్యాయ్యబుద్ధియు, పునర్వివాహితులలోఁ బూర్వాత్మజప్రేమగలవాఁడు నుండు టరుదుగదా! పాఠశాలం బాడానరించి, విద్యార్థుల నందఱను వెడలగొట్టె. నేనును, నారాయణశర్మయును మాత్రి మింకను త్రిశంకునివలె వ్రేలాడుచుంటిమి. కాని, చదివిన నీతనియొద్దనే చదువవలయును. లేకున్న చదువుమానవలసినదే. ఇట్టి బోధకుఁడు ప్రపంచమున నెందును గలుగఁబోడు. ఆ

మహామీయుని బోధనాశక్తి యెట్టిదో కాని, మరల చింతనసేయ న
సర ముండదు గదా! అయ్యో! మానసమున కొక్క పాఠమైనను లే!
నిత్యానధ్యయన మైపోయినదే! ఇంకేమిసేతును?

[నారాయణశర్మ ప్రవేశించును]

నారా—ఏమోయి! కేశవా! ఎక్కడకు బయలుదేరితివి?

కేశ—సర్వమంగళమ్మగారు మన గురువుగారిని కాశీనుండి యుత్తరమువచ్చినదని చెప్పి వెంటఁ దోడ్కొనిరమ్మని సెలవిచ్చినారు. అందుచేఁ జింతామణీభవనమున కేగుచుంటిని. కాని, నీ వెం దేగి వచ్చుచుంటివి?

నారా—ఉపాధ్యాయులు తమ జనకగృహమున కేగి క్షేమ సమాచారము తెలిసికొనిరమ్మని యాజ్ఞాపించిరి. అందుచే ప్రభాతమున నే బయలుదేరి పోయి వచ్చుచుంటిని.

కేశ—అందఱు క్షేమముగ నున్నారా?

నారా—ఏమి క్షేమము! సర్వశూన్యమై, సన్యాసిమఠమువలె నున్నది. చెప్పిన నోఘాయిత్య మందువేమో గాని, స్మశానమనియే చెప్పవచ్చును.

కేశ—అయ్యయ్యో! అదే మట్లనుచుంటివి?

నారా—మానవసృష్టిలో నెన్ని చిత్రికథలైనఁ గలవు. బిల్వ మంగలోపాధ్యాయుని జనకునకుఁ దృతీయవివాహమఁట. ద్వితీయ భార్యకు మన గురువులును, నింకొకబాలికయు జన్మించిరఁట. ప్రథమభార్యకు సంతతియే లేదఁట! ఇట్లుండఁ గొంతకాలమునకు గురుపాదుని సపత్నీమాత, గోపాలశర్మ యనునాతనిపై దుర్మోహా సక్తయై, సపత్నీపుత్రినిఁ దనవిటకానిచేఁ జంపించెనఁట! ఆనాఁటి

రాత్రియే వారిగృహముగూడ పరశురామ ప్రీతియై యింటనున్న వా రెల్లరుఁ జచ్చిరఁట!

కేశ—ఇది యంతయు నీ కెట్లు తెలిసినది?

నారా—ఇరుగుపొరుగువారివలనఁ దెలిసికొంటిని. మనగురువు లకుఁ బూర్వనామధేయము సుందరుఁడనికూడ చెప్పిరి ఈతనిబాల్యచరిత్రను జెప్పఁ గంట తడివెట్టని స్త్రీ గాని, పురుషుఁడు గాని లేరు.

కేశ — నీవు చెప్పినదంతయును సరియేగాని, యొక్క యసందర్భము గనఁబడుచున్నది. ఏమందువా? బిల్వమంగళుని బాల్యచారిత్రమును జెప్పుచుంటివి. అందుపై నాతనిని జంపించె నని చెప్పుచుంటివి. ఆతఁ డితఁడు కాఁడా?

నారా—ఆతఁ డితఁడని మన మొప్పు దెలుంగుదుముగాని, యిదివఱకుఁ దెలిసినదా? అట్లే యా గ్రామవాసులుగూడ నీతఁడు వధింపఁబడెననియే భావించుచున్నారు.

కేశ—ఇల్లు దగ్ధమగుటకుఁ గారణ మేమి?

నారా—ఎవ్వఁడో మూలఁ డీ ఘోరకృత్యముం జూచియోర్వఁజాలక యట్లు చేసియుండె నని కొంద రందురికలదు.

కేశ—పాప మాయింట నెవ్వ రెవ్వ రుండిరో!

నారా—తండ్రి - సవతితల్లి - సవతితల్లితల్లి- వీరుమువ్వురును మడిసిరఁట. సోదరేమైనదో మాత్ర మెవ్వరికిని దెలియదు.

కేశ —అన్నన్నా! ఈ మార్గ్మనములు మూలకముగ బ్రహ్మజాతి యెంత నీచమైపోయినది! దీని కంతకును గన్యావరశుల్కవివాహములే కారణము. ఈ దినములలోఁ బాలముపంట పొల్లుపంట యైనను. గడుపు పంట కాసులపంటయే.

నారా—తుదకు మనము పరమానందయ్యగారి శిష్యులవలె నిక్కడనే ప్రొద్దుపుచ్చున ట్లున్నాము.

కేశ—అవును నిజమే. పరశురామప్రీతివృత్తాంతమును పాటతోఁ జెప్పినశిష్యునివలె నీవును, చావుకబురు చల్లగాఁ జెప్పినశిష్యుఁడను నేనును, నిప్పు డట్టివారమే యైతిమి.

నారా—చావుకబు రేమి?

కేశ—కాశీలో దామోదరపండితులు మరణించి రనుకొందును. సర్వమంగళమ్మగారి ముఖలక్షణములు జూడ, నా కట్లు కనఁబట్టినవి.

నారా—అట్లయిన త్వరపడుము.

(నిష్క్రమింతురు.)

రెండవ రంగము—రాజవీథి.

(గోపాలశర్మ ప్రవేశించును)

గోపా—(విచారముతో) అన్నా! తుద కెట్టిదుర్గతి సంభవించినది!

చ. పడఁకుచునుండె మేను; తలవంపు ఘటిల్లెను బంధుకోటికి; న
వ్వడువున గర్భశోకమునఁబొల్పడుపత్నిని నూరడింతు; హా!
కడుపునఁ జిచ్చు వెట్టి కొడుకా! దివి కేగితొ దిక్కుమాలి, యీ
చెడుగున కేల పుట్టితివి! చిన్నికుమార! వివేకరత్నమా!

అక్కటకటా! భవానిమోహాపశోదగ్ధుండనై, పుణ్యాపాపవిచక్షణము లేక పవిత్రచరిత్రుం డగుసుందరసుకుమారుని వధింపసమకట్టిన నా కిట్టియిక్కట్టు సంభవింపకుండునా? కర్మస్వరూపుం డగుదైవంబు జగత్సాక్షియై సర్వంబును జూచుచుండ లేదా! పాపమొనాటికైనను బద్దలు కాక మానదు. ఏ కర్మ మెఱుంగనిసుందరు నెందులకుఁ జంపింప సమకట్టవలయు? తత్పాపఫలమే యీగర్భశోకరూపమునఁ బరిణమించి యనుభవింపఁ జేయుచున్నది. అయ్యో! నీ కెంతలో నూఱేండ్లు నిండె రా తండ్రీ! నీ ప్రాణమున కీ యకాలమృత్యు వెచటనుండి వచ్చినది? భవానిచేఁ బ్రయోగించినచురియ నీకు మృత్యుస్వరూపమై, సుందరునకుఁ జిరాయుర్భాగ్యదమైనదా! ఘోరా! వెంకటా! ఈ చావుకబురు నాఁడే చెప్పక, చల్లఁగ నేఁ డెందులకుఁ జెప్పితివిరా? ఆఁ! చెప్పకుండు టెట్లు! చేసినతప్పు చెప్పకొన్నఁ బోవును గదా! మంచిపనిచేసితివి. సుందరుని వధింపఁ బ్రోత్సహించిననాకుఁ గడుపుశోకము సమకూర్చితివి- ఈ యంతర్నాటకకథానాయిక యగుభవానికిని, సన్నాతికును, మూఁడవపెండ్లముతో ముడియఁదలఁచినవాసుదేవమూర్తికిని, పాపపరిహారార్థముగఁ గొంపపైఁ గొఱవిపెట్టి మృత్యుదేవతామందిరమునకుఁ దోవ జూపితివి- కాని, యిపుడీపాపమంతయు నా నెత్తిని బడి యనుభవింప నేనే మిగిలియుంటిని. అయ్యో! ఎంత పాపాత్ముఁడను!

[తెరలో] గోవిందరాంరాం—గోపాలరాంరాం—

గోపా—(ఆలకించి) ఓహో! ఎవ్వఁడో భక్తునివలె నున్నాఁడితఁ డెవ్వఁడో! సుబ్బిశెట్టి కంఠమువలె మాఱుమ్రోగుచున్నదే (ముందుజూచి) ఆహా! ఆ యొడలునిండినయూర్ధ్వపుండ్రములు, ఆ పట్టుపీతాంబరపువల్లెవాటు— ఆ కుట్టుపంచెల కోటిచేష్టలు - ఇదేమో వింతగ నున్నదే!

(సుబ్బిశెట్టి కొందఱుబాలురతోఁ బ్రవేశించును.)

సుబ్బి—(బాలురకు పంచదార పంచిపెట్టుచు) గోవిందరాం రాం—గోపాలరాంరాం-(అనుమంత్రిమును పఠించును)

గోపా—(తనలో) ఓహో! ఈతఁడు సుబ్బిసెట్టియే. ఇంత భక్తుఁ డెప్పుడయ్యెను చెపుమా!

సుబ్బి—ఏమయ్యా! గోపాలశర్మా! కన్నుకదపకుండఁగఁ జూచుచున్నావేమి? చేతబడీమంత్రాలు నేర్పలేదుగదా!

గోపా—సెట్టి కిట్టి భక్తి యెందుండివచ్చిన దని యూలోచించుచున్నాను.

సుబ్బి—అయ్యో వెఱ్ఱివాఁడా! పానిసంపర్క మున్నంతవఱకే సంబరాలుగాని, సర్వాంగక్షౌరమైనప్పుడు సన్యాసివేషముకన్న జీవనాధార మేమున్నది?

గోపా—ఏ మట్లనుచుంటివి? చింతామణికిని నీకును జెడిపోయినదా యేమి?

సుబ్బి—అదివఱకున్న దేమి; ఇప్పుడు క్రొత్తగఁ జెడిపోయిన దేమి? నీకు మాత్రము దెలియదా?

గోపా—తెలియకేమి? తెలిసినది కనుకనే పాత్రిణముతో నీ వలఁ బడితిని. లేకున్న, నీసరికి బిల్వమంగళుఁడు తనపాట్టనే బెట్టికొని యుండును.

సుబ్బి—నిన్నెంతపని నైనఁ జేయవలసినదే. లేకున్న, పానకములోనిపుల్లనలె నా బిల్వమంగళు నెందుకుఁదెచ్చి పెట్టితివి? పోనిమ్ము; దానికేమిగాని, నేను గురువునని గునిసేవాఁడవుగదా, నీతో నెన్నఁడైనఁ నొక్క మాటయైన నాడినదా?

గోపా——ఇప్పు డవి యన్నియు నెందులకు ? ఏమియును లాభము లేదు. కాని, చింతామణిమాత్ర మగ్రజాతిని బుట్టవలసినది కాని, భోగకులమునఁ బుట్టవలసినది కాదు సుమా!

సుబ్బి——నిజమే. దాని భక్తి - దాని పూజలు—దాని వ్రతములు- చూచిన నెట్టిశృంగారపురుషుఁడైనను, నిద్రియనిగ్రహుఁడు కావలసినదే. ఇంతెందులకు? మన మెంతకాలమైనను, ధనరాజుతోడనే సరసమాడితిమి గాని, చింతామణి నెన్నఁడైనఁ గన్నెత్తి చూడఁగలిగితిమా?

గోపా——అయితే, నీ విప్పు డెక్కడకు బయలుదేరితివి? ఇఁక ముందు చేయఁబోవు వ్యాపార మేమి?

సుబ్బి——అబ్బో! నీ టక్కరి నాకుఁ దెలియును. నే నేమిచేయుదునో, నా గుట్టు మట్టు దెలిసికొని నాకుఁ బోటీ వచ్చుటకా? (తలయూపి) చాలు! పద పద!

గోపా——నీ భార్యపేర నేదో కొంత యాస్తి వ్రాసి జాగ్రతపడితివి కాఁబోలు!

సుబ్బి——మా కులాచార మదియే గాని, నేను మాత్ర మట్లు చేయలేదు. ఎందుచేత ననఁగా:- వెనుక నొకనాఁ డా ముసిలితొత్తు నాకుఁ జింతామణిం జూపి యొకమాటలో భ్రమపెట్టి నా యావదాస్తియును వ్రాసి యిమ్మన్నది. నేను కాఁబోలునని సర్వస్వమును వ్రాసి యిచ్చితిని. ఇప్పుడు గంతులువైచిన లాభమేమి? సిరిసంపదలన్నియును బోఁగొట్టుకొని తుదకు సెట్టిని మిగిలియుంటిని. పువ్వులమ్మిన చోటనే కట్టెలమ్మినట్లు పొట్టకొఱకీ వ్యాపారము చేయుచుంటిని.

గోపా——ఏమివ్యాపారము?

సుబ్బి——గ్రహబాధలున్నవారికి రక్షరేకులు కట్టుచుందును.

గోపా—కోమటిరహస్యమిదియే కాఁబోలు!

సుబ్బి—నాకు నీ రహస్యము గూడ తెలియును.

గోపా—ఏ మది?

సుబ్బి—బాపనిరహస్యము "భవతి! భిక్షాం దేహి" యని—నీవిఁక ముందు చేయఁబోవునుద్యోగ మదియే కదా!

గోపా—నీ కోమటియుక్తుల కేమి గాని, మన మిప్పు డొక పని చేయవలయును.

సుబ్బి—సరే కిట్టునా లేదా? ముందా మాట చెప్పుము. ఈ గోపాలురలో వట్టికట్టె వ్యాపారమును గుడ్డిగవ్వకైనను మారని.

గోపా—పోనిమ్ము! దాని కేమిగాని, యింతవఱకు వచ్చినప్పుడిఁక బిల్వమంగళునిపై నెట్లయిన మన కసి దీర్చికొనక యూరకుండరాదు.

సుబ్బి—చాలుఁ జాలు! మంచి యాలోచన చేసితివి! ఇంక నీ బ్రదుకు బుఱ్ఱలు గొట్టుటయు, కొంపలు దోచుటయునా? బ్రాహ్మణుఁడవు కాఁబట్టి నీ వన్నిఁటికిని సమర్థుఁడవు. తలలు మార్చఁగలవు-తగవులు దిద్దఁగలవు తంత్రములు పెట్టఁగలవు-తత్త్వములు పాడఁగలవు; సంజకవళ మెత్తఁగలవు-సవారి యెక్కఁగలవు; భోగాలకొంపలు దూరఁగలవు-యాగాదికర్మలు చేయఁగలవు; వితంతువివాహము జేయఁగలవు-వేదప్రమాణము చూపింపఁగలవు.

గోపా—అబ్బా! యెందు కీ దండకము?

సుబ్బి—ఎందుల కా? నేను నీతోఁ జేరకుండ, రకు రేకు లమ్ముకొనియైన బ్రదుకుటకు—ఇప్పటికైన నీకు బుద్ధివచ్చుటకు—తెలిసినదా?

గోపా—ఆ! తెలిసినది. ఇఁక మనప్రతిష్ఠ వీధినిబెట్టక నీ దారిని నీవు పొమ్ము! నాదారిని నేను బోయెదను. అన్నియు నుడిగిన వెనుక నర్ధాంగియే మనకు గతి.

సుబ్బి—గోవిందరాంరాం - గోపాలరాంరాం—

[ఇరువురు నిష్క్రమింతురు.]

మూడవరంగము — చింతామణిగృహము.

—:o:—

[చింతామణి, ధనరాజు ప్రవేశింతురు.]

ధన—అమ్మాయీ! పంతులుగారు సెలవిచ్చినారు కదా యని యుల్లంఘించి మాటాడవచ్చు నటే!

చింతా—నే నుల్లంఘించిన దేమున్నది? పితృకర్మ జేసికొనుమనుట తప్పా?

ధన—మన యిండ్లకు వచ్చువారి కీ కర్మలు, కారుణ్యములు నామమాత్రావశిష్టములే గాని, యాచరణార్హములు గావు. వారికి ద్యూతము, ధూమపానము, మద్యపానము, దొంగతనము మొదలగు నవియే నిత్యానుష్ఠానములు—నిత్యకర్మలును—

చింతా—అమ్మా! ఏండ్లు వచ్చుచున్నకొలఁదియును నీ బుద్ధి యింత బుగ్గియై పోవుచున్న దేమే? ఎన్నిమారులు వలదని చెప్పినను నీ నోటివెంట నవాచ్యములే బయలువెడలును గదా! పుణ్యమా, పురుషార్థమా?

గీ. మాటలాడిన శ్రీకృష్ణమంత్రపదము
వినఁదలంచిన కంసమర్దనుని సుద్ది
భక్తిఁగొల్చిన వేణుగోపాలమూర్తి
నింతకంటెను బరమార్థ మెద్ది నీకు.

కావున, నింకనైన నా మాట విని యస్థిరంబు లగునిహభోగంబులం దవులక, పరోక్షజ్ఞానసంపాదనమునకై ప్రయత్నింపుము—నమ్మిన నొక్క దైవమునే నమ్మవలయును—నేర్చిన నొక్క విద్యనే నేర్వవలయును—చేపట్టిన నొక్క పురుషునే చేపట్టవలయు—మనోనిగ్రహమున కిదియే మహత్సాధనము—ముక్తిమార్గమున కిదియే మూల

సూత్రము- అమరలోకభోగానందసంధాయకమున కిదియే యమృత కలశము. అమ్మా! కాలము వృథసేయక యే మహానుభావునియొద్దనైన శుశ్రూషఁ జేసి జ్ఞానమును బడయుము.

ధన — అమ్మాయీ! ఇదేమే! నే నెందుంటినే? ఈజగ మంతయు నలముకొనుచున్న యీ దివ్యతేజ మేమి? ఆహా! ఏమి యీ యపూర్వ జ్యోతి! ఓమహానుభావా! ద్రౌపదీమానసంరక్షకా! గజేంద్రాభయ వరదా! నీదివ్యమూర్తిని సాక్షాత్కరింపఁజేయుము. నేను కడు పాపాత్మురాలను. రక్షింపుము.

[యోగమాయచే సోమగిరియోగి ప్రవేశించును]

సోమ—చింతామణీ! నేఁటికి నీ కర్మ పరిపక్వమై ధన్యవైతివి. నీవు ధాత్రినే గాక, నరకకూపమున బడియున్న గణికాకులము నంతను దరింపచేసితివి. నీకు పరమపద మలవడుఁగాక!

ధన—(నివ్వెఱపడి చూచును.)

చింతా—(నమస్కరించి) అయ్యా! తాపసోత్తమా! కవాటములు బంధించియుండఁగ, మీ రీగృహములోని కెట్లు రాఁగలిగితిరి? మీ నామధేయ మేమి?

సోమ—వత్సే! నేను సోమగిరియోగిని. మాకు దుర్గమంబగుతా వెందును గలుగఁబోదు. యోగమాయచే నభోమార్గమున వచ్చియుంటిమి. కాని, నే నిప్పు డరుదెంచినపని విందువా?

చింతా—మహాప్రసాదము.

సోమ—తొలుత నీవొక బ్రాహ్మణ వితంతుగర్భమునజన్మించి యతి గోపనముగఁ బెరుఁగుచుండఁ గ్రమక్రమముగ నీ జన్మవృత్తాంత మానోట నానోట లోకమున వెల్లడియైనది. అప్పుడీ జనశ్రుతిని భరింపఁజాలక యొకనాఁటి యర్ధరాత్రమున నిన్నొక పేటికం బెట్టు

కొని నాగావళీనదీజలంబుల నా పేటికం బాఱవైచు తలంపున నిల్లు బయలు దేఱి పోవుచుండిరి. కొంత దూర మేగునప్పటి కా పురుషుఁడు మీ జనని నడువ లేకుండుట గ్రహించి తోఁచినంటి యున్న పుష్పోద్యానముం బ్రవేశించి లోకాభిరామాయణము జెప్పుకొనుచుండిరి. అంతలో నా రామభవనమున నీధాత్రిఁ విహరింపవచ్చిన విటునకు మెలకువవచ్చి దొంగలని సంశయించి యొక్క కేక వైచెను. ఆ కేక వినినంతనే యా స్త్రీపురుషులు పెట్టె నట దిగవిడచి సత్తువకొలఁదియుఁ బఱుగెత్తి పోయిరి. పిదప—

చింతా—అయ్యా! తరువాతివృత్తాంతము మా జననివలస వినియుంటిని.

ధన—మహర్షిచంద్రమా! మీ రాఁ చే నా గృహము పవిత్రమై, జన్మము ధన్య మైనది. ఈ బంగారుతల్లి నాకు పుత్రికయగుటచే గణికాకులము ఘనత కెక్కె, నా సద్గతికిఁ జేయూఁత యైనది. నేఁటికి మీ దయవలన నా సందేహము దీరినది.

చింతా—అయ్యా! మజ్జనని యెందు బోయినది? నాకు ముందు గతి యేమి?

సోమ—నీ జనని మాయాశ్రమంబునఁ గన్నబిడ్డవలెఁ బెరుఁగుచున్నయది. నీవు ప్రారబ్ధవశమున విత్తతుగర్భసంజనితవై వారకులమునఁ బడితివి. నీ కెట్టి దుర్వృత్తులు నంటకుండుటకై శ్రీకృష్ణ మంత్ర ముపదేశించియుంటిని. కావున, నీ వేకర్మమును నెఱుఁగవు. ఇంక కొలఁది దినములలో సంసారానుబంధము వీడి విరాగిణి వయ్యెదవు. అప్పు డెందును బోవక మదాశ్రమమునకే రమ్ము.

ధన—అయ్యా! ఇంకొక్కసందియము కలదు. మీరు సెలవిచ్చిన పురుషుఁ డెవ్వఁడు? ఏ కులమువాఁడు?

సోమ—ఇదియును సందేహామేనా? పెక్కుకొంపలనుమాపిన కొఱవి యగు నీ నరసుఁడే యీ పురుషుఁడు.

ఘన—(కోపముతో) ఆఁ! ఏమీ! గోపాలశర్మయేనా? ఛీ! ఛీ! పాపాత్మా! ఇదిగో! నీ పాపఫల మనుభవింపఁజేయ నీ పాలిటి మృత్యుదేవత వచ్చుచున్నది; కాచికొనుము.

[నిష్క్రమించును.]

చింతా—మహాభాగా! ఏమి యీ విచిత్రనాటకము!

సోమ—దీని కేమి? బిల్వమంగళుని బాల్యవృత్తాంత మింతకంటెను విచిత్రమైనది.

చింతా—వినఁ గుతూహలపడుచుంటిని.

సోమ—ఆతఁ డింతలో రాఁగలఁడేమో! కావున, మఱొక సమయమున జెప్పెదను లెమ్ము.

చింతా—నేఁడు వారితండ్రిగారి పితృదిన మగుటచే నింతట రాఁడు.

సోమ—అయినను మాకు సమాధివేళయైన దింకతడవు రాదు. నీవు మదాశ్రమంబునకరుదెంచినపిదప నెల్లసమాచారములు దెలిసికొందువు గాక! మఱొకరహస్యము కలదు వినుము. పండితుం డగు బిల్వమంగళుఁడు తనపాపమునకుఁ బశ్చాత్తప్తుఁడయ్యెనేని, యాతనింగూడ మదాశ్రమమునకుఁ బంపుము.

చింతా—మహాప్రసాదము.

[ఇరువురు నిష్క్రమింతురు.]

శ్రీకృష్ణలీలాశుకము.

షష్ఠాంకము.

[బిల్వమంగళుని గృహము.]

[బిల్వమంగళుఁడు, సర్వమంగళ ప్రవేశము.]

బిల్వ—(రూక్షస్వరమున) కాంతా! నీ కింత పంత మేల?

సర్వ—(దోసిలొగ్గి) నాథా! పంతము గాదు— ప్రార్థనము. పితృకర్మాచరణదివసమున బ్రియుదార నంటుటయే దోషము—అందు వారకాంతాసంసర్గ మంతకంటెను పాపకృత్యము కదా! సకలశాస్త్రరహస్యవిదులగు మీకు నేఁ జెప్పవలయునా? నా ప్రార్థనమాలకించి, యీ రేయిమాత్ర మింటనే కాలయాపనము చేయుఁడు.

బిల్వ— నా కన్నియును దెలియును. ఇఁక నీ ధర్మోపన్యాసములు కట్టిపెట్టి యావలకుఁ బొమ్ము. వద్దనుటయును కద్దనుటయును నీవా నాకుఁ జెప్పునది? అస్వతంత్రయగు శుద్ధాంతకాంత సకలతంత్రస్వతంత్రుఁడగు పురుషునకు నీతి నుపదేశించుటయా? పంచమజాతివాఁడు బాపనికిఁ బంచాంగశ్రవణము సేయుట గాఁబోలు. ఔరా! కాలమహిమ!

ఆ. వనిత రచ్చకెక్కి వాదులాడిన నింటఁ
పొయ్యి మాఁడవలయుఁ బురుషుఁ డిఁక
బ్రహ్మజాతి నీతిబాహ్యమై వర్తింప
వెలివాఁడు నవ్వఁడే, విద్య నేర్చి.

సర్వ—సకల విద్యాపారంగతు లగు మీకుఁ దెలియని ధర్మములు లేవు. అయినను, మీ స్వేచ్ఛాప్రవృత్తి కెన్నఁడైన భంగము గలుగఁ జేసితినా? మీ చరణదాస్య మున్నఁ జాలుననియే సంతసించితిగాని, యెన్నఁడైనఁ జింతామణి యింటికిఁ బోవలదని చెప్పితినా? నేఁడైన నూరకుందును. కాని, లోకులు కాకుల వంటివారలు. తండ్రిగారి కర్మ దగ్ధముసేసి చింతామణిం జేరఁ బోయె నని యువ్వెత్తుగఁ జెప్పికొందురు. ఆఁడుదానను గావున నిట్లు దేవులాడుచుంటిని.

బిల్వ—(కోపమున) ఓహో! ఇది యంతయుఁ జింతామణిపైఁ బ్రేమయే కాఁబోలు నేమి? ఈ కల్లబొల్లి పల్కు లెప్పుడు నేర్చితివి? చింతామణి యింటికిఁ బోవల దన కుండుటయు నొక సుగుణమే నా? అబ్బా! లేకున్న నన్నడ్డువెట్టఁ గలవా? ఏదీ, చూతు నడ్డువెట్టుము. (వెళ్ళబోవును.)

సర్వ—(పాదములఁబడి) నాథా! మీ చిత్తమున కన్యథా సేయుదానఁ గాను. ఈ యొక్కనాఁడే మూలముననైన నాకు నేత్రానంద మొనఁగూర్పుఁడు. నా మొఱాలకింపుఁడు. మీ కన్న నా ముద్దుముచ్చటలు దీర్చువా రెవ్వరు? నీలమేఘ మాకాశ మంతటను నలముకొని, పిడుగులఁ గురియుచున్నది. వర్షముతోఁ గూడిన ఝంఝానిలము మహాప్రళయమువలె వీచుచున్నది. నా మనవిఁ జిత్తగింపుఁడు.

బిల్వ—కాంతా! నా కడసారి మాట చెప్పుచుంటిని వినుము. నీవు పరమ పవిత్రవు- గురుజన విధేయవు- పతివ్రతాచరణదీక్షవు- నీయందే దోషమును లేదు. నా పూర్వజన్మ సుకృతముననే నీవు నాకు భార్యవైతివి. కాని, నే నేమి చేయఁ గలుగుదును. కాలప్రవాహమునఁ బడి మోహసాగరమునకుఁ గొట్టుకొని పోయితిని. దరి

చేరుటయును, చేరక పోవుటయును నా యధీనములు లేదు. అంతయు దైవాధీనమే. ఇప్పుడు నేను గేవల మన్యకాంతాయత్త చిత్తుఁడనై, యస్వతంత్రుఁడ నైపోయితిని. నా యందలి మోహమును వీడుము. కఠిన హృదయుఁ డని తలంపకుము- చింతామణి యీ తుపానకు కేమి భీతిల్లుచున్నదో! నన్నడ్డు పెట్టక పోనిమ్ము.

[కాళ్ళు విదలించి పాఱిపోవును.]

సర్వ—హా! నాథా! సకలానందసౌఖ్యసంధాయకా! పాఠశాలకుఁ బోయినతఱిఁ జిత్తము నాయందుంచు మనియే చెప్పి యుండెడివారు గాదా? ఇప్పు డా ప్రేమ యెందు బోయెను? ఆ పాఠశాల యేమయ్యె? ఆ విద్యార్థు లెందు బోయిరి? ఇప్పు డన్నియును జింతామణీగృహముననే యున్నవా? ఛీ! పాపాత్మురాలా! చింతామణీ! నా నాథున కేమిమందు బెట్టితివి? ఇట్లు భార్యాభర్తల నెడఁబాపి నీవేమి బావుకొనియెదవు! పితృకర్మ జేసికొనుటకు నీ యాజ్ఞ కావలసి వచ్చెనా? నీ యుపదేశము వేదప్రమాణమైనదా? ఎంత మహాపండితుని తల కెంతలో విషమెక్కించితివి! అకటా! నాథా! ఏనాఁడు జ్యోతిష్కుఁడు మీ జాతకఫలముం జెప్పెనో, ఆ నాఁడే నా యీ దుర్దశ నూహించితిని. అయ్యో! సవతి వచ్చినచో సగము ప్రేమనే పంచికొనును గాని, యింత సర్వశూన్య మగునా! ఎవ్వరిని నిందించిన నేమి లాభము! నా లలాట లిఖిత మిట్లున్నది. చచ్చిన, సాధ్వీమార్గముననే బోవలయును. నాథుని కొఱ కెవ్వఁడో శత్రువు కాచి తిరుగుచున్నాఁడని వినియుంటిని. ఇదే సమయమని నాథుని ముట్టడింపఁడు గదా! హా! పోవలయు- పోయి కాపాడవలయు- పతి ప్రాణమునకు నా ప్రాణ మడ్డువెట్టవలయు- ఇదే! పెరటి దారిని పోయి నాథునిఁ జేరుదును గాక! (నిష్క్రమించును.)

రెండవ రంగము—రాజవీధి.

(బిల్వమంగళుఁడు, సర్వమంగళ చెఱియొకప్రక్కనుండి ప్రవేశింతురు.)

సర్వ - దూరమున నెవ్వరో యీ వంకకే వచ్చుచున్నట్లు మెఱపుకాంతిచే దృగ్గోచర మైనది. కాని, సరిగ గుఱుతు తెలియదయ్యె. (మెఱయును.) ఆహా! ఈ మెఱపుతో నాసందియము దీరినది. నాథుఁడే! మెల్లఁగ కౌఁగిటంబట్టి గృహమునకుఁ దీసికొని పో యెదఁగాక! (కౌఁగిలించి) నాథా! మిమ్మెడఁబాయఁజాలను. ఈయొక్కరాత్రియు నాకు నేత్రానంద మొనఁగూర్పుఁడు.

బిల్వ— (మొల నున్నకైజారు తీసి) ఓరీ! నీచా! గోపాలశర్మా! అకారణంబుగ నన్ను వధింపఁదలఁచిన నీవే, నేఁడు నాచే వధింపఁబడు చుంటివి; కాచికొనుము. (సర్వమంగళను బొడుచును.)

(సర్వమంగళ నేల నొరగును; బిల్వమంగళుఁడు నిష్క్రమించును.)

మూఁడవ రంగము— చింతామణి గృహము.

:)o(:

చింతామణి ప్రవేశించును.

చింతా— ఆహా! బిల్వమంగళమూర్తి యెడఁబాటొక్కదినమునకే యుగప్రాయమైపోయినదే! నేనీవియోగబాధ నెట్లు భరింపఁగలను? ఆప్రేమస్వరూపునిఁ జేతులార నేనే యవలకుఁ ద్రోసి గృహకవాటము లన్నియు మూసివైచితిని. లేకున్న నాకిట్టి పాటు గలుగకుండును గదా!

అక్కటా! నే నేమి సేతును! ఇప్పటికే "చింతామణీ, మహాశాంత
మూర్తి యగుబిల్వమంగళుని తన వశము జేసికొన్న" దనులోకాప
వాదమును విన సహింపశక్యము గాకున్నయది. దీనికిఁదో డాతఁడు
పితృకర్మ కూడ జేసికొనన నిశ్చయింప నిఁక నా బ్రదుకు కడుగవలయునా?
లోకులు మఱింత తాఁకి పోదురు. పోనిమ్ము! దానికేమి? సర్వ
మంగళాదేవి యైనను సత్యము గ్రహింపలేదే! తన భర్తకు
"సర్వకాల సర్వావస్థలందును నన్నే గని పెట్టుకొని యుండుమని
బోధించితినా? అయ్యో! ఎంత సూక్ష్మముగ నిందా రోప
ణము జేసినది! తనయెడ నాకెట్టి భక్తివిశ్వాసము లున్నవో,
ఎట్టి గురుగౌరవము గలదో, యించుకంతయు నామె యాలోచింపలేదు
గదా! అన్నా! ఆ సాధ్వీలలామ- ఆ పవిత్రచరిత్ర-ఆ భర్తృసేవాప
రాయణ— దూరాలోచనము లేక యిట్లనవచ్చునా? నే నిట్టి పాత
కమున నొడిఁగట్టుకొనుదాననా? రౌరవాదినరకములకుఁ ద్రోవచేసి
కొనుదాననా! ఆహా! బిల్వమంగళా! న న్నేందులకు రవ్వబెట్టించెదవు!

"గీ. అగ్నిసాక్షిగఁ బెండ్లాడినట్టిసతిని
దైవసాక్షిగఁ బ్రేమించుతరుణి నన్ను
నొక్కపోల్కిని మదినెంచి యుక్తరీతి
నేలికొనఁదగు శ్రీకృష్ణలీలఁ బూని."

అని మన ప్రథమసమావేశసమయమున వర మడిగియుంటిని
గాదా! అయ్యది వృథ సేసి న న్నేందులకు లోకాపవాదమునకు గురి
సేసెదవు? నా ప్రార్థన మంగీకరించిన నన్నియుఁ జక్కఁబడునే!
నే నాఁడుదానఁ గావున నీపై మోహ ముండుట సహజము-కాని,
యర్ధాంగికంటె నధికురాలనా? ఈ దోష మంతయు నీ వికటప్రవర్త
నములో నున్నది. నీమూలముననే నాకిట్టి రవ్వ వచ్చుచున్నది. అం

తియే కాని, యే దోష మెఱుఁగనియమ్మరు-ఏ పాప మెఱుఁగనిపుణ్య రాశిని-చెప్పుశు మాటలు విని దూఱుచుంటిని గదా! చెప్పుడుమాటలు చెడ్డ వనుమాట నిజమే. అక్కటా! దైవమా!

[తటాలున బిల్వమంగళుఁడు రక్తవస్త్రములతో ప్రవేశించును.]

బిల్వ—ప్రాణేశ్వరీ! సుఖముగ నుంటివా? ఈప్రళయమునకు భీతిల్లలేదు కదా!

చింతా—(ఆశ్చర్యమునటించి) అయ్యో! ఇదేమి? ఈ రక్తస్రావ మెందులకుఁగలిగినది ?

బిల్వ—(శరీరముజూచికొని) ఇదియా! ఇది మఱేమియునుగాదు-శత్రురక్తము!

చింతా—అనఁగ ?

బిల్వ—నాకు శత్రుస్థాన మగుగోపాలశర్మయొక్క రుధిర మని యర్థము. తెలిసినదా?

చింతా—ఇంకను విస్పష్టముగ బోధపడలేదు.

బిల్వ—గోపాలశర్మ నాపైఁ బగ సాధింపఁదలంచినట్లు నీవు వినియుంటివి గదా!

చింతా—గ్రామవాసు లందఱెఱింగినవిషయమే. తరువాత?

బిల్వ—నీవీ తుపాను కేమి భయపడియెదవో యని నేను బయలుదేరి వచ్చుచుండ గోపాలశర్మ మార్గమధ్యమున గాచి నన్ను గట్టిగఁ బట్టుకొనియె. అప్పుడు నా ప్రాణసంరక్షణార్థమై ధరించిన కైజారుతో నాతనిం బొడిచివైచితిని.

చింతా—అయ్యయ్యో! ఎంత ఘోరము! శత్రువును సామోపాయమున స్వాధీనముజేసికొన ధర్మము గాని, కరవాలముతో ఖండింపఁ దగునా?

బిల్వ — ప్రాణముమీఁదికి వచ్చినప్పుడు ప్రబలశత్రునితో సామోపాయ మేమి లాభము?

చింతా — ఈ గాఢాంధకారములో నాతఁడని మీ రెట్లు గుఱితించితిరి?

బిల్వ - నా ప్రాణమున కాతఁ డొక్కఁడే శత్రువుగాని, మఱెవ్వఁడును లేఁడు.

చింతా — అదేమో చూచి యత్నము రండు.

[ఇరువురుఁ గరదీపికతో నిష్క్రమింతురు.]

నాల్గవరంగము — రాజవీధి.

(సర్వమంగళ నేలపైఁ బడియుండును)

(చింతామణి బిల్వమంగళుఁడు ప్రవేశింతురు.)

బిల్వ — (సర్వమంగళను గుర్తించి) ఆఁ! - ఏమీ! అర్ధాంగి యేనా? - సర్వమంగళ యేనా?— చేతులారఁ నేనే జంపుకొంటినా?— సాధ్వీలోకమునకుఁ బంపివైచితినా? హా! హా! (మూర్ఛిల్లును)

చింతా — (దుఃఖాశ్చర్యము లునటించి) అయ్యయ్యో! ఏమి యీ చిత్రమరణము! ఈమె యిందుల కెట్లు వచ్చినది? మృత్యుదేవతయే త్రోవ చూపినది కాఁబోలు! ఆహా! ఇదియే నాకు సోమగిరియోగీంద్రులు పెట్టిన గడువుదినమైయుండును. ఇఁక నిలువఁ

దగదు. కాని, ముందతనినింక నేపంపెదర్చి సోమగిరీంద్రుని యాదేశమునివేదింతును. అయ్యా! పండితశిఖామణీ! మీవంటి సర్వజ్ఞులిట్లు విచారింపదగదు లెండు

బిల్వ—(మెల్లగ లేచి) చింతామణీ! నేటితో నావంశ మంత మొందినది. ఇంక నే బ్రతికియున్నను జచ్చినవానితో సమమే. నేను ఘోరపాపుఁడను- అర్ధాంగి నేడ్పించిన యధమాధముఁడను —

చింతా—అయ్యా! మీకీయజ్ఞానమేమి? మిమ్ము నిందించుకొన్నచో, మరణించినభార్య సంతసించునా, లేచివచ్చునా? పురాకృతమెంతకలదో, అంతయు ననుభవింపవలసినదే- ఆమె పతివ్రతకావున, మీచేతులందే ప్రాణమువిడిచి యుత్తమగతికేగినది.

బిల్వ—నిజము—నిజము—ఉత్తమగతికేపోయినది. నాకుమాత్ర మధోగతి సంభవింపక తప్పదు—ముమ్మాటికిని దప్పదు—

చింతా—అయ్యా! ఎంతసేపు విచారించిన నేమి లాభము. నేటితో మనకిరువురకును నైహికభోగములన్నియు నశించినవి. కావున నీసమీపముననున్న కొండగుహలో నొకయోగీశ్వరుడు కలడు. వారికడకుఁ బోయినచో ముక్తిమార్గమునకుఁ ద్రోవచూపుదురు. నేను నచ్చటికుఁ గొలఁది దినములలోనే వత్తును. మీరు ముందుగ దయచేయుఁడు. లెండు.

(బిల్వమంగళుని చేయిపట్టుకొని వెడలును)

అయిదవరంగము—వేశ్యావాటిక.

—:o:—

(చింతామణి యోగినీవేషమున బ్రవేశించును.)

చింతా—

శ్లో॥ భజగోవిందం భజగోవిందమ్!
భజగోవిందం మూఢమతే।
సంప్రాప్తే సన్నిహితే కాలే।
నహి నహి రక్షతి డుకృఙ్ కరణే॥ భజ॥

శ్లో॥ మూఢ జహీహి ధనాగమతృష్ణామ్।
కురు సద్బుద్ధిం మనసి వితృష్ణాత్।
యల్లభజే నిజకర్మోపాత్తమ్।
విత్తం తేన వినోదయచిత్తమ్॥ భజ॥

శ్లో॥ నారీస్తనభరనాభీదేశమ్।
దృష్ట్వా మాగా మోహావేశమ్।
ఏతన్మాంసవసాదివికారమ్।
మనసి విచింతయ వారం వారమ్॥ భజ॥

శ్లో॥ నళినీదళగతజలమతితరళమ్।
తద్వజ్జీవిత మతిశయచపలమ్।
విద్ధి వ్యాధ్యభిమానగ్రస్తమ్।
లోకం శోకహతం చసమస్తమ్॥ భజ॥

శ్లో॥ యావత్పవనో నివసతి దేహే।
తావత్పృచ్ఛతి కుశలంగేహే।
గతవతి వాయూ దేహాపాయే।
భార్యా బిభ్యతితస్మిన్కాయే॥ భజ॥

చీ! చీ! మూఢులారా! అస్థిరంబు లగునిహభోగంబులందవి లిశాశ్వతానందసౌఖ్యమేల నాశనము జేసికొనియెదరు! ఇంకనైన మీ దుర్వృత్తుల విసర్జించి, కులగౌరవములఁ బ్రతిష్ఠించుకొనుఁడు శ్రీ శంకరభగవత్పాదులొసంగిన జ్ఞానబోధామృతమును గ్రోలి మీ మీ రక్తనాళములఁ బ్రవహించు విషరక్తమును హరింపఁజేసికొనుఁడు. మీ తనువులనాశ్రయించియున్న వ్యసనపిశాచములను మారణహోమముం జేసికొనుఁడు. (వినుటను నటించి) ఆఁ! ఏమనుచుంటిరి? "వారకాంతకీ వైరాగ్యమును, జ్ఞానమును నెందుండివచ్చిన" వనియా? బాగు బాగు! మంచి ప్రశ్న వైచితిరి. నేనిప్పుడు మీకుఁ బ్రత్యుత్తర మిచ్చుటనవసరమేగాని, నేను వేశ్యమాతచేఁ జెనుపఁబడినందున నా విశ్వాసమామెయెడఁ జూపింప నే నిప్పుడు చెప్పవలసివచ్చిన దిటు వినుఁడు.

సీ. అగ్నిసాక్షిగఁ బెండ్లియాడిన సతులుండ
పరభామలను గోరు పందలార!
గృహదీపికలఁబోలు గృహిణులుండఁగఁ బాడు
కొంపచూరెడు వెఱ్ఱికుంకలార!
పతి దైవతంబంచుఁ బ్రణుతించుసతులుండ
నన్యకాంతల మ్రొక్కు నధములార!
పంచభక్ష్యములిచ్చు భామలుండ మఱొక్క
కంపుగోటిని గోరుకఠినులార!

గీ. చదువు సంధ్యలు నట్టేట జారవిడచి
వంశమర్యాదలను నెల్ల భ్రష్టుజేసి
దేశభాషలకు న్ముప్పు దెచ్చిపెట్టి
బ్రదుకుచుంటిరి జీవచ్ఛవంబులగుచు.

ఆ. కనులు నెత్తికెక్కి కామాంధులై కన్ను
మిన్ను గానకుండ మెలఁగుచుండిరి
కాని, యెన్నఁడైనఁ గనుఁగొంటిరే మీరు
యిండ్లలోన జరుగు హేయములను.
నాఁడు పుట్టి పెన్ని నగుబాట్లు కలవొక్కొ
రోజ సేయుఁ డాత్మ నొక్కమారు
తప్పు లెల్ల మీరె దాఁచుకొంచును వైగ
సాన్ల కొంప దీయసాగినారె ?

ఓరోరి గోముఖవ్యాఘ్రములారా! గణికావలోద్యానమునకుఁ గాల్చిచ్చులై తిరిగదా! ఛీ! ఛీ! మీకండ్లకావరమునకుఁ గాలపాశ మెదురు చూచుచున్నది లెండు.

[బిల్వమంగళుఁ డీ క్రింది పద్యము జదువుచుఁ బ్రవేశించును]

శ్లో॥ చింతామణిర్జయతు సోమగిరిర్గురుర్మే
శిక్షాగురుశ్చ భగవాన్ శిఖిపింఛమౌళిః
యత్పాదకల్పతరుపల్లవ శేఖరేషు
లీలాస్వయంవర రసం లభతే జయశ్రీః

తల్లీ! చింతామణీ! నీకరుణాకటాక్షమున నస్థిరంబులగు నిహ భోగములం బరిత్యజించి బ్రహ్మానందసుఖమును బొందఁగొంటిని.

(చింతామణి పాదములంబడును.)

చింతా—మహాభాగా! ఏమి యీ యకార్యకరణము! లెండు లెండు! (లేవనెత్తును)

బిల్వ—చింతామణీ! నీవు నన్ను దరింపఁజేయ సాక్షాత్కరించి నపరదేవతవు గాని, సామాన్యవు గావు. నీ మహిమ మెఱుంగలేక మాయామోహితుఁడనై పోయితిని. నా యపరాధముల క్షమింపుము.

చింతా—అయ్యా! కర్మపాశమునకుఁగట్టువడని ప్రాణికలదా? ఇందు మన యత్న మేమున్నది? సర్వమునకును దైవమే సాక్షీభూతుఁడు. ఇఁక మనచరిత్రమును ముగించి సోమగిరీంద్రుని సేవింపఁ బోవుదము రండు.

బిల్వ—అవును; నిజమే. మనమీప్రపంచరంగమునఁబ్రవేశించి నదిమొద లతిసూక్ష్మముగ—అతినిగూఢముగ-- మనజన్మకథనమును లోకమునకుఁ బ్రదర్శించితిమి. ఇఁక నింతతో నైహికకథను ముగించి భరతవాక్యమున కుత్తరరంగమునకుఁ బోకున్న జనులు విసుఁగుజెందకమానరు. అయిన నీ పురవాసుల కొక్కటి మనవిచేయవలసియున్నది. ఓ యయ్యలారా! బ్రాహ్మణశ్రేష్ఠులారా! మిమ్ము దోసిలొగ్గి ప్రార్థించుచుంటి నిటువినుఁడు.

సీ. ముకుపచ్చలారని ముద్దుకన్నెల గొంతు
గోసి వృద్ధుల కేల కూర్తు రయ్య?
మనుమ లెన్మిది యైన ధనవంతుఁ డైనచోఁ
దగినయల్లుఁడె? మీకుఁ దాతగారు
చదువుసంధ్యలు గల్గి చటులకీర్తిమగఁడైన
సుఖియింపఁగల్గునే? సుందరాంగి
కన్నబిడ్డలప్రేమ గంగపాల్జేసి, ధూ
ర్మనుము కై యారాటపడఁగ నేల?

గీ. పెండ్లిపీఁటను బాలిరముల్విడుచు నొకఁడు
విటునిమరఁగినభార్యచే వేఁగు నొకఁడు
పుట్టిపెఱిఁగిన పట్టి గోల్పోవు నొకఁడు.
మానుకొనుఁడయ్య యిఁకనైన మూరుమనుము.

మఱియును,

గీ. సతి గతించిన వేఱొక్క సతిని బురుషు
డేమికతమున జేపట్టి నెంచవలయు?
పతి గతించిన నింకొక్క పతిని సతులు
పెండ్లి యాడుటం దగదొక్కొ? పెద్దలార!

చింతా—అయ్యా! మీకీ వెఱ్ఱియేమి? చెవిటివానియొద్ద శంఖమూదిన నెంతయుపయోగమో, యీ పశుప్రాయులయొద్ద మీ హితోపదేశమంతె యుపయోగకము.

బిల్వ—అయ్యో! వెఱ్ఱిదానా! లోకమంద ఱొక్కరీతిని నుందురా? వివేకులుందు రవివేకులుందురు—జ్ఞానులుందు రజ్ఞానులుందురు—అసూయాపరులుందు రనసూయాపరులుందురు-త్రాగుబోతులుందురు; తత్త్వవేత్త లుందురు-ఇంత బ్రహ్మజాతిలో, నా తత్త్వముం దెలిసికొని, నన్ననుసరించువా డొక్కడైన నుండకుండునా?

చింతా—ఇది స్వానుభవమున దెలియదగినవిషయముగాని మీ హితవాక్యములచే జక్కబడునదికాదు. అదిగో! ఆప్రక్కం జూడుడు. కొందఱు పెద్దలు కను లెఱ్ఱజేయుచున్నారు- మఱికొందఱు మూతులు త్రిప్పి ముక్కులు విఱచికొనుచున్నారు. ఇంకనుకొందఱు శాస్త్రీయమని గుసగుస లాడికొనుచున్నారు-ఎందుకీ కంఠశోషణము!

బిల్వ—అయ్యలారా! మీ క్షేమముఁ గోపింపక నా ప్రార్థనముం దుదముట్ట నాలకింపుడు.

గీ. ప్రేమమయుఁ డీశ్వరుడు సృష్టి ప్రేమమయము
ప్రేమమే ప్రాణిజాలంబు ప్రేమ జగతి
ప్రేమ ముత్తమధర్మంబు ప్రేమ మఖిల
వేదశాస్త్రపురాణార్థ భేషజంబు.

కావున, నోమహనీయులారా! మన సంఘదురాచారముల నణగఁద్రొక్కి, జాతీయగౌరవములం గాపాడి, మహాపాతకభూయిష్ఠములగు నీనికటువివాహపిశాచముల మారణహోమముం జేసి శాశ్వతానంద సుఖప్రదంబు లగుస్వయంవరవివాహాచారముల నవలంబింపుఁడు. అట్లయినచో స్త్రీపురుషులలో నెవ్వరికైనను మార్గమునుపై మనసు బోవునేమో యోజించుకొనుఁడు. చేతులార యీ పెండ్లిప్రవాహము నరికట్టి విషసాగరమునకేల మరలించెదరు? అప్పుడీ వృద్ధవివాహములుగాని, విశంతూద్వాహములుగాని, భ్రూణహత్యలుగాని, నరహత్యలుగాని, యెందైనజూపట్టునా? దీనికి శాస్త్రవాదము లవసరము లేదు—సంఘసంస్కరణసభ లవసరము లేదు. దేశకాల పాత్రల ననుసరించి వర్తించుటయేమహాత్మ్యసాధనము మీరా కేమియు నలుక వహింపక నాకు సెలవొసంగి యిదే భరతవాక్యముగ గ్రహింపుఁడు.

శ్లో॥ అగ్రే దీర్ఘతరోయ మర్జునతరు స్తస్యాగ్రతో వర్త్మనీ
సాఘోషం సముపైతి తత్పరిసరే దేశే కళిందాత్మజా
తస్యా స్తీరతమాలకాననలతే చక్రం గవాం చారయన్
గోపః క్రీడతి దర్శయిష్యతి సఖే పంథాన మవ్యాహృతమ్.

[ఇరువురు నిష్క్రమింతురు.]

ఆఱవ రంగము—సోమగిరి మఠము.

(సోమగిరి, కమల, మఱికొందఱు సన్యాసులును తత్త్వగీతములు పాడుకొనుచుందురు.)

(బిల్వమంగళుఁడు, చింతామణి యీ క్రిందిశ్లోకములఁ బఠించుచుఁ బరివేష్టింతురు.)

బిల్వ—

శ్లో॥ బాలోపి శైలోద్ధరణాగ్రపాణి
ర్నీలోపి నీరంధ్రితమఃపరీపః
గీతోపి రాధానయనావబద్ధో
జారోపి సంసారహరః కుతస్త్వమ్॥

చింతా—

శ్లో॥ వయసి గతే కః కామవికార
శ్శుష్కే నీరే కః కాసారః
క్షీణే విత్తే కః పరివారో
జ్ఞాతే తత్త్వే కస్సంసారః॥ భజ॥

(సోమగిరియోగికి నమస్కరింతురు.)

సోమ—వత్సే! ఈమెయే నీ మాతృదేవత. ముందామెను నమస్కరింపుము.

చింతా — (కమలకు నమస్కరించి కౌఁగిలించును)

కమల—(చింతామణిని కౌఁగిలించి) అమ్మా! తిరిగి నిన్నింత కాలమునకుఁ జూడఁగంటిని! సేమముగ నుంటివా?

చింతా—గురుకటాక్షమున సేమంబుండుటయేగాక నిన్నుఁ జూచుభాగ్యముంకూడఁ బడసితిని.

సోమ — బిల్వమంగళా! నీవు శ్రీకృష్ణభక్తుండవుగాపున, లోకసంగ్రహార్థమై శ్రీకృష్ణకర్ణామృతమనుగ్రంథరాజమును రచించి శ్రీకృష్ణలీలాశుకుం డనునామధేయముం బొందుదువుగాక! నీకికే దేని యభీష్టము న్న చెల్లు మొసంగెదను.

బిల్వ—అయ్యా! నాసోదరి చారుమతి సేమముం దెలిపినఁ జాలును.

సోమ—అబ్బా! అసాధ్యపుఁగోర్కెఁ గోరితివి కదా! అదిప్పుడు చెప్పవీలులేదు. నీచరిత్రమువలె నాబాలిక చరిత్రముగూడ నింకొక నాటకరాజము కాఁదలఁచి యున్నది. నీచరిత్రము వ్రాయు నాతఁడే యామెచరిత్రముగూడ దృశ్యప్రబంధరూపమున నే లోకమునకు వెల్లడింపఁ గలఁడు.

చింతా—గురూత్తమా! ఈశ్రీకృష్ణలీలాశుకయోగీంద్రుని జనకులవృత్తాంత మేందును వినఁబడదేమి కారణము?

సోమ—మార్కనుము వానికూరు పేరు లెట్లుండును? అట్టివానిం దలంచినచో మహాపాతకములుఁ గూడ సంభవించును; పోనిమ్ము ప్రశంసె యటుండనిచ్చి, నీకేదైనవాంఛిత మున్న తెల్పుము.

చింతా—ఏ సాధ్వీరత్నము, నూ మూలముగఁ దన ప్రాణములంగోల్పోయెనో ఆపతివ్రతాశిరోమణియగు సర్వమంగళా దేవి సందర్శనభాగ్య మొనఁగూర్తురుగాక!

సోమ—(మంత్రోదకములతో చింతామణీలీలాశుకుల కన్నులందుడిచి) అదిగో! సభోమార్గమున నవి మానముపై సాధ్వీలోకమున కేగుచున్న దటుచూడుఁడు.

(సర్వమంగళ విమానమున గనఁబడును.)

చింతా—బిల్వ— హా! హా! హా!

సోమ—అజ్ఞాన మజ్ఞానము.

(తెరపడును)

ఈపాటలు బ్రం. శ్రీ. బ్రహ్మజ్యోస్యుల సుబ్బారావుగారిచే రచియింపఁబడినవి.

శుభమస్తు.

—: ప్రార్థన :—

మోహన జంపె తాళము.

1 శ్రీ రుక్మిణీనాథ శ్రితజనా శ్రితలోల
కారుణ్యమున మమ్ముగాపాడుమో దేవ॥శ్రీ॥
అనయంబు నిన్మదిని ఆశ్రయించెదమయ్య
ప్రణుతోస్మి ప్రణుతోస్మి ప్రభో కృష్ణమోహనా॥శ్రీ॥

4వ పేజి 15వ పంక్తితర్వాత.

కాఫి డైలాగ్ ఆది.

2 తెలిసెనీదు మాయలిప్పటికి శోలగిపొమ్ము
నాదరికిక రాకుము॥ తెలిసె॥
ఇట్టివాడవని ఎరుగనైతి నీ విట్టిబూట
కము లిక చాలింపుము॥ తెలిసె॥
కలికి నీవిటుల బలుకగదగునే కరుణ
మీరనగ గావవేడెదనె॥కలి॥
ఇలనీకిన్నన్ గలదేవేరె చలముమానినన్
పాలింపగదే॥కలికి॥

6వ పేజి 9వ పంక్తితర్వాత.

సౌరాష్ట్ర చతురశ్రగతి.

3 ఎటులా నీకీ చనెదా యీ కూనన్
కటకటా ఎంతటి కఠినతో బూనితివా॥ఎటు॥
కడుపారగ గని కనకునేనీగతిన్ విడిచిచనగనా
విధితలవ్రాసెనా గడవగశక్యమే కర్మఫలమునిలపై॥ఎటులా॥

17వ పేజీ 6వ పంక్తితరువాత.

4 గోపాలుడు—

మాండ్, ఆది.

ఎంతటి జంతలో యీ యిలపై శ్రీలహహా
కంతుడైనమా కాంతుడైనయీ
కాంతలమానములగాంచగ గలరే॥ ఎంత॥

సాకీ= ఆహా సుంతైయైన లోకరుణనెలుపక
యీ సుదతియంపెగద కేదారములకితనిపై కినుక
హా పుత్రిసముడగునీతని పుణ్యపురుషు సుగుణవంతుని
శత్రువోలెనుది నెంచెను చెనటికి పట్ప్రేమతోడ॥ ఎంతటి

26వ పేజీ, 9వ పంక్తితర్వాత.

సుందరుడు.

బీంపలాస్, మిశ్రగతి.

5 అకటా ఎంతటి ఘోరము మదినెంచెనో దైవమా
1 ఏపాపమెఱుగన్ దురేకర్మమెఱుగన్ యీ
పాపి నాపైని కోపం బదేలన్॥ అకటా॥
2 పినతల్లియంచున్ మనంబందునెంచన్
ననుజంప దోసంబు నేనేమిజేసితిన్॥ అకటా॥

29వ పేజీ, 2వ పంక్తితర్వాత.

సుందరుడు.

అసావేరి త్రిశ్రగతి.

6 పరమపురుష దీనబంధూ ప్రాపునాకు నీవేదేవ॥ పర॥
కరుణమాని తల్లినన్ను పరునిగ దలపోసెనకటా॥ పర
ఏమిసేతు నెందుబోదు ఎవరుదిక్కు నీకన్నన్
కామితఫలదాయకనన్ కరుణతోడ బ్రోవుమయ్యా॥

చింతామణి కృష్ణవిగ్రహముతో ప్రవేశించునప్పుడు,

రఘునాథజీ.

ఇందు ఔరంగజేబు కపటవ్యాపారమును, మహారాష్ట్రాభ్యుదయము ను, శివాజీ అప్రతిమానశౌర్యమును, రాజనీతి, కార్యసాధకచాతుర్యమును దేశాభిమానిత్వమైన ప్రశస్తమైనవృత్తము చదివితీరవలెను.

వెల రు 1—0—0

తేజసింగు.

—:o:—

రాజపుత్రుల శౌర్యసాహసములు, రాణాప్రతాపసింగువిక్రమ పౌరుషాదులు శరీరము పులకరింపజేయునవి. ధైర్యము, ప్రేమ, కార్యసిద్ధి యెట్లుండవలసినవో వ్యాపారములను గరగించు వారలకు చదివిన బోధపడగలదు. వెల రు 1—0—0.

జాతకమార్తాండము.

ఆకెళ్ళ వెంకటశాస్త్రిగారిచే రచియింపబడినది.

మొదటిభాగము రు 2—8—0 లు. రెండవభాగము రు 2-0-0.

ఈగ్రంథము మూలసహితముగా జ్యోతిషము నేర్చుకొనువారికి మిక్కిలి సులభసాధ్యముగనుండును. దగ్గరనున్న మొదలు మొదటిదానిని నాటు కొనుచున్నారు. ఎవరిదానికి వారు పూర్తిగా వ్రాసికొన వచ్చును. దీనినిబట్టి ఎవరికి కావలసినవారు వారు వేగవేగ ముగా ప్రతిసంవత్సరమునందును జరుగునంతవరకు ఎప్పటికప్పుడు సులభముగా తెలిసికొనవచ్చును. ఈగ్రంథమునందు అనేకమైన అనుభవ యోగములు చక్రములతోను, ఉదాహరణములతోను, బోధపడునట్లు మూలమును శాస్త్రసమ్మతముగను వ్రాయబడినది.

(ప్రాప్తిస్థలము, గోదావరి బుక్కుడిపో, రాజమండ్రి).

అనసూయ

(అయిదంకముల నాటకము.)

సుమతీ, అనసూయాసతీమణుల పాతివ్రత్యప్రభావము చక హృదయరంజకముగ వ్రాయబడినది. వేశ్య చెప్పిననీతులు వినీతివ నారదునికలహాసంధానమే నాటకమునకు మూలసూత్రము—నార కథానాయకుఁడని చెప్పవచ్చును. (చక్కని పార్సీ పాటలు గలవు)

వెల పోస్టేజిగాక రు. 0—12—0.

కీచకవధ.

——:O:——

ఇది శృంగారరస ప్రధానమైన నాటకము. ఇందు కీచకుని మోహము, తన్మూర్ఖత్వము, సైరంధ్రి యాందోళనము, గుండె చలియి చేయునట్లుగా వ్రాయబడినవి. ప్రతిపుట అమృతరస మొలుకుచు వన్నమాట అతిశయోక్తి కాదు. వెల రు. 0—12

బ్రహ్మశ్రీ చక్రవధానుల మాణిక్యశర్మగారిచే రచియింపఁబడిన నాటకములు.

సంపూర్ణభారతము.

——:O:——

(పార్సీమట్టులతో ముద్రింపఁబడిన నాటకము.)

పాండవధార్తరాష్ట్రుల ధనుర్విద్యాభ్యాసము, లాక్షాగృహదహనము-బక, హిడింబాసురవధ-ద్రౌపదీ స్వయంవరము-సుభద్రాపణయము, పాంచాలీపరాభవము, కృష్ణరాయబారము, పద్మవ్యూహము, మొదలగు సన్నివేశములును సంగ్రహముగ జేర్చి వ్రాయబడినది. వెల రు 1—4 0.
